ANDHRA BHOOMI

SECUNDERABAD
ANDHRA PRADESH
Phone: Editorial — 74003
Office — 72244

THE POPULAR TELUGU DAILY PUBLISHED FROM THE CAPITAL

File Copy
Dept. of Information and
Public Relations, Hyd. A. P.

ఉదయం ★★

Regd. A-309.

ఆంధ్రభూమి చందారేట్లు	పోష్టుద్వారా	స్థానికంగా
సంవత్సరానికి	రు. 28-00	రు. 28-00
అర్ధ సంవత్సరానికి	రు. 15-00	రు. 12-00
మూడు నెలలకు	రు. 8-00	రు. 6-25

ఆంధ్రభూమి

ఆంధ్రభూమి ప్రకటన రేట్లు		
క్లాసిఫైడ్ 50 అం. వరకు కాలం అం. 1కి		4-00
కంట్రాక్టు 100 అం. 12 నెలలకు	..	3-00
కంపెనీలు టెండర్లు, కోర్టు నోటీసులు	..	6-00
కంపెనీ అర్ధవార్షిక వార్షికాలు	..	4-00

ఎడిటర్ : గోరా శాస్త్రి

110758

సంపుటి 4 : సంచిక 24 * సికింద్రాబాద్ 25-10-1963 శుక్రవారం * 6 పేజీలు: 7 నయాపైసలు

4 వేల సిబ్బందికి శిక్షణనిచ్చే సంయుక్త వైమానిక విన్యాసాలు

ఎయిర్ వైస్ మార్షల్ అర్జునసింగ్ ఆధ్వర్యంలో నవంబర్ 9వ తేదీనుండి ప్రారంభం

వందకుపైగా ఐ.ఎ.ఎఫ్. ఫైటర్లు, 32 విదేశ విమానాలు పాల్గొననున్నట్లు వెల్లడి

న్యూఢిల్లీ, అక్టోబర్ 24 (పి. టి. ఐ)

సంయుక్త వైమానిక శిక్షణ విన్యాసాలు తూర్పు మండలంలో వచ్చే నెల 9వ తేదీన, పశ్చిమ మండలంలో 14వ తేదీన ప్రారంభమౌతాయి.

"శిక్షణ విన్యాసాలు" (ఎక్స్‌సర్‌సైజ్ శిక్షణ అని ఈ కార్యక్రమానికి పేరు పెట్టారు.

భారత వైమానిక దళ ఆధ్వర్యాన జరిగే ఈ సంయుక్త విన్యాసాలలో బ్రిటన్ వైమానిక బలాలకు చెందిన జావెలిన్ విమానాలు, అమెరికాకు చెందిన ఎఫ్-100 అనే సూపర్‌సానిక్ ఫైటర్లు, ఆస్ట్రేలియాకు చెందిన కాన్‌బెర్రా బాంబర్లు పాల్గొంటాయి.

రెండు దశలలో కార్యక్రమం

తూర్పు, పశ్చిమ మండలాలు రెండింటిలో ఈ విన్యాసాలు రెండు దశలలో జరుగుతాయని శిక్షణశాఖ అధికార ప్రతినిధి వివరించారు. తూర్పు మండలంలో విన్యాసాల ప్రథమదశ వచ్చే నెల 9వ తేదీన రెండవ దశ నాలుగు రోజుల తర్వాత ప్రారంభమై మూడు రోజులపాటు కొనసాగుతుంది.

పశ్చిమ మండలంలో ఈ శిక్షణ కార్యక్రమం ప్రథమదశ వచ్చే నెల 14వ తేదీన మొదలౌతుంది. ఒకరోజు విరామానంతరం రెండవ దశ ప్రారంభమై మూడు రోజులపాటు కొనసాగుతుంది.

32 విదేశ ఫైటర్ విమానాలు

12 ఫైటర్లతో కూడిన బ్రిటిష్ జావెలిన్ స్క్వాడ్రన్ ఈ మాసాంతాని కల్లా కలకత్తాకు చేరుకొంటుంది. ఈదళం భారత వైమానిక దళంతో కలసి తూర్పు మండలంలో జరిగే శిక్షణ విన్యాసాలలో పాల్గొంటుంది.

18 ఫైటర్లతో కూడిన అమెరికన్ ఎఫ్-100 దళం నవంబర్ నెల మొదటి వారంలో మన దేశానికి చేరుకొంటుంది. అమెరికన్ దళం, ఆస్ట్రేలియా కాన్‌బెర్రా బాంబర్లు భారత విమానాలతో కలసి పశ్చిమ మండలంలో జరిగే విన్యాసాలలో పాల్గొంటాయి.

రేడార్ పరికరాల వాడకంలో శిక్షణ

రేడార్ పరికరాల వినియోగపద్ధతి అమెరికా, బ్రిటన్లు సరఫరా చేసిన సమాచార ప్రసార సామగ్రుల వాడకాన్ని పరిశీలించడానికి, భారత వైమానిక దళ సిబ్బంది ఆధునిక సరికొత్తరాలను నిర్వహించే శిక్షణ పొందడం సంయుక్త విన్యాసాల ముఖ్యోద్దేశమని రక్షణశాఖ అధికార ప్రతినిధి వివరించారు.

100 కుపైగా ఫైటర్లు, జెట్ బాంబర్లతో కూడిన భారత వైమానిక దళం ఆరున్నర స్క్వాడ్రన్లు ఈ విన్యాసాలలో పాల్గొంటాయి. అదనంగా అవసరాన్ని బట్టి వినియోగించేందుకు మరికొన్ని దళాలు సిద్ధంగా ఉంటాయి. వివిధ రకాల ఆయుధాల ప్రయోగానికి అనువైనవి, కాపాడడానికిగాను రవాణా విమానాలు హెలికాప్టర్లను కూడా ఈ విన్యాసాలలో ఉపయోగిస్తారు.

అత్యంతాధునికమైన, ధ్వనికిమించిన వేగంతో పయనించగల "హంటర్" హాకర్ సిడ్లే నిర్మించిన "గ్నాట్" విమానాలతో భారతదళం కూడి ఉంటుంది. శిక్షణ విన్యాసాలలో పెద్ద పేర్కొన్న రెండు రకాల భారత విమానాలు "దాడి నిరోధక" విభాగం పాత్ర నిర్వహిస్తాయి. భారత వైమానిక దళానికి చెందిన కాన్‌బెర్రా విమానాలు దాడిజరిపే "శత్రు విమానదళం" పాత్రను వహిస్తాయి.

800 మంది అమెరికన్ కామన్వెల్త్ ... సిబ్బంది

ఈ విన్యాసాల ... వైమానికదళాలకు చెందిన ... అమెరికన్ వైమానిక సిబ్బంది ...

(మిగతా 6వ పేజీలో)

ఉద్యోగావకాశాలు, ఉత్పత్తి హెచ్చించే పథకాలకు ప్రాధాన్యం

ప్లానింగ్ కమిషన్ సలహా

న్యూఢిల్లీ, అక్టోబరు 24 (పి.టి.ఐ) 1964-65 వార్షిక ప్రణాళికలను రూపొందించే ముందు అధికోత్పత్తి సాధన, ఉద్యోగ కల్పనకు ప్రాధాన్యమిచ్చే ప్రాజెక్టులు, అర్హ్యాలు పెట్టుబడులను దృష్టిలో ఉంచుకోవాలని కేంద్ర మంత్రిత్వ శాఖలకు ప్లానింగ్ కమిషన్ సూచించినట్లు తెలుస్తున్నది.

వివిధ ప్రాజెక్టులకు విదేశ మారక ద్రవ్యం అవసరాలను జాగ్రత్తగా అంచనవేయ వలసినదని కేంద్ర మంత్రిత్వశాఖలను ప్లానింగ్ కమిషన్ కోరింది.

కేంద్ర మంత్రిత్వశాఖ 1964-65 ప్రణాళికలపై వచ్చేనెల రెండవ వారంలో కానీ లేక మూడవవారంలో కానీ చర్చలు ప్రారంభమవుతాయి.

ప్రణాళికలను రూపొందించేటప్పుడు వివిధ రంగాలపై అత్యవసర పరిస్థితి ప్రభావాన్ని కూడా దృష్టిలో ఉంచుకోవలసినదని కేంద్ర మంత్రిత్వశాఖకు ప్లానింగ్ కమిషన్ సూచించినట్లు విశ్వసనీయంగా తెలుస్తున్నది. ప్రణాళిక తొలి సంవత్సరాలలో ప్రాజెక్టులవల్ల ఫలితాలు వెనకు ఉండేటట్లు ... ప్రణాళికలు చర్యలను వివిధ మంత్రిత్వశాఖలు సవివరంగా సూచించవచ్చు.

అన్ని ఇళ్ళపై డ్రైనేజ్ పన్ను విధింపు

నగర కార్పొరేషన్ నిర్ణయం

(ఆంధ్రభూమి ప్రతినిధి)

హైదరాబాద్, అక్టోబర్ 24

డ్రైనేజ్ ఉన్నా లేకపోయినా నగరంలోని అన్ని భవనాలపైనా 1 శాతం వంతున డ్రైనేజీపన్ను విధించాలని హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ నేడు నిర్ణయం గైకొన్నది. ఈ పన్నుల విధింపు గత ఏప్రిల్ 1వ తేదీనుండి అమలులో ఉన్నట్లుగా పరిగణించి వసూలు చేస్తారు.

ఈ పన్నువిధింపు ప్రతిపాదనను స్థాయీసంఘం చేసిన సిఫార్సు నేడు కార్పొరేషన్ సమావేశంలో చర్చకు రాగా మజ్లిస్ గ్రూపు నాయకుడు శ్రీ సలాహుద్దీన్ ఒవైసి వ్యతిరేకించారు. పెద్దరకాల పన్నుల భారానికి ఇప్పటికే ప్రజలు గురిఅవుతున్నారని ఆయన అన్నారు.

నగరంలో పన్నులవిధింపు గరిష్టస్థాయి నందుకొన్నదనీ అత్యవసర పరిస్థితి ఏర్పడిన నాటినుండి ఆహారధాన్యాలు తదితర జీవితావసర వస్తువుల ధరలు బాగా పెరిగి పోవడంలో ఇక్కట్లకు గురి అవుతున్న బీదప్రజల పరిస్థితి ఈ కొత్త పన్నుతో మరింత విషమించ గలదని శ్రీ ఒవైసి అన్నారు.

సికిందరాబాద్ డివిజన్‌లోకూడా ఈలాంటివన్ను విధింపు జరుగుతున్నదా అని కాంగ్రెస్ సభ్యుడు శ్రీ డి. సత్యనారాయణశాస్త్రి ప్రశ్నించారు.

ఆస్తిపన్నుపై అరశాతం వంతున అదనపు పన్ను విధింపుజరుగుతున్నట్లు సికిందరాబాద్ అడిషనల్ కమిషనర్ శ్రీ ధర్మరాజ్ మాథుర్ వివరించారు.

కార్పొరేషన్ బడ్జెట్ చర్చ సందర్భంలోనే ఈ విషయంపై సుదీర్ఘ చర్చ జరిగిందని మేయర్ బన్సీలాల్ గుప్త అన్నారు. తిరిగి చర్చించవలసిన ఆవశ్యకత లేదని ఆయన అన్నారు.

మాతన పన్ను విధింపును కార్పొరేషన్ ఆమోదించింది.

ప్రస్తుతం అమలుజరుగుతున్న హైదరాబాద్ డ్రైనేజ్ అభివృద్ధి పథకం క్రింద 3 లక్షల 83 వేల రూపాయలను కార్పొరేషన్ మంజూరు చేసింది.

ఈ మొత్తానికి తగినవిధులను ప్రభుత్వం నుండి పొందే నిమిత్తం కేటాయింపునకు కోరడం జరిగినదనీ ఈ పద్దుక్రింద కేటాయించిన ధనం పొరపాటువల ఇతరపనులకు ఖర్చుచేయడం సంభవించిందనీ, దానిని సరిదిద్దే నిమిత్తం ఇది అవసరమైనదని కమిషనర్ వివరించారు.

తారురోడ్ల నిర్మాణం ప్రయోజనకరమని కమిషనర్ సూచన

సిమెంట్ కాంక్రీట్ రోడ్లను మాత్రమే నిర్మించే ప్రస్తుత పద్ధతికి మారుగా భవిష్యత్తులో నగరంలో తారురోడ్లు వేయాలని హైదరాబాద్ మునిసిపల్ కమిషనర్ శ్రీ అజిత్‌సింగ్ సిఫార్సు చేశారు.

తారురోడ్లు నగరానికి తగవనే వాదాన్ని నిరాకరిస్తూ, సికింద్రాబాద్‌లో ఆరకంరోడ్లు వేశారనీ అవి దీర్ఘంగా ఉపయోగ పడుతున్నాయనీ, కమిషనర్ అన్నారు.

పటవాలుగా ఉన్న ప్రాంతాలలో మాత్రం సిమెంట్‌రోడ్లు వేయాలని ఆయన అన్నారు. ఈ పద్ధతి ద్వారా బడ్జెట్ కేటాయింపు పరిమితిలో వే కార్పొరేషన్ విస్తృత ప్రాంతాలలో

(మిగతా 6వ పేజీలో)

అనకాపల్లి, వాల్తేరుల మధ్య రైళ్ళ రాకపోకలు బందు

(ఆంధ్రభూమి ప్రతినిధి)

హైదరాబాద్, అక్టోబర్ 24

అనకాపల్లి-వాల్తేరులమధ్య రైలు లైను బాగుండనందువల్ల ఆరెండు స్టేషన్ల మధ్య అన్ని రైళ్ళను తాత్కాలికంగా ఆపు చేశారని ఇక్కడికి చేరిన అధికార సమాచారాన్నిబట్టి తెలుస్తోంది.

నిన్నకూడా విశాఖపట్నంలో వాన కురుస్తూనే ఉంది. అవసరమైతే పల్లపు ప్రాంతాలలో నివసించేవారికి సహాయం చేయడానికి, రెవెన్యూ అధికారులు, పోలీసు అధికారులు తగుచర్యలు తీసుకున్నారని విశాఖపట్నం పోలీస్ సూపరింటెండెంట్ నుంచి అందిన వార్తలో ఉంది.

విశాఖపట్నం - అనకాపల్లి మధ్య రైలులైను బాగుండలేదని భావిస్తున్నారని, ముఖ్యంగా గోపాలపురం వద్ద లైను బాగుండలేదని దానిని దృఢపరిచేందుకు రైల్వే అధికారులు ప్రయత్నిస్తున్నారని ఆ సమాచారంలో పేర్కొన్నారు.

కన్సర్వేటివ్ పార్టీ ప్రజాస్వామ్యంపై విల్సన్ నిశిత విమర్శ

లండన్, అక్టోబర్ 24 (రాయిటర్)

పార్లమెంట్ కొత్త సమావేశాన్ని పక్షం రోజులపాటు వాయిదా వేయించడానికి ప్రయత్నించినందుకు పక్షాన్ని నేడు లేబర్ ప్రతిపక్ష పార్టీనాయకుడు హెరాల్డ్ విల్సన్ కామన్స్ సభలో తీవ్రంగా విమర్శించారు.

పార్టీ నాయకుడిని ప్రధానమంత్రిని ఎన్నుకోవడంలో కన్సర్వేటివ్ పక్షం అవలంబించిన విధానాన్ని ఆయన ఖండించారు.

"ఆధునిక చరిత్రలో తొలిసారిగా పార్లమెంట్ ఉభయ సభలలో దేనికీ చెందనివ్యక్తి నేడు మనకు ప్రధానిగా ఉన్నాడు" అని విల్సన్ అన్నారు.

ప్రధాని హ్యూమ్ తన పీరేజ్‌ను పరిత్యజించారు. కాని ఉప ఎన్నికలో గెలిచేవరకు ఆయన కామన్స్ సభలో కూర్చోడానికి వీలులేదు. నవంబర్ 7వ కిన్‌రాస్ నుండి జరిగే ఉపఎన్నికలో ఆయన పోటీ చేస్తున్నారు.

ఢాకా, రాజషాహీలలో భారత గ్రంథాలయాల మూసివేతకు ఉత్తర్వు

విధ్వంసక కార్యకలాపాలు సాగిస్తున్నారనే సాకుపై పాకిస్తాన్ చర్య

కరాచీ, అక్టోబర్ 24 (పి.టి.ఐ.)

తూర్పు పాకిస్తాన్‌లోని ఢాకా, రాజషాహీలలో భారత హైకమిషన్ నిర్వహిస్తున్న పఠనాలయ, గ్రంథాలయాలను వెంటనే మూసివేయవలసినదిగా పాకిస్తాన్ ప్రభుత్వం నేడు ఉత్తర్వు చేసినది.

ఈ పఠనాలయ, గ్రంథాలయాలు ఇటీవల విధ్వంసక, విద్రోహకర కార్యకలాపాలకు నిలయాలుగా మారుతున్నట్లు రోజురోజుకీ ఎక్కువ సమాచారం అందుతున్నదని ప్రభుత్వం నేడు జారీచేసిన ఒక కరపత్రంలో తెలిపినది.

దానిలో ఇంకా ఇలా ఉన్నది భారత హైకమిషన్ పత్రికా ప్రకటనలు, కరపత్రాలు, ప్రచురణలలో పాకిస్తాన్‌కు వ్యతిరేకంగా దుష్ప్రచారం జరుగుతున్న విషయాన్ని భారత హైకమిషన్ దృష్టికి తేవడం జరిగినది, ఇటువంటి చర్యలకు స్వస్తి చెప్పాలని హైకమిషన్‌ను కోరడం జరిగింది"

ఈ కరపత్రాన్ని ఒక లేఖ రూపంలో భారత హైకమిషన్ శ్రీ జి. పార్థసారథికి కేటి ఉదయం విదేశాంగశాఖ కార్యాలయంలో అందజేయడం జరిగింది.

ఈ పఠనాలయాలు భారత దౌత్య కార్యాలయాలలో అంతర్భాగంగా ఎన్నో ఏళ్ళనుంచిఉన్నాయి: వీటి మూసివేతకు పాకిస్తాన్ ఇప్పుడు నిర్ణయించడంఉభయ దేశాలసత్సంబంధాలను విషమింపచేయడానికేనని పరిశీలకులు భావిస్తు

(మిగతా 6వ పేజీలో)

రాజమండ్రి పేపర్ మిల్లు ప్రైవేట్ యాజమాన్యానికి అప్పగింత

రాష్ట్ర మంత్రివర్గం నిర్ణయంగైకొన్నట్టు అధికార ప్రతినిధి వెల్లడి

(ఆంధ్రభూమి ప్రతినిధి)

హైదరాబాద్, అక్టోబర్ 24

రాజమండ్రిలోని ఆంధ్రాపేపర్ మిలు నిర్వహణను ఒక ప్రైవేటు జాయింట్ స్టాక్ కంపెనీకి అప్పగించడానికి రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయం గైకొన్నది.

ఉమ్మడిమదరాస్ ప్రభుత్వంఈమిల్లును 1948 సంవత్సరంలో 36 లక్షలు పెట్టి తీసుకొన్నది. అప్పటినుండి పరిశ్రమలశాఖ ఈ మిల్లును నిర్వహిస్తున్నది.

ఆంధ్రరాష్ట్రంలోపరిశ్రమగాచెప్పుకో దగిన ఈ ఒక్క మిల్లెనా అంతరించకుండా కాపాడాలని, ప్రజలు ఆందోళన జరిపిన ఫలితంగా ప్రభుత్వం ఈ మిల్లును స్వాధీన పరచుకొన్నది.

మిలు విస్తరణ కార్యక్రమానికి 6 కోట్ల 80 లక్షల మేరకు డబ్బు సమకూర్చడం కష్టంగా పరిణమించిన కారణంగా ఈ మిల్లును ప్రయివేటు యాజమాన్యంకిందికి మార్చాలనికొంత కాలంగా ప్రభుత్వం యోచిస్తున్నదని ప్రభుత్వ ప్రతినిధి అన్నారు.

విస్తరణ కార్యక్రమంపైన ప్రభుత్వం ఇప్పటికే కోటి 80 లక్షలు వ్యయపరచిందని, మూడవ ప్రణాళికలోని 4కోట్ల కేటాయింపు మొత్తంలో నుంచిఈమొత్తం వ్యయమైనదని ప్రణాళికలోని కేటాయింపు మొత్తం విస్తరణ కార్యక్రమానికి సరిపోవడం లేదని ఆయన అన్నారు.

మిల్లు నిర్వహణనుప్రయివేటు పార్టీకి మార్చినందువల్ల ప్రణాళికలోని కేటాయింపు మొత్తాన్ని మరే ఇతర పరిశ్రమల విస్తరణ కార్యక్రమ అవసరాల నిమిత్తమైనా ఉపయోగించడానికి వీలు కలుగ గలదని ఆయన అన్నారు. నూతనంగా స్థాపిస్తున్న ఎనిమిది సహకార చక్కెర ఫ్యాక్టరీలు, ఆరుసహకార నేత మిల్లులుమొదలైనవాటిని ఈమొత్తంతో ప్రస్తుత ప్రణాళికా కాలంలోనే అభివృద్ధి పరచవచ్చునని ఆయనఅన్నారు.

ఈ పేపర్ మిల్లును ప్రయివేటు రంగంలోకి మార్చినందువల్ల ప్రభుత్వానికి నష్టమేమీ కలుగదని, నిర్దిష్ట కార్యక్రమానుసారం మిలు విస్తరణ కొనసాగగలదని, ఉత్పత్తి సామర్థ్యాన్ని అభివృద్ధి పరచడం జరగగలదని ప్రభుత్వప్రతినిధి అన్నారు.

రాష్ట్రంలోని కొంతమంది పారిశ్రామిక వేత్తలు, రాష్ట్రేతరులైన కొందరు పారిశ్రామికవేత్తలు మిల్లును కొనడానికి ఆసక్తి తెలియజేశారని యాజమాన్యం మార్పిడి ఒప్పందం వగైరాలు ఇంకా పూర్తిచేయవలసి ఉన్నదని ఆయన అన్నారు.

ప్రభుత్వ పరిశ్రమలలో అదనపు పెట్టుబడుల సమస్య

ప్రభుత్వరంగ పరిశ్రమలలో ఇంకా అదనపు పెట్టుబడులు పెట్టరాదని భావించిన ... సలహా ... యించినదని. ఆ విషయం దృష్ట్యా ఈ ప్రతిపాదనను కూడా సలహా సంఘం ఆమోదించినట్లేనని ఆయన అన్నారు.

సలహా సంఘం సమావేశం నేడు మధ్యాహ్నం ఇక్కడ పరిశ్రమలశాఖ మంత్రి డాక్టర్ యం. యన్. లక్ష్మీనరసయ్య అధ్యక్షతన జరిగింది.

నేడు మధ్యాహ్నం జరిగిన మంత్రివర్గ సమావేశంలో కూడా ఈ విషయం చర్చకు వచ్చింది.

పి. టి. ఐ. ... ఇలా తెలుపుతున్నది:

లాభసాటిగా ఉన్నట్టయితే మిల్లును ప్రైవేటు మేనేజిమెంటుకు అప్పగించాలని మంత్రివర్గం నేడు నిర్ణయించిందని ప్రభుత్వ ప్రతినిధి అన్నారు.

విద్యుచ్ఛక్తి, ప్రజారోగ్యం, విద్య పరిశ్రమలకు సంబంధించిన పథకాలకు

(మిగతా 6వ పేజీలో)

సుప్రీంకోర్టురిటైర్డ్ జడ్జి ద్వారా కైరాన్‌పై ఆరోపణల విచారణ

రాజీనామా మాత్రం చేయవలసిన అవసరం ఉండదట

న్యూఢిల్లీ, అక్టోబర్ 24 (పి.టి.ఐ.)

పంజాబ్ ముఖ్యమంత్రి ప్రతాప్ సింగ్ కైరాన్‌పై ఆరోపణలను విచారణ జరపవలసినదిగా సుప్రీంకోర్టు రిటైర్డు జడ్జీని కోరుతున్నట్టు తెలుస్తున్నది.

ఈ విచారణ రహస్యంగా జరుగుతుంది ఏ సాక్షులనైనా విచారించడానికి విచారణాధికారికి స్వేచ్ఛ ఉంటుంది.

విచారణ విషయంలో ముఖ్యమంత్రి రాజీనామా చేయవలసి ఉండదని తెలుస్తున్నది.

ఈ విచారణపై అధికార ప్రకటన త్వరలో వెలువడుతుంది.

శ్రీమతి అన్నపూర్ణమ్మ ప్రమాణ స్వీకారం

హైదరాబాద్, అక్టోబర్ 24

స్వర్గీయ అల్లూరి సత్యనారాయణ రాజు భార్య శ్రీమతి అన్నపూర్ణమ్మ, శాసనమండలి సభ్యురాలుగా ప్రమాణం స్వీకరించారు. శాసనమండలి అధ్యక్షులు శ్రీ మాడపాటి హనుమంతరావు ఆమె చేత ప్రమాణ స్వీకారం చేయించారు.

దక్షిణాఫ్రికాపై తీవ్ర చర్యలకు విజ్ఞప్తి

సత్వరమే భద్రతామండలి సమావేశం ఏర్పాటుకు ఇండియా తదితర దేశాల విజ్ఞప్తి

ఐక్యరాజ్యసమితి, అక్టోబర్ 24 (పి. టి. ఐ.)

జాతి వివక్షతా సమస్యపై ఐక్యరాజ్యసమితి తీర్మానాలను పాటించేలా చేసే నిమిత్తం దక్షిణాఫ్రికా ప్రభుత్వం అదనపు చర్యలుగైకొనే విషయం పరిశీలించేందుకై సత్వరమే భద్రతా మండలి సమావేశాన్ని ఏర్పాటు చేయవలసిందిగా ఇండియా తదితర ఆసియా ఆఫ్రికా దేశాలు నేడు సంయుక్తంగా అభ్యర్థించాయి.

సంగ్రహమైన లేఖ రూపంలో భద్రతామండలి అధ్యక్షునికి అందజేసిన ఈఅభ్యర్థనలో గతఆగస్టునెలలోభద్రతా మండలి ఆమోదించిన తీర్మానంపట్ల దక్షిణాఫ్రికా నిరాదరణను వారు పేర్కొన్నారు.

"అంతర్జాతీయ శాంతి భద్రతలకు భంగకరంగా పరిణమించినట్లు గత ఆగస్టు తీర్మానంలో అభివర్ణితమైన దక్షిణాఫ్రికా పరిస్థితి ఇటీవల పరిణామాలవల్ల మరింతగా విషమించినట్టు కూడా ఈ లేఖ వివరిస్తున్నది.

"భద్రతామండలి పూర్వపు తీర్మానాలను అంగీకరించనట్టి దక్షిణాఫ్రికా ప్రభుత్వంచేత తదనుగుణమైన చర్యలు గైకొనేలా చేసే నిమిత్తం "గత ఆగస్టు తీర్మాన పర్యవసానంపై సమితి ప్రధాన కార్యదర్శి సమర్పించిన నివేదికను చర్చించేందుకై సత్వరమే సమావేశం అవసరమని భద్రతామండలి అధ్యక్షుని ఆసియా, ఆఫ్రికా దేశాలవారు అభ్యర్థించారు.

రాయిటర్ వార్తాసంస్థ ఇంకా ఇలా తెలుపుతున్నది.

భద్రతామండలి సమావేశం వచ్చేవారం మధ్యంలో ఏర్పాటు కావడం సంభవమని అభిజ్ఞవర్గాలవారు పేర్కొంటున్నారు.

విజయవాడలో అజిత్ నగర్ కాలనీ జలమయం

ప్రజలను సురక్షిత స్థలాలకు చేర్చడానికి ఏర్పాట్లు

(ఆంధ్రభూమి ప్రతినిధి)

విజయవాడ, అక్టోబర్ 24

బుడమేరుకు తీవ్రమైన వరదలు వచ్చినటు నీటిమట్టం క్రమేణా పెరిగి, కేసరపల్లి వంతెనవద్ద ట్రంకురోడును యేటినీరు ముంచి వేయగల సూచన ఉన్నట్టు, సూపరింటెండింగ్ ఇంజనీరు శ్రీ యన్. సుబ్బారావు తెలిపారు.

పైనుండి నీరు కొట్టుకుని రావడం వల్ల కొనుమూరు కాలువపొంగి అనేక గ్రామాలు జలమయమైనాయి. నేటి ఉదయం నుండి బుడమేరువద్ద నీరు విజయవాడ మునిసిపల్ హద్దుల వరకువచ్చి అజిత్‌నగర్ కాలనీలో కూడా ప్రవేశించింది. ఎమ్. ఎల్. ఎ. శ్రీ ... గిరి, శాసన మండలి ఉపాధ్యక్షుడు శ్రీ జి. యస్. రాజు, శాసన సభ్యుడు డాక్టర్ టి. వి. యస్. చలపతిరావు మునిసిపల్ ఛైర్మన్ శ్రీ ఖుద్దూస్ అజిత్‌నగర్ కాలనీని సందర్శించి, వరద బాధితులను, సురక్షిత స్థలాలకు చేర్చడానికి అవసరమైన ఏర్పాట్లు చేసారు.

విజయవాడ, ఏలూరు రూట్లలో బస్సుల రాకపోకలు గుడివాడ మీదుగా మరలించబడినవి.

నిన్న రాత్రి నుండి విజయవాడలో యెడతెరిపి లేకుండా కుంభవృష్టి కురుస్తున్నది.

కుంభవృష్టి కారణంగా పట్టణంలోని అనేక పల్లపుప్రాంతాలు పూర్తిగా జలమయమైనాయి. వీధులు జలమయమై ఉండడంవల్ల మోకాటిలోతు నీటిలో ప్రజలు నడచివెళ్ళవలసిన అవస్థ ఏర్పడింది. గుడిసెలలో నివసించేవారు, స్కూలుభవనాలలో, సత్రాలలో తలదాచుకొంటున్నారు. వర్షాలు కనుక ఇలాగేఉంటే, వరిపైరు, అక్కడక్కడ పంట పూర్తిగా దెబ్బతినగలదని రైతులు భీతావహులవుతున్నారు.

రైళ్ళ రాకపోకలలో ఆలస్యం

వర్షాలవల్ల, వాల్తేరు విజయవాడల మధ్య రైళ్ళ రాకపోకలలో ఆలస్యం జరుగుతూ ఉంది. రైళ్ళను జాగ్రత్తగా నడపవలసిందిగా రైల్వే అధికారులు హెచ్చరించారు. త్రోవలో అనేకచోట్ల రైలుపట్టాలపై చెట్లు విరిగిపడి ఉన్నాయి.



స్వాతంత్ర్యానికి ఆపద వాటిల్లినది. మీ సర్వశక్తులూ దానిని కాపాడండి.
— జవహర్‌లాల్ నెహ్రూ

ఇతోధికముగా ఉత్పత్తి చేయండి

శరీరమునకు ప్రాణప్రదమైన రక్తము ఎటువంటిదో భారతదేశమునకు ఈనాడు ఉత్పత్తి అటువంటిది. కర్మాగారాలలోనూ, వ్యవసాయక్షేత్రాలలోనూ ఎక్కువగా ఉత్పత్తి చేసినకొలదీ దేశానికి మరింత శక్తిని చేకూర్చుతున్నారన్నమాట.

రక్షణ శక్తిని పెంపొందించండి

DA 63/76

పంచాంగం

శుక్రవారం

25-10-1963

(శ్రీ కీలక నామ సంవత్సర నిజ ఆశ్వయుజ) శుద్ధ నవమి ఉదయం 11-19 వరకు ఉత్తరాషాఢ రాత్రి 2-12వరకు వర్జ్యం ఉదయం 9-5 నుంచి 10-48 వరకు అష్టమి తిథి.

(దుర్గానవమి)

వ్యాపారస్తులకు - వెండి బంగారాల నిలకడ ప్రకృతులు మంది. నూనెల పెరుగుదల, యాలకులు తేయాకు తేలిక

రైతులకు:- నూతన ప్రారంభములకు మంచిదికాదు

మంచిచెడ్డలు:- ఉదయం 10 గంటలకు లోపల ముఖ్యమైన వప్పందాలు పూర్తిచేయుటకు, అధికారులను కలుసుకొనుటకు ప్రయాణాలకు మంచిది. తరువాత ఆర్థిక లావాదేవీలకు, స్నేహితులకు మంచిదికాదు నమ్మకద్రోహం కలుగకుండా జాగ్రత్త పడాలి.

అదృష్ట సంఖ్యలు:- 1-4-7

ఆంధ్రభూమి

శుక్రవారం అక్టోబర్ 25-'63

పార్టీ అగ్రనాయకుల ఆలోచన తీరులు

శ్రీ లాల్ బహదూర్ శాస్త్రి హైదరాబాదు వచ్చారు వెళ్ళారు; లోగడ శ్రీ చవాన్ వచ్చారు వెళ్ళారు. అంతకు పూర్వం శ్రీ తులసీదాస్ జాధవ్ ప్రదేశ్ రిటర్నింగ్ ఆఫీసరుగా కొంత కాలం రాష్ట్రంలో ఉండి వెళ్ళారు. ఎందరు వచ్చి వెళ్ళినా అసలు సమస్య-ప్రదేశ్ కాంగ్రెస్ ఎన్నికలు—అలాగే అపరిష్కృతంగా ఉండిపోయింది. ఉన్న రెండు వర్గాల మధ్యా రాజీ కుదరడం లేదు. మధ్యవర్తులు వచ్చి ఎన్ని హితోపదేశాలు చేసినా, వినేవారు కనబడడంలేదు. నిద్రపోతున్న వారిని లేపవచ్చును గాని, మేలుకుని నిద్ర నటిస్తున్న వారిని లేపడం ఎవరి తరం? ఆశయాలూ సిద్ధాంతాల పరంగా కాక, వ్యక్తుల మధ్య పెనుగులాటగా పరిణమించిన విభేదాలను ఏ సూత్రం మీద పరిష్కరిస్తారు?

కాంగ్రెస్ వర్కింగ్ కమిటీకి శ్రీ చవాన్ సమర్పించిన నివేదికలో, పోటీకి అనుమతించి ఎన్నిక జరపడమొక్కటే మార్గమని సూచించారట. మొదటలోనే ఆ నిర్ణయానికి వస్తే, ఢిల్లీ నాయకులకు ప్రయాస తప్పేది. సంస్థ నిర్వాహక వర్గం ఏకగ్రీవంగా ఎన్నికైతే అపూర్వమైన ఐకమత్యం సద్యఃఫలితంగా లభిస్తుందనే "మూఢ విశ్వాసం" అధిష్ఠాన వర్గానికి ఎందుకో గాని గట్టిగా పట్టుకుంది. మూఢవిశ్వాసాలు పనికిరావనీ వైజ్ఞానికదృక్పథం అలవరచుకోవాలనే కాంగ్రెస్ పెద్దలకే ఆ వైజ్ఞానిక దృక్పథం అలవడడం లేదు. ప్రజాస్వామ్యవ్యవస్థకు ఎన్నికలనేవి ఆయువు పట్టు. సంస్థలోనే లేని ప్రజాస్వామ్యాన్ని దేశంలో ఎలా పరిరక్షిస్తారో పాలకవర్గానికే తెలియాలి.

చవాన్ చెప్పారు కనుక యిప్పుడు లాల్ బహదూర్ కూడా. ఎన్నికలు త్వరలో జరిపిస్తేనే మంచిదంటున్నారు. అంటూ. ఎన్నికలను "శాంతియుతంగా" జరపవలసిందని విజ్ఞప్తి చేస్తున్నారు! ఆసంగతి ఉద్ఘాటించవలసిన అవసరమేం వచ్చింది? తగినకట్టుదిట్టాలూ విజ్ఞప్తులూ చేయకపోతే ఎన్నికలు శాంతియుతంగా జరగవని శాస్త్రిగారి అనుమానమా? గాంధీ మహాత్ముని కాంగ్రెస్ సంస్థ చివరకు ఈ స్థితికి వచ్చింది! శాంతి,సత్యమూ అహింస-అనే ఆదర్శాల ప్రాతిపదికపై ఏర్పడినసంస్థలో "శాంతియుతమైన ఎన్నికల" కోసం ప్రత్యేక విజ్ఞప్తులు చేయవలసిన వస్తున్నది!

ఏమైతేనేం, ఎన్నికలు జరిపించడమనేది క్రియాత్మక నిర్ణయం. అంతవరకూ సంతోషించవలసిందే. ప్రదేశ్ రిటర్నింగ్ ఆఫీసరుగా శ్రీ జాధవ్ స్థానే మరొకరు రానున్నారనికూడా తేలిపోయింది. జాధవ్ పేరు మీదుగా రెండు వర్గాల మధ్యా కుస్తీలు జరిగాయి. చివరకు అధికార వర్గమే గెలిచింది. శ్రీచవాన్ నిర్ణయం ప్రకారం శ్రీ మండాయ్ వంటి సీనియర్ నాయకుని పంపిస్తారని లాల్ బహదూర్ బైట పెట్టారు. ఈ విషయంలో కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీసంజీవయ్యగారు యిరుకులో పడ్డారనే అంగీకరించాలి ఈ మధ్యనేఆయన హైదరాబాదు వచ్చినప్పుడు. జాధవ్ ను మార్చేఆలోచన లేదన్నట్టుగా మాటాడారు. ఇప్పుడు వెనక్కి తిరిగి చూస్తే. ఆయన "అశ్వత్థామహతఃకుంజర" అనే పద్ధతిలో మాటాడారని అర్థమవుతున్నది. వ్యాకరణం ప్రకారం ఆయన చెప్పినది సత్యమే. జాధవ్‌ను మార్చాలని యింకా వర్కింగ్ కమిటీ నిర్ణయం లాంఛనంగా జరగలేదు. అంతా శ్రీ చవాన్ నిర్ణయానికి వదలి వేశారు. మార్చడం అవసరమని ఆయన నిర్ణయించారు.

అంచేత- లాల్ బహదూర్ శాస్త్రి, సంజీవయ్యగారలు చెప్పిన దాంట్లో వైరుధ్యమేమీ లేదని మనం సరిపెట్టుకోవాలి. పెద్దల ప్రవచనాలు అలాగే గంభీరంగాఉంటాయి. ఒక పటాన అర్థంకావు. రాజకీయ నీతి సూత్రాల ప్రకారం అన్వయించి చూసుకుంటే గాని చిక్కుముడులు విడవు.

కాంగ్రెస్ కార్యకర్తలను పోగుచేసి శ్రీ శాస్త్రి పైవిషయాలు వెల్లడిస్తూ, స్థూలంగా కొన్ని హితోపదేశాలు చేశారు. మ. రా. మామూలే. అందరూ కలిసికట్టుగా ఉండాలి; స్వార్థ రహితంగా కృషి చేయాలి. అలాంటి నీతి వచనాలు ప్రతి హైస్కూలులోనూ తరగతుల గోడలకు తగిలించిన అట్టల మీద వ్రాసి ఉంటాయి. పిల్లలకు పంతులు బోధించే అలాంటి నీతులను. వయస్సు మళ్ళిన రాజకీయ కార్యకర్తలకు బోధిస్తూంటే ఏమిటో ఎబ్బెట్టుగా ఉంటుంది.

శ్రీలాల్ బహదూర్ శాస్త్రి వీనుమిగిలిన రాజ్యతంత్ర దురంధరుడు; అగ్రనాయకుడు అకలంక దేశభక్తుడు అని దేశమంతా అంగీకరిస్తుంది. సంస్థలోని అసలు రుగ్మతలను ఆయన లోతుగా పరిశీలించి. గ్రహించి ఉంటారు. కాని వాటిని ధైర్యంగా ప్రకటించే సమయం యింకా రాలేదు కనుక ఆయనకూడా నలుగురివలెనే ధర్మపన్నాలు వల్లించి ఊరుకుంటున్నారు. సంస్థలో బోగస్ సభ్యుల బెడద నివారణకు ఆయన సూచించిన పద్ధతి, అనుకున్న ఫలితాన్ని సాధించలేదనిపిస్తుంది. వాళ్లకు సంసలోవోటింగుహక్కు తీసేస్తే గోడదూకులు తగ్గుతాయంటారు. అసలు బోగస్ సభ్యులను చేర్పించడమే వోటింగుకోసం! ఆ లాభం లేకపోతే. వేలూ లక్షలూ ఖర్చుపెట్టి సభ్యులను ఎవరు చేర్పిస్తారు? ఎందుకు చేర్పిస్తారు? అప్పుడు కాంగ్రెస్ సభ్యుల సంఖ్య దారుణంగా తగ్గిపోవడమే కాక, ఆదాయం కూడా తగ్గిపోతుంది. క్రియాశీల సభ్యుల విషయంలో కూడా ఆయన సూచించిన మార్పు పని చెయ్యదు. పదిరూపాయిల రుసుముతో క్రియాశీల సభ్యులను చేర్చుకోవడం కన్న సంస్థకు కొంత పని చేయడం, విరాళాలు వసూలు చేయడం, అర్హతలుగా నిర్ణయించాలన్నారు. ఐతే సమస్య మళ్ళీ మొదటి కొస్తుంది. ధనికులు తామే డబ్బు చెల్లించి విరాళాలు వసూలు చేసినట్లు రికార్డు సృష్టించగలరు. అప్పుడేం జరుగుతుంది? అపవిరమైతే. ప్రాథమిక సభ్యులందరూ క్రియాశీల సభ్యులై కూర్చుంటారు. వీధివాకిలి మూసేస్తే, పెరటి దారిన ప్రవేశిస్తారు!

నేటి సమాజంలో ధనబలానికున్న పలుకుబడి మరి దేనికీలేదు. వెనుకటి కాలంలో కాబట్టి సాధారణ వాలంటీరుగా చేరిన పేద కామరాజ్ రాష్ట్ర కాంగ్రెస్ అధ్యక్షుడైనాడు. ఇప్పుడు? కాలం మారింది, ధనవంతులకు తప్ప రాజకీయాలలో యితరులకు చోటు లేదు. నాలుగుసార్లు విమానం మీద ఢిల్లీ వెళ్ళి రాలేని వ్యక్తికి కాంగ్రెస్ రాజకీయాలలో ప్రవేశం ఎలా దొరుకుతుంది? స్వాతంత్ర్యానికి పూర్వం కాంగ్రెస్ కార్యకర్తలలో ఉండే త్యాగం, సేవానిరతి-యిప్పుడు కానరావడం లేదని శ్రీ శాస్త్రి విస్మయం చెందుతున్నారు. అప్పటి పరిస్థితులు, అవసరాలు వేరు, యిప్పటివి వేరు.

నేటి కార్యకర్తలు ప్రజలలోకి వెళ్లి ఏం చెయ్యాలి? ఏం చెప్పాలి? వాటి గురించి కాంగ్రెస్ పెద్దలు స్పష్టంగా ఆలోచించడం లేదు. నేడు కార్యకర్తలపై కన్న ప్రభుత్వంలో ఉన్న వారిపై ఎక్కువ బాధ్యత ఉంది. ప్రభుత్వం ఏ మేరకు ప్రజల కష్టాలను తొలగిస్తే, ఆ మేరకు పార్టీకి ఆదరణ పెరుగుతుంది. అంతేగాని వేలకొద్దీ కార్యకర్తలు ఊళ్ళపైబడి ఎంత గొంతు చించుకున్నా ప్రయోజనం లేదు. సుపరిపాలనను మించిన ప్రచారం లేదు. ఈ ప్రాథమిక సత్యాన్ని విస్మరించిన కాంగ్రెస్ పెద్దలు, ప్రచారం మీదా, ప్రబోధాల మీదా ఆధారపడి ఏమీ సాధించలేరు.

పర్వతప్రాంత నాయకులకు ప్రధాని వాగ్దానం

షిల్లాంగ్, అక్టోబర్ 24 (పి. టి. ఐ)

అస్సాంలోని పర్వతజిల్లాల భావి నిర్మాణాన్ని గురించి, ఈ పర్వతప్రాంతపు నాయకులకు ప్రధాని శ్రీ నెహ్రూ తెలియపరచిన అంశాన్ని పురస్కరించుకొని, యిక్కాళ అస్సాం మంత్రివర్గం చర్చించిందని తెలుస్తూంది.

ప్రధాని చేసిన వాగ్దానపు వివరాలను అస్సాం ముఖ్యమంత్రి శ్రీ బిమల ప్రసాద్ చాలిహా, తన మంత్రివర్గసభ్యులకు తెలిపినట్టు తెలుస్తూంది. వారు ఈ విషయాన్ని సమగ్రంగా పరిశీలించి తమ అభిప్రాయాన్ని వ్యాఖ్యానాన్ని, వచ్చే సమావేశంలో తెలిపినపిమ్మట, ముఖ్యమంత్రికి నివేదిస్తారు.

కొండపాడు పంచాయతీ అధ్యక్షుని తొలగింపు

హైదరాబాద్, అక్టోబర్ 24

కృష్ణాజిల్లా, గుడివాడ తాలూకా కొండపాడు పంచాయతీ అధ్యక్షపదవి నుంచి శ్రీ గుట్టు వీరయ్యను 1963 నవంబరు 10 వ తేదీ నుంచి తొలిగించటానికి గుడివాడ రెవెన్యూ డివిజనల్ ఆఫీసరు ఉత్తర్వుచేశారు.

కేంద్రరవాణా ఉపమంత్రి పర్యటన రద్దు

హైదరాబాద్, అక్టోబర్ 24

కేంద్ర రవాణాశాఖ ఉపమంత్రి శ్రీ అహమద్ మొహియుద్దీన్ హైదరాబాదు పర్యటన కార్యక్రమాన్ని రద్దుపరుచుకున్నారు.

రాజకీయ పర్యాలోకనం

నేటి రాజకీయ ధోరణులు_2

వ్యక్తి స్వేచ్ఛకు భంగం లేకుండానే సోషలిస్టు లక్ష్యాల సాధన

డాక్టర్ మిటిల్మెన్ ఇదివరలో న్యూయార్కు విశ్వవిద్యాలయంలో రాజకీయ శాస్త్రాచార్యులుగా పనిచేశారు. యూనియన్ ఆఫ్ డెమొక్రాటిక్ సోషలిజమ్ (అమెరికా సోషలిస్టుపార్టీ) కార్యదర్శిగా పనిచేశారు. అమెరికా ప్రెసిడెంటు పదవికి పలుమార్లు సోషలిస్టు పార్టీ అభ్యర్థిగా పోటీ చేసిన నార్మన్ థామస్ అనుచరులలో ఈయనొకరు. అమెరికా సోషలిస్టు పార్టీ అధికారపత్రిక 'సోషలిస్ట్ కాల్'కు ఎడిటరుగా ఉండేవారు. శ్రీ మిటిల్మెన్ 'నేటి రాజకీయ ధోరణులు' అన్న శీర్షిక క్రింద వ్రాసిన వ్యాసాలలో ఇది రెండవది.

—ఎడిటర్

ప్రజాస్వామ్యంలో నమ్మకమున్న అన్ని వర్గాలవారి మధ్యా అమెరికాలో ఉన్నంతటి ఐకమత్యం మరెక్కడా కానరాదు. అమెరికా సోషలిజాన్ని వరించకుండానే నార్మన్ థామస్ వంటి సోషలిస్టు నాయకులు చెబుతున్న అనేకనిర్దిష్ట లక్ష్యాలను, సూత్రాలను అమలు జరిపింది, జరుపుతున్నది.

రాజకీయ ప్రజాస్వామ్యాన్ని మనసా కర్మణా ఆచరణలో పెడుతున్న అమెరికన్ ప్రజలు ఒక శాశ్వత విప్లవాన్ని నడుపుతున్నారు. ఆ విప్లవమే అమెరికాలో బలమైన సాంఘిక, ఆర్థిక వ్యవస్థ నిర్మాణానికి దారితీసింది ఈ రకం వ్యవస్థలో వ్యక్తి స్వేచ్ఛ సాంఘిక సంక్షేమ ఆదర్శాలను నానాటికి మరింత సమర్థంగా అనువర్తింప చేయవచ్చును.

గత ముప్పయి సంవత్సరాలలో ప్రవేశ పెట్టబడిన ఆర్థిక, సాంఘిక, రాజకీయ సంస్కరణలు నిజంగా విప్లవాత్మకమైనవి. ఈ విప్లవాత్మక మార్పులు అమెరికాలో పౌర హక్కుల విస్తరణకు కూడా చాలవరకు తోడ్పడినవి. ఎక్కువ మంది నీగ్రోలకు ముందుకంటె మంచి పనులు, ఎక్కువ వసతులు లభించినవి. ఎక్కువ వేతనాలు లభించినవి ఈనాడు ము డెన్నటికంటె సౌఖ్యప్రదమైన జీవితాలను గడుపుతున్నారు.

ఇతర దేశాలలో సోషలిస్టు లక్ష్యాలు అని చెప్పుకొంటున్నటువంటి వాటితో అమెరికా సాంఘిక, ఆర్థిక వ్యవస్థను మరమ్మతు చేయటం జరిగింది

అమెరికా ప్రెసిడెంటు పదవికి సోషలిస్టు అభ్యర్థిగా 1928 లో మొదటిసారి పోటీ చేసిన నార్మన్ థామస్ ఇటీవల ఇట్లా వ్రాశారు: "ప్రయివేటు వ్యాపార వ్యవస్థ మీద అదుపు సాధ్యం కాదని పూర్వం సోషలిస్టులు భావించేవారు.

ఎరల్ ఎన్. మిటిల్మెన్

కాని సాంఘిక ప్రణాళికలు సక్రమమైన పన్నులు. బలమైన కార్మిక సంఘాల పెంపువంటి వాటిద్వారా అవసరమైన, వాంఛనీయమైనసాంఘిక అదుపు అజమాయిషీలను పెట్టవచ్చునని తెలుసుకొన్నాము"

1961జూలైలో, ప్రెసిడెంటు కెన్నెడీ కొందరు బ్రెజిల్ విద్యార్థులు తనను కలుసుకొన్నప్పుడు ఆయనకూడా ఇటువంటి మార్పులు ముఖ్యమన్నారు. ఆయన చెప్పినది: "పశ్చిమ యూరోపా, అమెరికా దేశాలను గురించి, వాటి ఆర్థిక రాజకీయ సాంఘిక పరిణామాలను గురించి మీకు ఉన్న భావాలు మొదటి ప్రపంచ యుద్ధానికి పూర్వంనాటి వనిపిస్తున్నది. మార్క్సిస్టు సిద్ధాంతాలపట్ల మోజు గలవారు ఈ దేశాన్ని, ఇక్కడ ప్రభుత్వానికి ప్రజలకు మధ్యగల సంబంధాన్ని, మా సమాజంలో వివిధ వర్గాల మధ్య గల సంబంధాలను గత పదేళ్ళలో పశ్చిమ యూరోపా సాధించిన అద్భుతాభివృద్ధిని తిలకించవలసిందిగా కోరుతున్నాను"

ముప్పయ్యేళ్ళనాడు అమెరికా తీవ్రమైన ఆర్థికమాంద్యంలో చిక్కుకొన్నప్పుడు మార్క్సు జోస్యం చెప్పినట్లు ఆర్థికంగా దివాళాతీస్తున్నదని. ఆ తరువాత ఇక్కడ రాజకీయ విప్లవం వచ్చి, తీరుతుందని కొందరనుకున్నారు మార్పు లేమో వచ్చింది నిజమే అయితే రాజకీయ విప్లవరూపంలో మాత్రం కాదు ప్రజాస్వామిక రాజకీయ ప్రక్రియలో ప్రభుత్వ భూమిక మారింది.

అమెరికన్ చరిత్రకారుడు లూయిస్ హేకర్ "నేటి అమెరికా సమస్యలు" అన్న గ్రంథంలో ఇట్లా వ్రాశారు "మా ప్రభుత్వం అమాంతం మారిపోయింది ఇదివరలో పౌర పరిపాలన, జాతీయ రక్షణ విషయాలలో మాత్రమే దానికి శ్రద్ధ ఉండేది ఎన్నడైనా మరెందులోనైనా జోక్యం కలిగించుకొన్నప్పటికీ, రెండు పక్షాలకు "మధ్యవర్తిగా" మాత్రమే ఆ పని చేసేది

"ఈనాడు ప్రభుత్వం సంఘంలో వెనుకబడి ఉన్న వారికి రక్షణ కల్పిస్తున్నది జాతీయాదాయాభివృద్ధికికృషి చేస్తున్నది. దేశసంపద మరింత న్యాయంగా పంపిణీ జరగటానికి తగిన విధానాలను అనుసరిస్తున్నది వీటిని సాధించటానికి అమెరికాలో ప్రభుత్వం సాంఘిక భద్రతకు హామీఉండే పనులు చేపట్టటమే గాకుండా వ్యాపార రంగంలో కూడా ప్రవేశించింది. కొన్ని వ్యాపారాలను తానే ప్రారంభిస్తున్నది కూడా"

ఇట్లా సాంఘికార్థిక వ్యవస్థీకరణతో పాటు గొప్ప అభివృద్ధి సాధించింది 1960 లో అమెరికాలో ఉత్పత్తుల మొత్తం 1929 లో వాటికి రెండున్నర రెట్లు ఉన్నవి. వేతనాలకంటే హెచ్చుగా ధరలు పెరుగుతవనీ అందువల్ల దారిద్ర్యం హెచ్చుతుందనీ మార్క్సిస్టు

(మిగతా 6వ పేజీలో)

ఆఫ్రికాదేశాల అనిశ్చితవైఖరివల్ల భద్రతా మండలికి మలేసియా ఎన్నిక సందేహాస్పదం

ఐక్యరాజ్యసమితి, అక్టోబర్ 24 (పి.టి.ఐ)

భద్రతామండలిలో శాశ్వతేతర స్థానానికి మలేసియా ఎన్నిక సందేహాస్పదమని ఆసియా, ఆఫ్రికా ప్రతినిధులలో నైతం పలువురి అభిప్రాయం.

సభ్యత్వ కాలాన్ని ఉభయులూ పంచుకోవడంమినహా మార్గాంతరంలేదని వారు భావిస్తున్నారు.

ఆఫ్రికా దేశాల ప్రతినిధులు నిన్న ఉదయం ఇక్కడ సమావేశమై ఆసియా, ఆఫ్రికా సమైక్యతావశ్యకతను గురించి ప్రసంగాలు చేసారు. మలేసియా ఎన్నిక సులభసాధ్యమని వారి ప్రసంగాలలో ధ్వనించింది. అయితే ప్రసంగాలకు రహస్య వోటింగుకు మధ్య వ్యత్యాసం చాలా ఉన్నదని దౌత్య ప్రతినిధి వర్గాల వారు పేర్కొంటున్నారు.

గత వారం ఐదుసార్లు యాల వోటింగ్ జరిగినప్పటికీ, మలేసియా చెకస్లవేకియా రెండింటిలో దేనికీ మూడింట రెండు వంతుల మెజారిటీ లభించకపోవడంవల్ల ఎన్నిక శుక్రవారంనాటికి వాయిదా వేశారు.

ఘనా, వెనిజులా, ఫిలిప్పైన్స్ ఖాళీచేసిన స్థానాలకు ఐవరీకోస్ట్, బొలీవియా, మలేసియా చెకస్లవేకియా పోటీచేసాయి.

1946లో లండన్‌లో జరిగిన పెద్ద మనుషుల తరహా ఒప్పందం ప్రకారం ఘనా స్థానం మరో కామన్వెల్త్ దేశానికి లభించవలసి ఉన్నది. ఫిలిప్పైన్స్ స్థానం రుమేనియాతోకలసి పదవీ కాలం పంపిణీ ఏర్పాటుపై లభించినది. 1962లో రుమేనియా ఈ ఏర్పాటు ననుసరించి భద్రతా మండలిలో సభ్యత్వం పొందినది ప్రచ్ఛన్న యుద్ధం ప్రారంభమైనప్పటి నుండి పశ్చిమరాజ్యాలవారు లండన్ ఒప్పందాన్ని పాటించటం లేదు.

లండన్ ఒప్పందం కొనసాగాలని ఆ ఏషియన్లు కోరడంలేదు కాని, భౌగోళిక ప్రాతిపదికపై న్యాయంగా ప్రాతినిధ్యాన్ని ఎలా కేటాయించాలనే సమస్యపై ఏకాభిప్రాయం లేదు.

దక్షిణఅమెరికా ఆఫ్రికా ఆసియా మధ్య ప్రాచ్యం, పశ్చిమ యూరప్ తూర్పు యూరోపు మండలాలు ఒక్కొక్క దానికి ఉమ్మడిగా భద్రతా మండలిలో శాశ్వత స్థానం ఉండాలని రష్యా సూచనను ఆసియా దేశాలు సమర్థిస్తున్నాయి.

గత వారంలో ఓటింగుకు ముందు దక్షిణ అమెరికా, ప్రాతినిధ్య స్థానాలను బలపరిచడానికి ఆఫ్రికా దేశాలవారు అంగీకరించారు. దక్షిణ అమెరికా ఆఫ్రికా సోవియట్ కూటమి దేశాలు మలేసియాకు వ్యతిరేకంగా చెకస్లవేకియాను బలపరుస్తున్నాయి.

భద్రతా మండలిలో ఆసియాకు ప్రాతినిధ్యం ఉండాలని ఆసియా అభ్యర్థిగా తాము పోటీచేస్తున్నామని మలేసియా నిన్న ఆఫ్రో ఏషియన్ గ్రూప్ సమావేశంలో తెల్పింది.

భద్రతామండలిలో ఆసియాకు స్థానం ఉండాలనే వాదాన్ని సెనగల్, టాంగనికా, నైజీరియా, ఘానా సూత్రప్రాయంగా అంగీకరించాయనీ, ఇండోనేషియామాత్రం మలేసియాను వ్యతిరేకించిందనీ తెలుస్తున్నది.

భద్రతామండలిలోను, అంతర్జాతీయ న్యాయస్థానంలోను తమ ప్రతినిధుల ఎన్నిక విషయమై దక్షిణ అమెరికా, సోవియెట్ కూటములతో అంగీకారం కుదుర్చుకొన్న ఆఫ్రికాదేశాలవారు రహస్య ఓటింగ్ లో మలేసియాను సమర్థిస్తారన్నది సందేహాస్పదమే అని దౌత్యవర్గాలవారు భావిస్తున్నారు.

ఇటువంటి వ్యవహారాలలో ఆఫ్రో ఏషియన్ గ్రూపులోని ఆఫ్రికాదేశాలవారు నవగ్రూప్ గా వ్యవహరిస్తున్నారనీ, అందుచేత 21 సభ్యత్వంగల ఆసియా దేశాలు కూడా మరో నవగ్రూప్ గా సంఘటితం కావడం అవసరమని ఆసియా దేశాల ప్రతినిధులు లోపాయకారిగా యత్నిస్తున్నారు.

చెకస్లవేకియా అభ్యర్థిత్వసమస్యపైన రష్యాతో తమకు విభేదాలు ఏర్పడే పరిస్థితిని కూడా ఆఫ్రికా దేశాలు కల్పించాయని ఆసియా ప్రతినిధులు భావిస్తున్నారు.

సమితి లక్ష్యాల సాధనకై దీక్షబూనాలి

వార్షికోత్సవ సందేశంలో

విజ్ఞప్తి

ఐక్యరాజ్యసమితి, అక్టోబర్ 24 (రాయిటర్)

అంతర్జాతీయ రంగంలో గత కొన్ని సంవత్సరాలుగా ఐక్యరాజ్యసమితి కృషి ఫలితంగా ఆశాభావం కలిగిందని సమితి ప్రధాన కార్యదర్శి ఉథాంట్ అన్నారు.

ఐక్యరాజ్యసమితి వార్షికోత్సవ సందేశంలో ఆయన ఇంకా యిలా అన్నారు.

"యుద్ధం, యుద్ధ బెదరింపులు పూర్తిగా తొలగి పోకపోయినప్పటికీ ప్రపంచం నేడు శాంతి యుతంగా ఉన్నది"

"శాంతి నిరాయుధీకరణ సాధనలో మరింతగా ప్రయోజనకరమైన చర్యలకు అణ్వస్త్ర పరీక్షల పాక్షిక నిషేధ ఒప్పందం నాందికా గలదనే ఆశిస్తున్నాను"

ఉథాంట్ యింకాయిలాఅన్నారు – 1945 లో సంస్థాపన సమయంలో మనం [illegible] సంస్కరించుకొని [illegible]లను, లోపాలను [illegible] సమితి [illegible]నమే తగిన సమయం ఆశయ[illegible]నకు తిరిగి దృఢసంకల్పం పూనాలి."

రక్షణనిధికి విరాళాలు

హైదరాబాద్ అక్టోబర్ 24

నాగార్జునసాగర్ ఆనకట్ట సంస్థవారు జాతీయ రక్షణనిధికి 1963 సెప్టెంబర్ లో రూ. 69-50 న. పై. లు సమర్పించారు. హైదరాబాదులోని జూలాజికల్ పార్కు సిబ్బంది ఇదే నెలలో రూ. 27 లు ఇచ్చింది కర్నూలులోని అసిస్టెంట్ కాటన్ ఎక్స్టెన్షన్ ఆఫీసరు కార్యాలయంవారు రూ. 240-50 న. పై. లు అందజేశారు.

విజయదశమి సమారోహం

హైదరాబాదు, అక్టోబర్ 24

గోషామహల్ ఆర్యసమాజం ఆధ్వర్యాన ఈ నెల 27న విజయదశమి సమారోహం జరుగుతుంది శాసన సభ్యుడు శ్రీ వందేమాతరం రామచంద్రరావు అధ్యక్షత వహిస్తారు. ఉదయం 8 గంటలకు యజ్ఞము భజనలు జరుగుతాయి. శ్రీ వినయ్ లాల్ [illegible] ఇంద్రరావు ప్రసంగిస్తారు మధ్యాహ్నం 1 గంటకు ఊరేగింపు ప్రారంభమవుతుంది.

పారిశ్రామిక వివాదాలు

హైదరాబాద్ అక్టోబర్ 24

హైదరాబాదులోని [illegible] సంస్థల కార్మికులకూ నిర్వాహకులకూ మధ్య ఏర్పడిన పారిశ్రామిక వివాదాన్ని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం తీర్పుకోసం హైదరాబాదులోని పారిశ్రామిక వివాదాల న్యాయస్థానానికి నివేదించింది.

ఐక్యరాజ్య సమితి - భారతదేశం:

శాంతి, అభ్యుదయాల సాధనలో నిర్వహిస్తున్న ప్రముఖ పాత్ర

జాగరితమైన ఆసియా, ఆఫ్రికాలలోని దేశాలకు భిన్నంగా భారత దేశం ఐక్యరాజ్యసమితిలో దీర్ఘ కాలంగా వ్యవహరిస్తున్నది. సమితి ఆవిర్భవించినప్పటి నుంచీ శాంతి అభ్యుదయాల సాధనకు భారతదేశం కృషిచేస్తూనే వుంది.

న్యూయార్కులో 1946 అక్టోబరులో ఐక్యరాజ్యసమితి తొలిసమావేశం జరిగే నాటికి శ్రీ జవహర్ లాల్ నెహ్రూ ప్రధానమంత్రిగా పూర్తిగా భారతీయ మంత్రులతోకూడిన మంత్రివర్గం భారతదేశాన్ని పరిపాలిస్తున్నది. ఆ మధ్యంతర ప్రభుత్వం ఏర్పడిన మరు సంవత్సరమే భారతదేశానికి స్వాతంత్ర్యం లభించింది సమర్థులైన భారత ప్రతినిధివర్గం సమితి జనరల్ అసెంబ్లీ సమావేశానికి హాజరైంది.

ఆ తొలిరోజులలో ఐక్యరాజ్య సమితిలో భారతదేశం స్థానం అతి విశిష్టమైనది. సమితిలో భారతదేశం అనుసరించవలసిన విధానాలు, నిర్వహించవలసిన పాత్ర ఆ తొలి సమావేశంలోనే రూపొందించబడాయి భారతదేశంయొక్క స్వతంత్రవాదానికి అందరూ జేజేలు కొట్టి విశేషగౌరవంతో ఆలకించారు. వలస రాజ్యశృంఖలాలను తెంచుకుని సర్వస్వతంత్ర దేశంగా అవతరించిన భారతదేశం ఆసియాలోనూ. తర్వాత ఆఫ్రికాలోని విదేశ పాలన క్రింద వున్న దేశాలలో స్వాతంత్ర్యోద్యమాలు వెల్లివిరియడానికి మార్గదర్శకమైంది. వలస పరిపాలన క్రింద మిగిలి వున్న దేశాల స్వాతంత్ర్యం కోసం భారతదేశం సమితిలో గట్టిగా కృషి చేసింది. భారతదేశం చేసిన కృషి అంతటితో ఆగలేదు. మానవుల హక్కుల కోసం, ప్రాథమిక స్వేచ్ఛకోసం, భారతదేశం సమితిలో విశేషంగా కృషి చేసింది

ఆసియా ఆఫ్రికాలలోని స్వాతంత్ర్యోద్యమాలను భారతదేశం బలపరిచి చారిత్రకంగా తనపై గల బాధ్యతను నిర్వహించింది. భారత స్వాతంత్ర్య పోరాటం దమననీతికి గురైన అన్ని దేశాల ప్రజల స్వేచ్ఛా స్వాతంత్ర్యాల కోసం నిర్వహించగల ఉద్యమంలో ఒక భాగం మాత్రమే నని వ్యక్తం. భారత నిర్మాత మహాత్మా గాంధి ప్రవచించిన సిద్ధాంతాని కనుగుణంగా భారతదేశం వ్యవహరిస్తున్నది. తర్వాత సంవత్సరాలలో ఆసియా ఆఫ్రికాలలోని దేశాలకు సమితిలో సభ్యత్వం లభించింది భారత దేశ వాణితో ఆ దేశాల వాణి ఐక్యం కావడంతో ఉద్యమం మరింత బలపడింది.

ఆ దేశాలకు సభ్యత్వం రావడంతో వలస పరిపాలనకు వ్యతిరేకత విషయంపై సమితిపై హెచ్చు ప్రభావం ఏర్పడినా, వలస పరిపాలనా నిర్మూలనకు భారతదేశం కొనసాగిస్తున్న కృషి నిరాఘాటంగా సాగుతూనే వుంది.

జాతి విచక్షత నిర్మూలన

ఐక్యరాజ్య సమితి వివిధ కార్యకలాపాలలో భారతదేశం వహించిన ప్రముఖ పాత్ర సవివరంగా సమితిపత్రాలు నిరూపిస్తున్నాయి. సమితి అనుబంధ సంస్థలలోనే గాక, వివిధ సంఘాలలోనూ, ఉపసంఘాలలోనూ, యిష్టాగోష్ఠి చర్చలలోనూ, సంప్రతింపులలోనూ. ముఖ్య విషయాలపై తీర్మానాలు రూపొందించడంలోనూ, భారత దేశం ప్రశంసనీయంగా కృషిచేసింది.

జాతివిచక్షణను నిర్మూలించడంలోనూ జాతి, రంగు మతాల ప్రాతిపదికపై మానవ హక్కుల నిరోధాన్ని ప్రతిఘటించడంలోనూ సమితి ప్రత్యేక శ్రద్ధ తీసుకున్న విషయం అందరికీ తెలిసినదే జాతి విచక్షణానిర్మూలనకు భారతదేశం మార్గదర్శకత్వం వహించింది 1946 లో సమితి జనరలు అసెంబ్లీ తొలి సమావేశంలోనే దక్షిణాఫ్రికాలో జాతి విచక్షణ సమస్యను భారత దేశమే వెలుగులోకి తెచ్చింది అనంతర చర్చ తర్వాత సమితి ఆ తీర్మానాన్ని ఆమోదించింది

దక్షిణాఫ్రికా జాతి వెలి విధానాలను సర్వసభ్య సమావేశంలో చర్చకు తీసుకు వచ్చేందుకు భారతదేశం చొరవ తీసుకుని కృషిచేసింది తదాదిగా యీ అంశం చర్చకు వచ్చినప్పుడల్లా సమితి సభ్య దేశాలన్నీ దక్షిణాఫ్రికా జాతి వెలి విధానాలను గర్హిస్తూ వచ్చాయి

నిర్మాణాత్మకమైన పాత్ర

మానవ హక్కుల సంఘం ఏర్పడినది లగాయితు భారతదేశం అందులో సభ్యత్వం కలిగివుంది. మానవ హక్కుల ప్రకటనమూ, యితర ప్రణాళికలనూ రూపొందించడంలో భారతదేశం ప్రముఖ పాత్ర వహించింది 1948 లో ఏర్పడిన పరాధీన రాజ్యాల సమాచార సంఘంలో భారతదేశానికి 12 సంవత్సరాలుగా సభ్యత్వం వుంది

సమితి సమావేశాలలో నిబంధనావళి విషయంలోనేమి యితర అంశాలపై చర్చలలో నేమి. భారతదేశం నిర్మాణాత్మకమైన కృషి సాగిస్తూ వుంది.

యునైటెడ్ నేషన్స్ ద్వారా అంతర్జాతీయ సహకారాన్ని పెంపొందించడం ముఖ్యమని భారత దేశం వాదిస్తూ వచ్చింది

అణుశక్తి [illegible] సమితి సాధనకు దోహదం చేసి. అప్పటి నుంచి అందులో సభ్యత్వం గల దేశాలలో భారతదేశం ఒకటి

యునైటెడ్ నేషన్స్ లక్ష్యమైన శాంతిరక్షణ కృషికి భారత దేశం సర్వదా గట్టి మద్దతు యిస్తూ వుంది. ఇందుకు భారతదేశం పూర్తి సహాయ సహకారాలనూ అందజేస్తూ వచ్చింది.

గాజాలోని యునైటెడ్ నేషన్స్ అత్యవసర దళంలో భారత సాయుధ బలాలు ప్రధాన భాగం. మధ్య ప్రాచ్యంలో యుద్ధజ్వాలలు రేగకుండా భారత దళాలు ఎంతో తోడ్పడ్డాయి 1958 లో లెబనాన్‌లో సంక్షోభం ఏర్పడినప్పుడుకూడా సమితి ప్రధాన కార్యదర్శి భారత సాయుధ బలాల సహాయాన్ని అర్థించారు భారత దేశం అందుకు సమ్మతించి సాయుధ బలాలను పంపింది

1961 ఫిబ్రవరి - మార్చి నెలలలో కాంగోలో సమితి జోక్యం కలిగించుకుని సంక్షోభాన్ని నివారించడానికి కృషి చేస్తున్న తరుణంలో సమితి పిలుపు నందుకుని భారతదేశం సాయుధదళ బ్రిగేడు నొకదానిని పంపింది కాంగో నుంచి కటాంగా విడిపడి వేరై పోయే ప్రమాదాన్ని నివారించి కాంగో ఐక్యతనూ, ప్రాదేశిక సమగ్రతనూ పరిరక్షించడంలో భారత సాయుధదళాలు ఎంతగానో తోడ్పడ్డాయని సమితి ప్రధాన కార్యదర్శి ప్రశంసించారు కాంగో రిపబ్లిక్ ప్రభుత్వంకూడా భారతదళాల సేవను కొనియాడాయి.

యునైటెడ్ నేషన్స్ సంస్థ సమావేశాలలో నిరాయుధీకరణ సమస్యపై భారతదేశం ప్రముఖ పాత్ర వహిస్తూ వచ్చింది. భారతదేశం చొరవ తీసుకుని కృషి చేసిన ఫలితంగా అణ్వస్త్ర పాటవ పరీక్షలను తాత్కాలికంగా నిలుపుచేయాలన్న ప్రతిపాదన తొలిసారిగా 1955లో చర్చకు వచ్చింది అప్పటి నుంచి భారత దేశం అణ్వస్త్ర పరీక్షల నిషేధపు ఒప్పందం కుదర్చడానికి ఎనలేని కృషి చేస్తూ వచ్చింది 18 రాజ్యాల నిరాయుధీకరణ సంఘంలో భారతదేశానికి కూడా సభ్యత్వం వుంది.

స్థూలంగా, ఐక్యరాజ్యసమితి సమస్త కార్యకలాపాలలోనూ భారత దేశపు కృషి కూర్చిన దోహదం పొందించిన ఫలితాలూ అద్వితీయమైనవి, నిరుపమమైనవి.

జనవాణి

తెలంగాణా రాజకీయ బాధితుల దుస్థితి

అయ్యా!

గత నాలుగు సంవత్సరముల క్రిత రాజకీయ బాధితులకు బంజరు భూములు యివ్వగలమని ఆనాటి రెవెన్యూ మంత్రిగా ఉన్న శ్రీ కొండా వెంకట రంగారెడ్డిగారు ప్రకటించారు.

ఆ ప్రకటనను చూసిన తెలంగాణా రాజకీయ బాధితులు తమతమ అర్హతలను ప్రభుత్వం నిర్వచించిన మేరకు నివేదించడం జరిగింది. భూములు మా త్యాగానికి పరిహారంగా ఇస్తేనేగాని సత్యాగ్రహాలు చేయమని యే ఒక్క సత్యాగ్రహీ ఎగ్రిమెంటు తీసుకొని, కార్యరంగంలోకి దిగలేదు. ఆనాటి జాతీయ పోరాటోద్యమంలో తాము దేశభక్తిచే ప్రేరేపితులమై జైళ్ళకు వెళ్ళడం జరిగింది. జైళ్ళ నుండి విడుదలై వచ్చినాకకూడా యే ఒక్క సత్యాగ్రహి తమ త్యాగానికి పణంగా భూమి వస్తుందని ఆశించలేదు. ఉద్రేకాలన్ని చల్లారినాక పదరు మంత్రిగారు రాజకీయ బాధితులుగా ప్రకటించుకొమ్మని చెప్పడం ప్రకటించుకొన్న తర్వాత భూములిమ్మని కోరితే అధికారులుగాని. అనధికారులుగాని సూటిగా సమాధానం చెప్పకపోగా రాజకీయ బాధితులంటేనే అధికార్లకు విసుగు క్రింద కనిపించడం అన్నింటికన్న విచారంగా తోస్తుంది.

ఇప్పటికిప్పుడే ఒక దేశవ్యాపిత ఎన్నికల తిరనాల జరిగింది ఎన్నికల ప్రచార సందర్భంలో ఓట్ల వేట కొరకనిమంత్రులు వారి వెంటనడిచే వందిమాగధులు, తెల్లవారేపాటికి మీకు భూములొస్తున్నట్లు రహస్య సమావేశాలలో చెప్పడం ఆ తిరనాల కాస్త ముగిసిన తర్వాత మాసంగతి పటించుకోకపోగా, మేమంటేవివక్షగా చూడం, చూస్తే ఈలాంటి మోసం యెన్నిసార్లు యిలా చేయగలరని భావించవలసి వస్తుంది. ప్రభుత్వం వరిపూర్తి ప్రజాస్వామ్య [illegible]గా నడుస్తుందని ఉపన్యాసాలు దంచిమూ ఈ కోర్కెలు నెరవేర్చగలరని కోరుతున్నాము.

రాజకీయ బాధితులను యెందుకు సృష్టించి అవస్థల పాలు చేస్తున్నట్లు బంజరు భూములసలు లేవని, మేము కోరిన రెండు మూడు సంవత్సరాలకు సమాధానం చెప్పే అధికార్ల అనవసరాన్ని పరిరక్షిస్తారా ప్రభుత్వం? కనీసం రాజకీయ బాధితులకు యివ్వ గలిగేదేమిటో తెల్పి చెప్పాలదా?

నరసయ్య

వరంగల్లు జిల్లా వర్ధన్నపేట తాలూకా రాజకీయ బాధితుడు

ప్రజలు, స్వశక్తితో, సమైక్యతతో కష్టించి దేశాన్ని సుభిక్షం చేయాలి

అనంతపురంజిల్లా పర్యటనలో పలుసభలలో ముఖ్యమంత్రి శ్రీ సంజీవరెడ్డి ఉద్ఘాటన

అనంతపురం, అక్టోబర్ 24

ఈనెల 17వ అనంతపురం నుండి ముఖ్యమంత్రి కారులో బయలుదేరి కదిరి తాలూకాకు చెందిన ముదిగుబ్బ, పెనుగొండ తాలూకాకు చెందిన బుక్కపట్నం కొత్తచెరువు గ్రామాలు హిందూపురం తాలూకాకు చెందిన గోరంట్ల గ్రామమును సదర్శించి బహిరంగ సభలలో ఉపన్యసించారు

ముదిగుబ్బలో పంచాయితీ సమితి నిర్మించిన లలిత కళామందిరమును ముఖ్యమంత్రి ప్రారంభోత్సవం చేశారు ప్రారంభోత్సవసభకు రాయదుర్గం శాసన సభ్యుడు; జిల్లా పరిషదుపాధ్యక్షుడు శ్రీ కె. యల్. చిన్నపరెడ్డి అధ్యక్షత వహించారు.

సమితి అధ్యక్షుడు: శ్రీ దొరిగల్లు వెంకటరంగారెడ్డి ముఖ్యమంత్రి బృందమునకు స్వాగతంచెప్పి సభాధ్యక్షులను ముఖ్యమంత్రిని పుష్పమాలాంకృతులను చేశారు.

ముఖ్యమంత్రిని ఆశీర్వదిస్తూ రచింపబడిన పంచరత్నములను శ్రీ గంగిరెడ్డి ఆకువుగ చదివారు.

తాలూకా యువజన సంఘం. కాంగ్రెసు సమితి పరముగ ముఖ్యమంత్రికి వినతి పత్రములు సమర్పించారు.

ప్రవేశోత్సవం జరిపిన లలిత కళామందిర వివరములను శ్రీ బి వి నారాయణరెడ్డి వివరించుచూ సదరు మందిర నిర్మాణానికి రూ. 12,000 విరాళము లిచ్చిన గ్రామీణులను రూ 450/- రొఖం 8 సంచాలు విరాళంగా యిచ్చిన సమితి అధ్యక్షులనాని అభినందించారు. ఈ మందిరానికి రేడియో, పఠనాలయం మున్నగు ప్రజోపయోగ సాధనముల నమకూర్చవలెనని తను అభిమతమని ఈ ఉద్దేశ్యంతో నే ఈ మందిరం నిర్మించడం జరిగిందని, ముమ్ముందు కార్యక్రమాలలో ప్రజల ప్రభుత్వ సంఘానికి యితోధికంగా సహాయపడగలరని అర్థించారు

సభాధ్యక్షులు శ్రీ సంజీవరెడ్డి గారి సేవానిరతిని కొనియాడారు. "ముఖ్యమంత్రి రైతుబిడ్డ కావట్టి గ్రామీణుల సదుపాయాలు వారికి బాగుగా తెలుసు. రైతులకు కల్పతరువైన జలాధారము అభివృద్ధికై వారు చేయుచున్న కృషి అపారం. ఈజిల్లాలోనే పెన్నకచర్ల వద్ద మిడ్ పెన్నార్ నది తూర్పు కాలువకు ప్రారంభోత్సవం చేసి నీరు వదిలి అచట గ్రామాల రైతుల కాదుకోగలిగారు." అన్నారు శ్రీ చిన్నపరెడ్డి

ముఖ్యమంత్రి తమ ప్రారంభోపన్యాసంలో యిలా అన్నారు:

"మీ వినతి పత్రాలలోని కోరికలు కోరదగినవే. కాని అన్నీ నెరవేర్చగలనని హామీ యివ్వలేను. విద్యుచ్ఛక్తి కావాలి అన్నారు. తప్పక మీ గ్రామాలకు లభించవచ్చునని చూస్తాను. మీ గ్రామంలో సుందరమైన కళామందిరాన్ని నిర్మించుకొన్నారు. చాలా సంతోషం అందులకు మిమ్మల్ని అభినందించుచున్నాను. ప్రతి చిన్న పనికి పెద్ద పని ప్రభుత్వంపై ఆధారపడరాదు. సమైక్యతతో గ్రామ భివృద్ధి కార్యాలలో ఉత్సాహం వేసి పాటుపడి సహాయపడండి"

అనంతపురంలో నిర్మించబడుచున్న స్టేడియంకు 1113/- విరాళమును సమితిపరంగా అధ్యక్షులు దానం చేశారు.

సమితి అభివృద్ధి అధికారి: శ్రీ సూర్యచంద్రారెడ్డి వందన సమర్పణతో కార్యక్రమం ముగిసింది.

జాతీయ గీతాలాపనానంతరం ముఖ్యమంత్రి బృందం దొరిగల్లుకు బయలు దేరారు అక్కట విందులో పాల్గొన్న తర్వాత బుక్కపట్నం వెళ్ళారు.

బుక్కపట్నంలో రైతు మహాసభలో ప్రసంగించి కొత్త చెరువు గ్రామంలో ప్రాథమిక ఆరోగ్యకేంద్రానికి ప్రారంభోత్సవం జరిపారు.

ప్రారంభోత్సవ సభకు జిల్లాపరిషత్ మాజీ అధ్యక్షుడు. శ్రీ ఎ. చిదంబరరెడ్డి అధ్యక్షత వహించారు.

గ్రామంలో పశువుల ఆసుపత్రి నిర్మాణమునకై రూ. 5000 విరాళం సగదు సభలో సమర్పించిన ముదుసలి రైతు శ్రీ వెంకటేశప్పను, ప్రాథమిక కేంద్రనిర్మాణానికి 2ఎకరాల భూమి నిచ్చినదాతా; శ్రీ బి వి సుబ్బన్నను ముఖ్యమంత్రి అభినందించి, వారిరువురిని పుష్పమాలాలంకృతులను కావించి గౌరవించారు ఇతరులు వీరిని ఆదర్శంగా తీసుకొని గ్రామాభివృద్ధి కార్యములలో ఉడుతాభక్తిని సహాయపడాలని ముఖ్యమంత్రి విజ్ఞప్తి చేశారు.

సమితి అభివృద్ధి అధికారి; శ్రీ సదాశివరెడ్డి వందన సమర్పణం చేశారు.

తర్వాత శ్రీ సంజీవరెడ్డి హిందూపురం తాలూకా గోరంట్ల గ్రామం ప్రాథమిక ఆరోగ్య కేంద్రమునకు ప్రవేశోత్సవం జరిపారు పెడపల్లిలో విందులో పాల్గొని రాత్రి 9-30 గంటలకు హిందూపురానికి వచ్చారు.

రాత్రి రహదారి బంగళాయందు విశ్రాంతి తీసుకొన్నారు

హిందూపురంలో

ఈ నెల 18వ తేదీన ఉదయం 8-30 లకు రహదారి బంగళానుండి కారులో బయలుదేరి నూతనముగ ఈ నెల 1వ తేదీన రాష్ట్ర పోలీసు ఇన్‌స్పెక్టర్ జనరల్ శ్రీ ఎ కె. కన్నిరామన్ సంబియార్ చే ప్రారంభింపబడిన ప్రొహిబిషన్ శిక్షణ పాఠశాలను దర్శించి ఆ తర్వాత సేవా మందిరంలో నూతనముగా నిర్మించబడినపాఠశాల భవనమునకు ప్రారంభోత్సవం చేశారు.

జిల్లా పరిషదున్నత పాఠశాల (సేవా మందిరం) ప్రధానోపాధ్యాయుడు శ్రీ మున్నారెడ్డి శ్రీ కల్లూరు సుబ్బారావుగారిని, ముఖ్యమంత్రిని పుష్పమాలాలంకృతులను కావించి, స్వాగతం చెప్పారు.

తదనంతరం ముఖ్యమంత్రి బృందం పాఠశాల భవనములను సందర్శించారు

విజయమటంలో యేర్పాటుచేయబడిన బహిరంగసభకు పరిషత్ ఉపాధ్యక్షులు శ్రీ యల్. చిన్నపరెడ్డి అధ్యక్షత వహించారు.

మందిరం కార్యదర్శి శ్రీ డి యస్ ఉగ్రారెడ్డి, హిందూపురం సమితి కాంగ్రెస్ కార్యదర్శి శ్రీ యస్ నారాయణరెడ్డి ముఖ్యమంత్రిని, శ్రీ కల్లూరు సుబ్బారావును, వేదిక నలంకరించిన పార్లమెంటు సభ్యుడు శ్రీ యస్ శ్రీ రామరెడ్డి, (మైసూరు) మైసూరు నగర మంత్రి శ్రీ మాలి మరియప్ప (మధుగిరి) జిల్లాకలెక్టర్ ప్రభృతులను పుష్పమాలాలంకృతులను కావించారు.

పాఠశాల ఉపాధ్యాయుడు శ్రీ కేశవగిరిరావు పాఠశాల నివేదిక చదివారు గ్రాంటు రూపకంగ ఆర్థిక సహాయం చేయాలని, శిక్షణ పొందిన బియిడి, సెకండరీ గ్రేడ్ ఉపాధ్యాయులను నియమించి. ఉపాధ్యాయుల కొరతను నివారించవలసినదిగా ప్రభుత్వమును అర్థించి. పాలకవర్గం తరపున, ధర్మదర్శి తరపున సమర్పించిన వినతిపత్రంలో శ్రీ బెపాని శ్రీ రామయ్య (కొడిగెనహళ్ళి) ముఖ్యమంత్రిని అర్థించారు.

శ్రీ సంజీవరెడ్డి వినతి పత్రమునకు సమాధానమిస్తూ కళాశాలగ మీ ఉన్నత పాఠశాలను మార్చవలసిందిగ విద్యామంత్రిని ప్రసావించి, తగురీతి సహాయపడమని; గ్రాంటు రూపంగ మీ పాఠశాలకు అనుబంధంగ ఉన్న విద్యార్థి వసతి గృహ నిర్వహణకు ఆర్థిక సహాయం మొనర్చమని కోరారు. డబ్బు మాత్రం అడగకండి జిల్లా పరిషత్తు వడగండి నిర్వహణ సామర్థ్యత మీరు జిల్లాపరిషత్తునకు అప్పగించిన మీ విద్యార్థి వసతిగృహ నిర్వహణకు వారు యితోధికంగ సహాయపడగలరు. అంతే కాని డబ్బుకోసమై ప్రభుత్వాన్ని అరిచకండి ... చుట్టుపట్ల గల రైతులు మీరు మీ బిడ్డల ఉన్నతవిద్యను ఈ పాఠశాలలో నేర్పుటకు ముందుకు వచ్చి. ఆర్థిక సహాయంచేయాలి మీబిడ్డలే ఈపాఠశాలలో చదువుకొంటారు. కాన మీరు ఆ మాత్రం త్యాగం చేయకపోతే ఎలాగ? కాని మీరందరు సహకరించి పూజ్యులు కీ. శే. శ్రీ ... గారు యెంతో శ్రమకోర్చి ఈ మందిరాన్ని, ప్రాథమిక పాఠశాలగరూపొందించి ఈ పాఠశాలను మీ చేతులలో పెట్టారు. ఉన్నత పాఠశాలగ ఆ పాఠశాలను రూపొందించ గలిగారు. అలాగే కళాశాలగ కూడ రూపొందించండి.

శ్రీ కల్లూరు సుబ్బారావు మందిర చరిత్రము వివరించారు. శ్రీ నీలం సంజీవరెడ్డిగారికి సేవామందిరం చరిత్ర యేమీ క్రొత్తకాదు. మందిర స్థాపన వారి చల్లని చేతులతోనే జరిగింది ఈ రోజు ఈ దినమునకు అనుబంధంగా ఉన్న జిల్లా పరిషదున్నత పాఠశాల నూతన భవనములకు వారిచేతనే ప్రవేశోత్సవం జరపడం శుభ సూచన" అని శ్రీ సుబ్బారావు తమ ప్రసంగంలో వివరించారు.

శ్రీ చిన్నపరెడ్డి తమ అధ్యక్షోపన్యాసంలో సుమారు 25,000/- విలువ చేయు పాఠశాల నూతన భవనములను, విద్యార్థులకు ఆటస్థలంగ వినియోగించుకొనడానికి భూమిస్థలాన్ని ఉదారంగ దానమిచ్చిన కీ. శే. లింగణ్ణ సతీమణి శ్రీమతి ... దమ్మను అభినందించారు. ఆమె దాతృత్వమును కొనియాడారు. ఇతరులు ఈ ఆదర్శమును పాటించి, పాఠశాల అభివృద్ధికి, విద్యార్థి వసతి గృహమునకు యితోధికంగ సహాయపడాలని విజ్ఞప్తిచేశారు. కొడిగెనహళ్ళి పంచాయతి సమితియందు ఉత్తమ పంచాయితీగ యెన్నికైన లేపాక్షి పంచాయితి గ్రామమునకు రూ 1000/- చెక్కును ముఖ్యమంత్రి పంచాయితి అధ్యక్షుడు: శ్రీ యల్. వెంకటనారణప్పకు కరతాళధ్వనుల మధ్య బహూకరించారు.

మందిరం కార్యదర్శి వందన సమర్పణానంతరం జాతీయగీతంతో సభ ముగిసింది.

మందిరం పాలకవర్గం యేర్పరచిన అల్పాహార విందులో పాల్గొని ముఖ్యమంత్రి మడకశిరకు బయలుదేరారు మడకశిరలో అశేష ప్రజానీకం ముఖ్యమంత్రికి ఘనస్వాగతమిచ్చారు స్వాగత మేళాలతో ఊరేగించారు.

ముఖ్యమంత్రి తమ ప్రసంగంలో స్థానిక శాసన సభ్యురాలు శ్రీమతి రుక్మిణీదేవి అకుంఠితదీక్షకు, కార్యదక్షతకు ముఖ్యమంత్రి ప్రశంసించారు "ఆమె నిర్విరామ సేవ వలన తాలూకా కేంద్రమైన ఈ పట్టణమునకు విద్యుచ్ఛక్తి లభించింది, పంచాయతి సమితి ప్రాథమిక ఆరోగ్యకేంద్రం యేర్పడాయి మీరు మరల 1962 సార్వత్రిక యెన్నికలలో ఆమెను గెలిపించి మీసేవకుపయోగపడాలనే మెరుగవకాశం కల్పించిన మీకందరికు కృతజ్ఞత" అని ముక్తపరిగ శ్రీ సంజీవరెడ్డి పలికారు చక్కని పందిరిని, రంగురంగుకాగితాలతో, మామిడి ఆకుతోరణాలతో సుందరంగ పట్టణాన్ని అలంకరించారు స్వాగతపదములు, జాతీయ పతాకములు పట్టణానికి మరింత శోభనిచ్చాయి.

రొళ్ళలో

తదనంతరం యిదే తాలూకాకు చెందిన రొళ్ళ గ్రామంలో ముఖ్యమంత్రి నూతనముగ నిర్మించిన ప్రాథమిక ఆరోగ్య కేంద్రమునకు ప్రవేశోత్సవం జరిపారు. జిల్లా పరిషదున్నతపాఠశాలకు ప్రారంభోత్సవం చేశారు సదర్శనమును సందర్శించి మేలురకం పశువులకు వాని యజమానులకు బహుమతులు పంచిపెటారు

ప్రాథమికఆరోగ్యకేంద్రప్రవేశోత్సవ సభకు మడకశిర తాలూకాకు చెందిన నీలకంఠాపురం శాసనసభ్యులు, రాజ్యసభ సభ్యులు శ్రీ యస్. శ్రీ రామరెడ్డి అధ్యక్షత వహించారు.

సమితి అధ్యక్షుడు శ్రీ పి.శాంతాచారి స్వాగతం చెప్పారు. తాలూకాలోని గ్రామాలకు విద్యుచ్ఛక్తిని సరఫరా చేయించాలని, బావులు త్రవ్వకోవానికి సన్నకారు రైతులకు సబ్సిడీ, గ్రాంటు మంజూరు చేయాలని వినతి పత్రాలలో ముఖ్యమంత్రిని అర్థించారు.

ఇతోధిక సహాయం చేయగలమని, విద్యుచ్ఛక్తి సరఫరా తృతీయ ప్రణాళికలో ఈ యేడు 100 గ్రామాలకు చేర్చబోయామని రాష్ట్రంలోని 2,800 గ్రామాలకు విద్యుచ్ఛక్తి యివ్వ తలపెట్టున్నది. కాన ఓపిక పట్టాలని ముఖ్యమంత్రి వినతిపత్రాలకు సమాధానమిస్తూ అన్నారు.

పశు ప్రదర్శనలో యెన్నికైన శ్రేష్ఠజాతి పశువులయజమానులకు బహుమతులను జిల్లా పరిషదుపాధ్యక్షులు శ్రీ యల్. చిన్నపరెడ్డి పంచిపెట్టారు.

సమితి ఉపాధ్యక్షులు శ్రీ మిరియప్ప వందన సమర్పణానంతరం జాతీయగీతాలాపనానంతరం కార్యక్రమం ముగిసింది పర్యటనను ముగించుకొని మడకశిర హిందూపురం పెనుకొండ మార్గంలో ముఖ్యమంత్రి అనంతపురం బయలుదేరి వెళ్ళారు. జిల్లాఅధికారులు పార్లమెంటు సభ్యులు. శాసనసభ్యులు ముఖ్యమంత్రి వెంట పర్యటించారు

విదేశాలలో సేవచేయటానికిగాను భారతీయ నిపుణులు

జాబితా తయారీ

న్యూఢిల్లీ, అక్టోబర్ 24

వైద్యరంగంలోనూ, ఇంజనీరింగ్ రంగంలోనూ అనుభవం అర్హతలుగల నిపుణులైన భారతీయుల పేర్లతో ఒక జాబితా తయారుచేయాలని భారత ప్రభుత్వం నిశ్చయించింది ఆసియా, ఆఫ్రికాదేశాలు పలైనా యిటువంటి నిపుణుల సహాయాన్ని అభ్యర్థించినట్లయితే వీరిని వెంటనే ఆయాదేశాలకు పంపగలగటానికి యీ జాబితా తయారుచేయాలని భారత ప్రభుత్వం నిర్ణయించింది

అవిధంగా విదేశాలకు పంపాలని కోరేవారు తమ పేర్లను దేశీయాంగమంత్రిత్వ శాఖలో నమోదు చేసుకోవచ్చు. అయితే వారికి ఫిజీషియన్ గాగానీ సర్జన్ గాగానీ చెవి, ముక్కు, దంతవైద్య నిపుణుడుగాగానీ, టి బి నిపుణుడుగాగానీ నేత్ర వైద్యనిపుణుడుగాగానీ మత్తు మందు నిపుణుడుగాగానీ, ఎసెస్టెంటుగాగానీ సివిల్, మెకానికల్, ఎలక్ట్రికల్, టెలికమ్యూనికేషన్, మైనింగ్ ఇంజనీర్ వర్క్‌షాపుగాగానీ, కనీసం 5 యేళ్ళు అనుభవం వుండాలి

దేశీయాంగ మంత్రిత్వశాఖలో విదేశాలకు నిపుణులను పంపే విభాగంనుంచి దరఖాస్తు ఫారాలను పొందవచ్చును.

జమిస్తాన్‌పూర్‌లో ప్రభుత్వ హైస్కూల్ మార్చకూడదు

పరిసరప్రాంత ప్రజల అభ్యర్థన

హైదరాబాదు, అక్టోబర్ 24

(ఎ ఎస్. ఎస్.)

జమిస్తాన్‌పూర్‌లోని ప్రభుత్వ హైస్కూలు భవనం ఖరీదుచేయాలని ఈ స్కూలును మరియే యితర ప్రాంతానికి మార్చకూడదని ముషీరాబాద్, అజమాబాద్ బోలక్‌పూర్, రామ్‌నగర్, జవహర్ నగర్ చిక్కడపల్లి తదితర ప్రాంతాల ప్రజలు విద్యాశాఖమంత్రికి విద్యాశాఖ డైరెక్టరుకు విజ్ఞాపనపత్రం సమర్పించారు.

పారిశ్రామిక, కార్మిక పేటలకు చెందిన పిల్లలు, యితర విద్యార్థులు, ... అత్యంతోపయోగకరంగా యీ ప్రాంతంలో వున్నది ఈ హైస్కూలు ... విజ్ఞాపన పత్రంలో పేర్కొనబడివుంది ఈ హైస్కూలుకు మరొక ప్రాంతానికి మార్చటానికి అనుకూలంగా సమీపంలో మరొక భవనం లేదు ఈ పాఠశాలను మరొక ప్రాంతానికి మార్చితే యిక్కడివుండే ఉపాధ్యాయులు విద్యార్థులు చాలా దూరం వెళ్ళవలసివస్తుంది

పేరెంట్సు అసోసియేషన్ అధ్యక్షుడు శ్రీ వల్లభ్ పాల్ పైన చెప్పిన విధంగా అభ్యర్థించారు

నిస్వార్థ బుద్ధితో నిజాయితీతో పనిచేయాలి

సాంఘిక సంక్షేమ కార్యకర్తల సభలో శ్రీ బ్రహ్మానందరెడ్డి ఉద్ఘాటన

(ఆంధ్రభూమి ప్రతినిధి)

గుంటూరు, అక్టోబర్ 24

సంఘ సంక్షేమం అనేది ప్రజాస్వామ్య యుగంలో-అందులోనూ వెనుకబడిన మన దేశంలో-చాలా ప్రాధాన్యం వహిస్తున్నది. ప్రభుత్వం ఈ సంక్షేమసాధనకై ఎన్నో కోట్లు వెచ్చిస్తున్నా, ఈ కార్యక్రమాల్లో పనిచేస్తున్న వ్యక్తులు నీతి నిజాయితీలతో నిస్వార్థ బుద్ధితో పనిచేయాలని అప్పుడుగాని సత్ఫలితాలు రావని ఆర్థికమంత్రి శ్రీ కాసు బ్రహ్మానందరెడ్డి అన్నారు.

గుంటూరుజిల్లా సంఘ సంక్షేమ కార్యకర్తల మహాసభలో మాటాడుచూ ఆర్థిక మంత్రి పైరీతిగా అన్నారు ... కమిటీ హైస్కూలు ఆవరణలో జరిగిన ఈ మహాసభకు జిల్లా కలెక్టరు శ్రీ వి శ్రీనివాసాచారి అధ్యక్షత వహించారు.

సంఘ కార్యదర్శి శ్రీ కోటేశ్వర్రావు స్వాగతం పలికారు — సభాధ్యక్షులు ప్రసంగిస్తూ, సంఘం చేస్తున్న కార్యకలాపాలను ప్రశంసించారు. పౌరులందరు ఈ సంఘానికి తగినరీతిగా సహకరించి, సాంఘిక సేవా కార్యక్రమాల ఫలితాలను ప్రజలు యెక్కువ మంది అనుభవించేటట్లు చూడాలని అన్నారు.

ఆర్థికమంత్రి ప్రసంగిస్తూ, ఎవరి కొరకై ఈ సంక్షేమ కార్యక్రమాలు ఉద్దేశింపబడినవో, వారికి గనుక దీని ఫలితాలు అందక పోయినట్లయితే ఈ కార్యక్రమాలు వ్యర్థాలే, అంతేగాక ... అవుతుందని నేను సేవ అనేది ఏదో కాసేపు చేసేవనిగాదని రోజుల్లో ... పరిశీలిస్తే కార్యక్రమములు నిర్వర్తించిన సాంఘిక సేవకులు ... లోపించారని ఈ దుస్థితి పోవాలని అన్నారు.

గుంటూరు జిల్లాలోని సాంఘిక సేవా సంఘాల కార్యకలాపాలను తెలియజేసే ఒక పోస్టర్‌ను శ్రీ పి. అదినారాయణ సాంఘిక విద్యాశాఖాధికారి ఆవిష్కరించారు

శ్రీ వెల్లూర్ల ప్రజ్ఞాచార్యులు గారు కావూటి సంఘాన్ని ఆశీర్వదించారు

శ్రీ కోట్ల వెంకటేశ్వర్లు సంఘం తరఫున వందన సమర్పణ గావించారు

దక్షిణ ఆఫ్రికా వర్ణ విచక్షణా విధానం ప్రమాద హేతువు

స్టాన్‌ఫోర్డ్, కాలిఫోర్నియా, అక్టోబర్ 24 (ఎ. పి.)

దక్షిణ ఆఫ్రికాదేశపు వర్ణవిచక్షణా విధానమును విషాదకర పరిస్థితికి దారితీయవచ్చును అది కమ్యూనిస్టు పవనాన్ని ఆహ్వానించటమేనని ఇక్కడ అమెరికా ప్రభుత్వ అధికారి ఒకరు చెప్పారు

వర్ణవిచక్షణ మానవుల గౌరవస్థాయిని దిగజారడమేగాక తీవ్ర శక్తి కారకులను యితరుల దోష్యమును ప్రోత్సహిస్తుందని, ఆఫ్రికా వ్యవహారముల డిప్యూటీ అసిస్టెంటు సెక్రటరి శ్రీ జె వైన్ ఫెడరిక్స్ స్టాన్‌ఫోర్డ్ విశ్వవిద్యాలయంలోని విదేశాంగ విధాన ... తయారుచేసిన ... ఉపన్యా ... తెలిపారు

"... అమెరికా మధ్య ... ధంగా ... మత విచక్షణ దక్షిణ ... దారితీయు ... అంతేకాదు ... ఆహ్వానం" అని శ్రీ ... రు.

ఆయన ఉపన్యాసం కొనసాగిస్తూ యింకా యిలా అన్నారు

దక్షిణ ఆఫ్రికా లోని ప్రజలకు స్వయం నిర్ణయాధికారం యివ్వాలని అమెరికా సర్వవిధాల ప్రోత్సహించటానికి ప్రతి అవకాశాన్ని వినియోగించుకుంటూందని ఆయన చెప్పారు

ఆఫ్రికాలో ప్రమాదానికి కారణం కాగల స్థావరాలను గురించి ప్రస్తావిస్తూ తీరికగా కూర్చుని సంభాషణలు జరపటానికి వ్యవధిచాలదని ఆయన అన్నారు. అన్ని పార్టీలు ప్రస్తుతం కూడా క్రమముగా అంగీకార యోగ్యమైన పరిష్కార మార్గమును రూపొందించాలని ఆయన చెప్పారు.

ఆఫ్రికాలోని పోర్చుగీసు ప్రాంతాలు తమ స్థాయిని నిలుపుకోవాలని చేసే కృషిలో, పరిస్థితులు అతిక్రమంగా పరిశ్రమిస్తున్నవని శ్రీ ఫెడరిక్స్ వక్కాణించారు. ఇటీవల ఐక్యరాజ్య సమితిలో పోర్చుగల్ కి ఇతర స్వతంత్ర ఆఫ్రికన్ జాతులకు మధ్య జరిగిన సంభాషణలు ప్రోత్సాహజనకమైన మొదటిమెట్లు పోర్చుగీస్ ఆఫ్రికా సమస్యాపరిష్కారానికి మార్గాలు ప్రారంభం కావచ్చును.

ఆఫ్రికా సమైక్యతా ఉద్యమాన్ని శ్రీ ఫెడరిక్స్ అభినందించారు. ఆఫ్రికన్ సహకారానికి అది మహోన్నత భావాన్ని స్పష్టించే శాస్త్రీయ దృక్పథం అని ఆయన చెప్పారు.

హనుమకొండ ఆర్ట్సు సైన్సు కాలేజీలో ప్లానింగ్ ఫోరం

(ఆంధ్రభూమి విలేకరి)

వరంగల్, అక్టోబర్ 24

దేశాన్ని అనేకంగా అభివృద్ధి చేయడానికి ప్రణాళికలు అత్యంత ప్రయోజనకారి కాగలవని వరంగల్ జిల్లాపరిషత్తు అధ్యక్షులు శ్రీ పి ధర్మారెడ్డి ఈ నెల 22న హనమకొండలోని ఆర్ట్సు సైన్సు కాలేజీలో ప్లానింగ్ ఫోరంను ప్రారంభిస్తూ అన్నారు

భారత దేశంలో రెండు పంచవర్ష ప్రణాళికలు పూర్తి అయ్యాయని మూడవ ప్రణాళిక పూర్తి కావస్తున్నదని మొదటి రెండు పంచవర్ష ప్రణాళికల కాలంలో ఆశించినంత అభివృద్ధిని సాధించడం జరిగిందని ఆయన చెప్పారు

ప్రణాళికా సంఘం తయారుచేస్తున్న నాలుగవ పంచవర్ష ప్రణాళికలో వ్యవసాయానికి ఎక్కువ ప్రాముఖ్యమివ్వడం జరిగిందని శ్రీ ధర్మారెడ్డి తెలియజేశారు. శ్రీ పి. ధర్మారెడ్డి ప్రణాళికల ప్రాముఖ్యాలను వివరించి ప్రణాళికలను అమలు పరచడానికై జరిగే కృషికి దోహదం చేయవలసిందని విద్యార్థులను ఉద్బోధించారు. కాలేజీ ప్రిన్సిపాల్ మేజర్ ఎస్. యం. అహ్మదుద్దీన్ ప్లానింగ్ ఫోరం ప్రారంభ సభకు అధ్యక్షత వహించారు కుమారి జి. ఆశాలత శ్రీ ఎస్ కృష్ణమూర్తి అత్యవసర పరిస్థితులలో మహిళల పాత్ర, ... కార్పొరేషను అన్న అంశాలపై విడివిడిగా పత్రాలను సమర్పించారు.

తుంగభద్రా ప్రాజెక్టు ప్రాంతంలో సాంద్ర వ్యవసాయ పథకము

ఎమ్మిగనూరు, అక్టోబరు 24

అక్టోబరు 20వ తేదీ సాంద్రవ్యవసాయ పథక ప్రచారదినం ఎమ్మిగనూరు పంచాయితీ సమితి ప్రాంతములో జరుపబడినది కర్నూలుజిల్లాతుంగభద్రా ప్రాజెక్టు ప్రాంతంలో దాదాపు 12,000 ఎకరములలో వరి పండించు రైతులు యీ పథకములో పాల్గొంటున్నారు. 8000 టన్నుల వరి అధికోత్పత్తి జరుగగలదని అంచనా తుంగభద్రా ప్రాజెక్టు ప్రాంతంలో యీ పథకము నిర్వహిస్తున్న వ్యవసాయ విస్తరణోద్యోగులు, రైతులు, సాంద్రవ్యవసాయ ప్రాంతంలోని పైర్లను ప్రత్యక్ష ప్రదర్శనం చేసి, ఈ పథకం క్రింద సాగవుతున్న పురోభివృద్ధిని తిలకించారు వ్యవసాయ శాఖ జిల్లా అసిస్టెంట్ అఫీసరు శ్రీ జి. నర్సింహాచార్యులు. విస్తరణ కార్యకర్తలకు ప్రచార సాధనాల వినియోగాన్ని గురించి కొన్ని సూచనలను ఇచ్చారు. ఈ సందర్భములో పార్కి గ్రామములో బహిరంగ సభ సినిమా ప్రదర్శనము ఏర్పాటుచేయబడినది వరి పైర్లను యితోధికముగా పండించు విధానాలు ... ప్రదర్శన ... వివరించడమైనది

ఎమ్మి ... సమితి అధ్యక్షులు ... హనుమంతరెడ్డి ... జిల్లా వ్యవసాయ ... శ్రీ యస్. కె. రజాక్, ... విస్తరణాధికారి శ్రీ రామలింగం, పశుసంరక్షణాధికారి శ్రీ నిమహానంద రెడ్డి, ఎమ్మిగనూరు బ్లాకు డెవలప్‌మెంటు అఫీసరు శ్రీ కె. నరసింగరావు ఆదోని బ్లాకుడెవలప్‌మెంటు అఫీసరు శ్రీ పి బాలసుబ్రహ్మణ్యంగార్లు ఈ కార్యక్రమములో పాల్గొన్నారు.

వరంగల్ ఇంజనీరింగ్ కాలేజి విద్యార్థి సంఘ ప్రారంభోత్సవం

(ఆంధ్రభూమి విలేకరి)

వరంగల్ అక్టోబర్ 24

వరంగల్‌లోని, ప్రాంతీయఇంజనీరింగ్ కాలేజి అభివృద్ధికి, కాలేజి భవన నిర్మాణానికి యునెస్కో, కేంద్రం రు. 8 కోట్ల మొత్తాన్ని మంజూరు చేసాయని రాష్ట్ర ఆర్థిక మంత్రి శ్రీ కాసు బ్రహ్మానంద రెడ్డి ఈ నెల 22న, ప్రాంతీయ ఇంజనీరింగ్ కాలేజి విద్యార్థిసంఘ ప్రారంభోత్సవ సభకు అధ్యక్షత వహిస్తూ తెలియజేసారు

ఇంజనీరింగ్ విద్య పాఠ్యక్రమంలో ... హ్యుమానిటీస్ లాంటి పాఠ్యాంశాలను కూడ చేర్చాలన్నారు దేశాన్ని అభివృద్ధి చేయడానికి కళాశాలలు ఎంతో అవసరమున్నాయన్న అభిప్రాయాన్ని వ్యక్తం చేసారాయన.

పార్లమెంటు సభ్యుడు శ్రీ కె. వి. రఘునందనరెడ్డి విద్యార్థి సంఘాన్ని ప్రారంభిస్తూ క్రమశిక్షణ అలవరుచుకోవలసిందని విద్యార్థులకు విజ్ఞప్తిచేసారు.

విద్యారంగంలో దేశాన్ని అభివృద్ధి చేయడానికై విద్యార్థులు కృషిచేయాలన్నారాయన.

సభ ప్రారంభంలో విద్యార్థి సంఘ అధ్యక్షులు శ్రీ ఎస్. భవానీప్రసాద్ సభికులకు స్వాగతం చెప్పారు కార్యదర్శి శ్రీ బి వి అనంతరావు సంఘనివేదికను చదివారు ఇంజనీరింగ్ కాలేజి ప్రిన్సిపాల్ డాక్టర్ పాలయ్య సంస్థ సాధించిన ప్రగతిని వివరించారు శ్రీ ఫణీంద్రరావు వందన సమర్పణ చేసారు.

నన్నయకు పూర్వం తెలుగుభాష

తెలుగు సారస్వత సమితిలో శ్రీ వెంకటావధాని ప్రసంగం

హైదరాబాద్ అక్టోబర్ 24

ఉస్మానియా ఆర్ట్సు కళాశాల తెలుగు సారస్వత సమితి ఆధ్వర్యంలో జరుగుతున్న పరిశోధకోపన్యాసములలో రెండవ ఉపన్యాసం ఈ నెల 21వ తేదీన ఆర్ట్సు కళాశాలలో జరిగింది డాక్టర్ దివాకర్ల వెంకటావధానిగారు తమ పరిశోధక వ్యాసమైన "ప్రాఙ్నన్నయ యుగము-నన్నయ భారతము" పై ప్రసంగించారు సమితి కార్యదర్శులు ఎస్ వి రామారావు సభకు స్వాగతం చెబుతూ "కేవలం ప్రారంభోత్సవం, వార్షికోత్సవాలతో నే సమితి కార్యక్రమం నిలిచిపోకుండా సాహిత్యాభిరుచులైన విద్యార్థులకు ప్రయోజనకరమైన ఉపన్యాసాలను ఏర్పాటు చేయాలన్న సంకల్పంతో నే ఉస్మానియా విశ్వవిద్యాలయంలో తెలుగు శాఖలో పరిశోధనసలిపి డాక్టరేట్ పట్టంపొందిన వారిని ఆహ్వానించడం జరుగుతున్నది" అని వివరించారు శ్రీ దివాకర్ల వెంకటావధాని గారు తమ పరిశోధక వ్యాసంపై మాటాడుతూ నన్నయకు పూర్వం తెలుగుభాష స్థితిగతులను వివరించారు. నన్నయ (ఆంధ్ర భారత రచనకు పూర్వం) ఉన్న నాటి పరిస్థితులను పేర్కొని, అంతకుముందు అసవ్యస్తముగా తెలుగు భాషను వాగనుశాసనుడు సంస్కరించిన తీరు తెన్నులనూ ఆదికవి కవిత్వ తత్త్వమునూ వివరించారు.

కృతజ్ఞతలతో సమావేశం ముగిసింది.

సైఫాబాద్ సైన్స్ కాలేజి విద్యార్థి సంఘ ప్రారంభోత్సవం

హైదరాబాదు, అక్టోబర్ 23

(ఎ. యన్. ఎస్.)

సైన్సు విద్యార్థులను పరిశోధనానికి అభివృద్ధి చేసేదానిని యూనివర్సిటీ సైన్సు కళాశాల ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ యం వి. సుబ్బారావు అభ్యర్థించారు సైన్సు గ్రాడ్యుయేట్లకు భారతదేశంలో మంచి ఉద్యోగావకాశాలు చాలా వున్నాయని ఆయన అన్నారు.

సైఫాబాద్ సైన్సు కళాశాల విద్యార్థి సంఘాన్ని ఆయన నేడు ప్రారంభించారు.

చదువులో మంచి శ్రద్ధవహించకుని, ఆనర్స్ గ్రాడ్యుయేట్ స్థాయిలో సంపాదించిన విజ్ఞానమే పూర్తి శాస్త్రవేత్తలు కావటానికి ఉపయోగపడుతుందని, కింది తరగతులలో అశ్రద్ధ వహించటంవల్ల పోస్టు గ్రాడ్యుయేట్ చదువులలో యిబ్బంది పడవలసి వస్తుందని శ్రీ సుబ్బారావు చెప్పారు.

సర్ సి వి రామన్, రామానుజంలను ఉదహరిస్తూ సైన్సు కళాశాలలలోను ఇంజనీరింగ్ కళాశాలలలోను ప్రవేశం లభించనంత మాత్రాన విద్యార్థులు నిరుత్సాహపడ కూడదని, వారు చదువును కొనసాగించాలని ఆయన అన్నారు.

కళాశాల ప్రిన్సిపాల్ శ్రీ మహమ్మద్ అబ్దుల్ సలాం సభికులకు స్వాగతం చెప్పారు జాతీయ సమైక్యతా ప్రమాణాన్ని ఆయన చదవగా, విద్యార్థులు దానిని తిరిగి ఉచ్చరించారు.

విద్యార్థిసంఘ అధ్యక్షులు జైరామ్ సింగ్, సంఘనివేదికను చదివారు కార్యదర్శి శ్రీ సూర్యప్రకాశరావు వందన సమర్పణ చేశారు.

మంత్రి పర్యటన

ధర్మాదాయ శాఖా మంత్రి శ్రీమతి టి ఎన్ సదాలక్ష్మి అక్టోబరు 26వ తేదీన హైదరాబాదునుంచి పామర్రు కోటకు బయలుదేరుతారు మర్నాడు శాకినాక వెళ్లి స్థానిక దేవాలయాలను సందర్శిస్తారు బాలికల పాలిటెక్నిక్ విద్యార్థినుల సభను ప్రారంభిస్తారు 28వ తేదీన గుంటుపల్లిలో జరిగే హరిజనులు, హరిజన క్రైస్తవుల మహాసభకు ప్రారంభోత్సవం చేస్తారు. 27న రాజధానికి చేరుకుంటారు.

ఆమె తిరిగి అక్టోబరు 30న విజయవాడు వెళ్తారు. స్థానిక దేవాలయాలను సందర్శించి అదేరోజు రాత్రి నగరానికి తిరిగి వస్తారు.

ఫైన్ ఆర్ట్స్ కాలేజిలో 'జాతీయసమైక్యతాదినం'

హైదరాబాద్ అక్టోబర్ 24

హైదరాబాదులోని లలిత కళల, శిల్పశాస్త్ర కళాశాలలో అక్టోబర్ 20వ తేదీన "సమైక్యతా దినం" జరిపారు. 4వ తరగతి ఉద్యోగులతో సహా కళాశాల సిబ్బంది విద్యార్థులు ప్రతిజ్ఞ స్వీకరించారు. ప్రస్తుత అత్యవసర పరిస్థితి దృష్ట్యా జాతీయ సమైక్యతకు అత్యంత ప్రాముఖ్యత వుందని ఈ సందర్భంలో ప్రసంగిస్తూ ప్రిన్సిపాల్ అన్నారు.

వక్ఫ్‌బోర్డుకు కొత్త కార్యదర్శి

హైదరాబాద్, అక్టోబర్ ...

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం వక్ఫ్‌బోర్డును సంప్రదించి నాగార్జున సాగర ప్రాజెక్టు డిప్యూటీ కలెక్టరు శ్రీ అబ్దుల్ వాహిద్‌ను ఆంధ్రప్రదేశ్ వక్ఫ్‌బోర్డుకు కార్యదర్శిగా శ్రీ మహమ్మద్ ఉస్మాన్ స్థానే డిప్యూటేషను మీద నియమించింది ఈ నియామకం రెండు సంవత్సరాల పాటు అమల్లోవుంటుంది.

నిడుబ్రోలులో కుంభ వృష్టి

(ఆంధ్రభూమి విలేకరి)

నిడుబ్రోలు, అక్టోబర్ 24

గత మూడు దినాల నుండి కుంభవృష్టిగా వర్షాలు కురుస్తున్నందువల్ల పొన్నూరు, నిడుబ్రోలు పట్నాలలో వ్యాపారం స్తంభించి పోయింది. కాఫీ హోటళ్ళు మూసివేశారు. గడచిన 24 గంటలలో 8 అంగుళములు వర్షం కురిసింది. తుంగభద్ర, కొల్లిమర్ల, మురుగు కాలవలకు వరద వచ్చింది. పల్లపు ప్రాంతాలన్నీ జలమయమైనవి ఈ తుఫాను వల్ల అక్కడక్కడ పైరు దెబ్బతిన వచ్చునని కుంటున్నారు. ఇళ్ళుకూడ ... అధికంగా వుంది కూలి, తపాలా తీగెలు తెగిపోయినవి.

వెంకటాచలం - మనుబోలు జంట రైలు మార్గం

గూడ్సు రైళ్ల రాకపోకలు ప్రారంభం

(ఆంధ్రభూమి విలేకరి)

గూడూరు, అక్టోబర్ 24

దక్షిణరైల్వేలోని గూడూరు సమీపంలో వెంకటాచలం-మనుబోలు రైల్వే స్టేషనుల మధ్య కొత్తగా నిర్మించిన రెండవ రైలుమార్గానికి విజయవాడ డివిజన్‌కు చెందిన డివిజనల్ సిగ్నల్, టెలికమ్యూనికేషన్ల ఇంజనీర్ శ్రీ ఎస్. ఎస్. జోషీ ఈనెల 19వ ప్రారంభోత్సవం చేసారు. కొత్తగా నిర్మించిన ఈ రైలు మార్గం గూడూరు-విజయవాడ సెక్షన్‌లో అమలు జరుపుతున్న జంట రైలుమార్గం పథకంలో చేరివున్న ఈ పథకం క్రింద మనుబోలు తలనుంచి స్టేషన్ల మధ్య (29 మైళ్ళు) 249 లక్షల రూపాయల అంచనా ఖర్చుతో జంట రైలుమార్గం నిర్మిస్తున్నారు. కొత్తగా నిర్మాణమైన ఈ రైలు మార్గాన్ని ఇప్పుడు గూడ్సు రైళ్ళ రాకపోకలకు వదిలారు. రైల్వే భద్రతాశాఖ అదనపు కమీషనర్ తనిఖీ చేసిన తర్వాత దీనిని ప్యాసింజరు, ఎక్స్‌ప్రెస్ రైళ్ళ రాకపోకలకు వదులుతారు.

కొత్త రైలుమార్గం ప్రారంభోత్సవం సందర్భంలో వెంకటాచలం స్టేషన్ వద్ద సభ జరిగింది. అసిస్టెంట్ ఇంజనీర్ శ్రీ ఆర్. నారాయణన్ సభికులకు స్వాగతం చెప్పారు, ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ శ్రీ పి. కె. శ్రీనివాసన్ జంట రైలుమార్గం నిర్మాణంవల్ల కలిగే ప్రయోజనాలను వివరించారు.

శ్రీ ఎస్. యస్ జోషి రిబ్బన్‌ను కత్తిరించిన తర్వాత 1712 గూడ్సు రైలు కొత్తగా నిర్మించిన రెండవ రైలుమార్గం మీదుగా వెళ్ళింది

శ్రీ ఎస్. ఎస్ జోషి విలేఖరులతో మాట్లాడుతూ గూడూరు - విజయవాడ సెక్షన్ మధ్య జంట రైలుమార్గం నిర్మించడం దాదాపు పూర్తి అయినట్లేనని, పెన్నానది బ్రిడ్జి వద్దమిగిలిపోయిన రెండవ రైలు మార్గం నిర్మాణానికి సంబంధించిన పని మూడు నెలలలోగా పూర్తి అవుతుందని చెప్పారు

ఆ మైలు మేర జంట రైలుమార్గం నిర్మించటానికి సుమారు రూ. 8 లక్షలు ఖర్చు అవుతుందని శ్రీ పి. కె. శ్రీనివాసన్ విలేఖరులకు తెలిపారు.

హైదర్‌బస్తీ రామాలయంలో దేవీ నవరాత్రోత్సవాలు

సికిందరాబాద్, అక్టోబర్ 24

హైదర్‌బస్తీ సత్యనారాయణపురం శ్రీ రామాలయంలో (అలంకార్ టాకీస్ దగ్గర) ఈనెల 25, 26 తేదీలలో దేవీ శరన్నవరాత్రోత్సవాలు జరుగుతాయి. ఈ రెండు రోజులు ఉదయం సాయంత్రం పూజ, పారాయణ, సహస్రనామార్చనాదులు జరుప నిర్వహింపబడుతాయి.

ఈ సందర్భంలో మొదటి రోజు సాయంత్రం 6 గంటలనుండి 7 గంటల వరకు శ్రీ శివ సుబ్బారావు ఉపన్యాసము, తర్వాత వరుసగా శ్రీమతి మునర్ల భానుమతీదేవి. ఎస్. ఆర్. లక్ష్మీదేవి ఎస్. ఆర్. లక్ష్మీగార్ల సంగీత కచేరీలు మర్నాడు సాయంత్రం శ్రీ ... ప్రసంగం తర్వాత వరుసగా కుమారి జొన్నలగడ్డ శారదాదేవి శ్రీ ... సుబ్రహ్మణ్యంగార్ల సంగీత కచేరీలు జరుగుతాయి.

దగ్గును అశ్రద్ధ చేయవద్దు

ఆధారపడదగింది

బి.ఐ. కాఫ్ సిరప్

- దగ్గును మాన్పుతుంది.
- గుండె నాళాల్లో కఫమును సడలిస్తుంది.
- శ్వాసను సులభపరుస్తుంది.
- ఈ మందు ఇతర వ్యాధులకు దారి తీయదు.

అనుమానరహితంగా సత్వర నివారిణి

బెంగాల్ ఇమ్యూనిటీవారి వస్తువు

హిట్లర్‌ను తలదన్నిన దక్షిణాఫ్రికా ప్రభుత్వ దుష్కృత్యాలు

సమితి ధర్మకర్తృత్వ సంఘంలో అల్జీరియా, గినీ నిశిత విమర్శ

ఐక్యరాజ్యసమితి, అక్టోబర్ 24 (ఎ.పి.)

కోట్లాది ఆఫ్రికనను అణచివేసి దారిద్ర్యానికి చిత్రహింసలకు గురిచేస్తున్న దక్షిణాఫ్రికా నాజీ హిట్లర్ విధానాలను అనుసరిస్తున్నదని అల్జీరియా గినీ దేశాలు నిశితంగా విమర్శించాయి.

దక్షిణాఫ్రికా ఆఫ్రికన్లపై అమెరికా నుండి లభించిన ఆయుధాలను ఉపయోగించే పక్షంలో "ఆ నేరంలో అమెరికాయే భరించవలసి ఉంటుం"దని, అందుచేత ఆయుధ సరఫరా నిలిపి వేయవలసిందని ఘనా కోరినది.

నానాజాతి సమితి ద్వారా లభించిన అధికారాన్ని పురస్కరించుకొని దక్షిణాఫ్రికా పరిపాలిస్తున్న నైఋతి ఆఫ్రికా భవిష్యత్తుపై సమితి ధర్మకర్తృత్వసంఘం చర్చ సందర్భంలో వారు పైవిధంగా అన్నారు.

1963 సంవత్సరాంతానికల్లా దక్షిణాఫ్రికాకు ఆయుధాల సరఫరా తమ దేశం పూర్తిగా నిలిపి వేస్తుందని అమెరికా ప్రతినిధి పేర్కొన్నారు. ప్రస్తుతమైనా విదేశ దాడులనుండి రక్షణకు పనికివచ్చే ఆయుధాలను మాత్రమే సరఫరా చేస్తున్నామని ఆయనఅన్నారు.

ప్రతి సంవత్సరం సమితి ధర్మకర్తృత్వ సంఘానికి నైఋతి ఆఫ్రికా తరఫున స్వాతంత్ర్యానికై అభ్యర్థించే నిమిత్తం హాజరౌతుండే రెవరెండ్ స్కాట్ అనే ఆంగ్లికన్ బిషప్ రైఫిళ్ళమీద యుద్ధ నౌకలు జెట్ విమానాల వరకు వివిధ రకాల ఆయుధాలను అమెరికా బ్రిటన్ ఫ్రాన్స్ బెల్జియం సరఫరా చేస్తున్నాయని అన్నారు. వీటివల్ల స్వాతంత్ర్య [illegible] నైఋతి ఆఫ్రికా ప్రజలు తిరుగుబాటుకు యత్నిస్తే హత్యాకాండకు అది పరిణమించగలదని ఆయన అన్నారు.

రస్క్‌తో బెన్ బెల్లా దూత యూసెఫ్ సంప్రదింపులు

వాషింగ్టన్, అక్టోబర్ 24

అల్జీరియా ప్రెసిడెంటు బెన్ బెల్లా ప్రత్యేక దూత యూసెఫ్ నిన్న అమెరికా విదేశాంగ మంత్రి డీన్ రస్క్‌తో 70 నిమిషాల సేపు సంప్రదింపులు జరిపారు.

అల్జీరియా, మొరాకోల సరిహద్దు వివాదాన్ని గురించి ఆయన రస్క్‌కు వివరించారని కూడా తెలుస్తున్నది.

విదేశాంగమంత్రుల సమావేశం ఏర్పాటుకు అల్జీరియా నిర్ణయం

అల్జీర్స్ అక్టోబర్ 24

మొరాకోతో సరిహద్దు వివాదాన్ని గురించి చర్చించే నిమిత్తం ఆఫ్రికన్ ఐక్యతా సాధకసంస్థ రాజ్యాల విదేశాంగ మంత్రుల అత్యవసర సమావేశం ఏర్పాటుచేయడానికి అల్జీరియా నిర్ణయించింది.

దక్షిణ రొడీషియా పట్ల బ్రిటన్ అధికారాలు నిర్వచించేందుకు కామన్వెల్త్ స్థాయిలో సంప్రదింపులు జరగాలని సూచన

లండన్ అక్టోబర్ 24

దక్షిణ రొడీషియా వర్ణవివక్షతా విధానంలో మార్పులు తీసుకువచ్చే విషయంలో బ్రిటన్ అధికారాలను స్పష్టంగా నిర్వచించడానికి కామన్వెల్త్ స్థాయిలో సంప్రదింపులు జరపడం అవసరమని లేబర్ పార్టీ నాయకులు నేడు విజ్ఞప్తి చేసారు.

జనగాంలో జాతీయ సమైక్యతా దినోత్సవం

జనగాం, అక్టోబర్ 24

స్థానిక పురపాలకసంఘం యాజమాన్యం క్రింద గాంధీ పార్కులో, ఈ నెల 21 తేదీనాడు జాతీయ సమైక్యతా దినోత్సవం జరిగింది. ఈ సందర్భాన్ని పురస్కరించుకొని పలువురు అధికార అనధికార ప్రముఖులు, ప్రజలు ప్రతిజ్ఞ స్వీకారం చేశారు.

రాజ్యాంగం 17వ సవరణ బిల్లుకు అకాలీదళ్ అసమ్మతి

అమృత్‌సర్, అక్టోబర్ 24 (పి.టి.ఐ.)

అకాలీదళ్ కార్యవర్గం (సంత్ ఫతేసింగ్ వర్గం) యిక్కడ భారతరాజ్యాంగం తరచుగా మార్పులు చేస్తున్నందుకు తమ అసహనాన్ని వెలిబుచ్చారు.

భూముల సేకరణకు సంబంధించిన రాజ్యాంగపు 17వ సవరణ బిల్లునకు అసమ్మతిని తెలుపుతూ యిక్కడ జరిగిన కార్యవర్గ సమావేశంలో తీర్మానించారు.

ఈ సమావేశానికి అకాలీదళ్ ప్రెసిడెంటు శ్రీ సంత్ ఫతేసింగ్ అధ్యక్షత వహించారు. కార్యవర్గ సభ్యులు 21 మందిలో 17 గురు సమావేశానికి హాజరైనారు.

దేశంలోని దృఢకాయులందరికీ నిర్బంధ సైనిక శిక్షణము యిప్పించాలని సరిహద్దు రాష్ట్రాలలోని ప్రజలకు (బ్రిటిషు పరిపాలనా కాలంలోవలె) ఉచితంగా ఆయుధముల లైసెన్సులు యివ్వాలని ప్రభుత్వాన్ని అభ్యర్థిస్తూ మరొక తీర్మానం చేశారు. ఇదిగాక పౌర జనాభా అవసరముల నిమిత్తం ప్రత్యేక ఆయుధ నిర్మాణ కర్మాగారములు నెలకొల్పాలి).

పంజాబీ సుబా నిర్మాణావశ్యకతను పునరుద్ఘాటిస్తూ, ఆ సుబాను నిర్మాణం చేయకపోవటం ప్రజాస్వామిక సిద్ధాంతాలను ఉల్లంఘించటమని కార్యవర్గం పేర్కొన్నది.

దొంగను పట్టుకోడానికి నడుస్తున్న రైలునుండి దూకిన కానిస్టేబుల్

పోలీసు పతకం బహూకరణ

న్యూఢిల్లీ, అక్టోబర్ 24

అలహాబాద్ జిల్లాకు చెందిన పోలీసు హెడ్ కానిస్టేబుల్ శ్రీ [illegible] కే. పీ. సింగ్‌కు ధైర్యసాహసాల పరిగణనగా పోలీసు పతకాన్ని బహూకరించడానికి రాష్ట్రపతి ఆమోదం లభించింది.

శ్రీ సింగ్ నడుస్తున్న రైలులో నుంచి పారిపోతున్న ఖైదీని పట్టుకోడానికి తన ప్రాణాలను లెక్కచేయకుండా రైలులోంచి దూకి గణనీయమైన ధైర్యసాహసాలు ప్రదర్శించినందుకు ఆ బహుమతి ఇవ్వనున్నారు.

పొదుపు ఉద్యమవ్యాప్తికి పాదయాత్ర

విజయవాడ, అక్టోబర్ 24 (పి.టి.ఐ.)

కృష్ణా జిల్లా పల్లె ప్రాంతాలలో డిపార్టుమెంటు వారు నిర్వహిస్తున్న పాదయాత్రవల్ల జాతీయ పొదుపు ఉద్యమం ఎక్కువ ఉత్సాహాన్ని పుంజుకొని జిల్లా ప్రజానీకం [illegible] జారీచేసిన పత్రికా ప్రకటన వల్ల తెలుస్తోంది.

రాష్ట్ర పొదుపు సలహాసంఘసభ్యులు శ్రీ [illegible] దాస్ నాయకత్వం క్రింద యీ పాదయాత్ర ఈ నెల 18వ తేదీన ప్రారంభమైంది. [illegible] జిల్లా [illegible] ఈ పాదయాత్రలో పాల్గొంటున్నారు.

[illegible] గ్రామాల పొదుపుసంఘాల యొక్క [illegible] వారు అనేక గ్రామాలు పర్యటించారు. ఈ పాదయాత్ర అక్టోబరు 31 నాటికి పూర్తవుతుంది.

అనేకమంది పల్లె ప్రజలు దీనిపట్ల మంచి శ్రద్ధ చూపిస్తున్నారని, నిత్యం గ్రామాలలో [illegible] క్రింద పోస్టాఫీసులలో [illegible] ఖాతాలు తెరిచారని, [illegible] ప్రకటనలో వెల్లడించారు.

విజ్ఞాన [illegible]ధన [illegible]హా [illegible] ఏర్పాటు

న్యూఢిల్లీ, అక్టోబర్ 24 (పి.టి.ఐ.)

విజ్ఞాన శాస్త్రంలోని వివిధ రంగాలలో జరుగుతున్న పరిశోధనలను పరిశీలించి వివిధ సంస్థలకు సభలకు డబ్బు కేటాయించడంలో సలహా ఇవ్వడానికిగాను విజ్ఞాన శాస్త్ర పరిశోధనా మంత్రిత్వశాఖ ఒక సలహా సంఘాన్ని ఏర్పాటు చేసింది.

20 మంది సభ్యులుగల ఈ సలహా సంఘానికి విజ్ఞాన శాస్త్ర పరిశోధనా శాఖ మంత్రి శ్రీ హుమయూన్ కబీర్ అధ్యక్షులుగా ఉంటారు.

ప్లానింగ్ కమిషన్ సభ్యులు శ్రీ పి.సి. మహలానొబిస్, శ్రీ యం.యస్. థక్కర్ అణుశక్తి సంఘం ఛైర్మన్, డాక్టర్ హెచ్.జె. భాభా, యూనివర్సిటీ గ్రాంట్స్ కమిషన్ ఛైర్మన్ డాక్టర్ డి.యస్. కొఠారి, రక్షణ మంత్రి విజ్ఞాన శాస్త్ర సలహాదారు డాక్టర్ సూరి భగవంతం మొదలైన వారు ఈ సంఘంలో ప్రముఖులు. శాస్త్ర, పారిశ్రామిక పరిశోధన మండలి డైరెక్టర్ జనరల్ డాక్టర్ హుసేన్ జహీర్ ఈ సంఘానికి కార్యదర్శి సభ్యులుగా వ్యవహరిస్తారు.

ఆకాశవాణి — శనివారం 26-10-1963

హైదరాబాద్_ఎ

405.4 మీ (740 కిలోసై)

ఉ. 6-30 సుప్రభాతం, కార్యక్రమ వివరణ 6-40 ఆంగ్లములో వార్తలు 6-45 భక్తిరంజని (విజయవాడ నుండి రిలే) 6-55 సూక్తిముక్తావళి 7-00 తెలుగులో వార్తలు 7-15 సంగీత శిక్షణ 7-30 బృందగానం 7-45 దేశభక్తి పాటలు (హిందీ) 8-00 ఆంగ్లంలో వార్తలు 8-15 విజయవాడ వలె 8-30 విజయవాడ వలె 9-00 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి.

మ. 12-30 కార్మికుల కార్యక్రమం 1-00 రేడియో కళాశాల (విజయవాడ నుండి రిలే) 1-30 లలితసంగీతము 1-40 హిందీలో వార్తలు 1-50 తెలుగులో వార్తలు 2-00 హైదరాబాద్ బి వలె 2-10 ఉర్దూలో వార్తలు 2-20 హైదరాబాద్ బి వలె 2-30 ప్రసార సమాప్తి.

3-30 బాలానందం - పిల్లల కార్యక్రమము 4-00 ప్రసార సమాప్తి.

సా. 6-00 స్థానిక ప్రకటనలు 6-05 ప్రాంతీయవార్తలు 6-15 ప్రస్తుతాంశం 6-20 సవాస్ ఉర్దూలో కార్యక్రమం 7-00 తెలుగులో వార్తలు 7-15 ప్రసంగము (హిందీ) 7-25 శ్రోతలకుత్తరాలకు జవాబులు (ఉర్దూ) 7-30 హైదరాబాద్ బి వలె 7-40 చిత్రసీమ 7-45 విజ్ఞాన తరంగిణి 8-00 ప్రసంగం (ఉర్దూ) 8-10 హైదరాబాద్ బి వలె 8-40 విరామ సంగీతం 8-45 [illegible] 9-00 ఆంగ్లములో వార్తలు 9-15 ఉర్దూలో వార్తలు 9-30 అఖిలభారత సంగీత కార్యక్రమం 11-00 ఆంగ్లములో వార్తలు 11-05 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి, జనగణమన.

హైదరాబాద్_బి

కడప

262.1 మీ (1190 కిలోసై)

విశాఖపట్నం

322.6 మీ 930 కిలోసై

హైదరాబాదు నుండి మే[illegible]

[illegible].42 మీ ([illegible] కిలోసై)

ఉ. 6-30 హైదరాబాద్ ఎ వలె 7-45 ప్రసార సమాప్తి.

49.02 మీ (6120 కిలోసై)

ఉ. 8-30 హైదరాబాద్ ఎ వలె 9-00 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి.

42.02 మీ (714 కిలోసై)

మ. 12-30 హైదరాబాద్ ఎ వలె 2-00 వాతావరణ సూచన 2-30 ప్రసారసమాప్తి.

60.12 మీ (4990 కిలోసై)

సా. 6-00 హైదరాబాద్ ఎ వలె 6-20 గ్రామస్థుల కార్యక్రమము 7-00 తెలుగులో వార్తలు 7-15 గ్రామస్థుల కార్యక్రమం 7-30 ప్రసంగము (విజయవాడనుండి రిలే) 7-40 హైదరాబాద్ [illegible] 8-30 [illegible] -25 విరామ [illegible] గాద్ ఎ వలె 11-05 [illegible] ప్రసార సమాప్తి.

విజయవా[డ]

357.1 మీ (840 కిలోసై)

ఉ. 6-30 శుభోదయం 6-35 ప్రసార విశేషాలు 6-40 ఆంగ్లములో వార్తలు 6-45 భక్తిరంజని శ్రీ వెంకటేశ్వర సుప్రభాతం 6-55 సూక్తిముక్తావళి 7-00 తెలుగులో వార్తలు 7-15 సంగీతశిక్షణ 7-30 వాద్యబృందం 8-00 ఆంగ్లములో వార్తలు 8-15 దేశభక్తి గేయాలు 8-30 [illegible] 9-00 ప్రసార సమాప్తి.

మ. 12-30 కార్మికుల కార్యక్రమం (హైదరాబాద్ నుండి రిలే) 1-00 రేడియో కళాశాల 1-30 భారతదేశం - [illegible] 1-40 హిందీలో వార్తలు 1-50 తెలుగులో వార్తలు 2-00 వాతావరణ సూచన, 2-30 ప్రసార సమాప్తి.

సా. 6-00 స్థానిక ప్రకటనలు 6-05 ప్రాంతీయ వార్తలు 6-15 నేటి విశేషం 6-20 గ్రామస్థుల కార్యక్రమము 7-00 తెలుగులో వార్తలు 7-15 గ్రామస్థుల కార్యక్రమం 7-30 [illegible] 7-40 గానసుధ 8-00 [illegible] సంగీతం 8-40 లలిత సంగీతం 9-00 ఆంగ్లంలో వార్తలు 9-25 [illegible] 9-30 అఖిల భారత సంగీత కార్యక్రమం 11-00 ఆంగ్లములో వార్తలు 11-05 వాతావరణ సూచన, ప్రసారసమాప్తి, జనగణమన.

ఆంగ్లో ఇండియన్ పాఠశాలలకు గ్రాంటులు తగ్గించరాదు

పార్లమెంటు సభ్యుడు ఫ్రాంక్ ఆంథోనీ విజ్ఞప్తి

మదరాసు అక్టోబర్ 24

ఆంగ్లో ఇండియన్ పాఠశాలలకు సహాయాన్ని ఏ కారణం వల్ల నైనా తగ్గించడం గాని, నిలుపు చేయడం గాని జరగరాదని, పార్లమెంటు సభ్యుడు శ్రీ ఫ్రాంక్ ఆంథోనీ నిన్న విజ్ఞప్తి చేసారు. ఆంగ్లో ఇండియన్ విద్యాబోర్డు 45వ సమావేశానికి అధ్యక్షత వహిస్తూ అయన పైవిధంగా విజ్ఞప్తి చేసారు.

ఆంగ్లో ఇండియన్ విద్యాబోర్డు కృషి ఫలితంగా దేశంలో 268 పాఠశాలలు విద్యలో ఉన్నత ప్రమాణాలు నెలకొల్పి [illegible]గ్రహింప బడుతూ ఉన్నాయని ఆయన అన్నారు.

విద్యారంగంలో ఇండియా రష్యాల మధ్య సహకారం

మాస్కోలో శ్రీ ప్రేమ్ కిర్పాల్ చర్చలు

మాస్కో, అక్టోబరు 23 (పి.టి.ఐ.)

ఇండియా, రష్యాలలోని విద్యారంగంలో సహకారాన్ని పెంపొందించే విషయంలో భారత ప్రభుత్వ విద్యా మంత్రిత్వశాఖ కార్యదర్శి శ్రీ ప్రేమ్ కిర్పాల్ సోవియట్ విద్యాశాఖ మంత్రి శ్రీ వి. యెల్యూటిన్‌తో నేడు చర్చలు జరిపారు.

భారతదేశంలోని పరిశోధనా కేంద్రాలకు రష్యన్ నిపుణులను పంపించడం భారతదేశ నిపుణులను ఉన్నత విద్యకై రష్యా పంపించడం, ఇండియాలోని విద్యాసంస్థలకు బోధనా పరికరాలను పంపించడం మొదలైన విషయాలుకూడా వీరు చర్చించినట్లు సోవియట్ వార్తా సంస్థ ప్రకటించింది.

అజిత్‌ప్రసాద్ జైన్‌కు అస్వస్థత

పూనాలోని నర్సింగ హోమ్‌లో కోలుకుంటున్నట్లు ప్రకటన

పూనా, అక్టోబర్ 24 (పి.టి.ఐ.)

కడుపునొప్పితో బాధపడుతూ నిన్న రాత్రి ఇక్కడ ఒక నర్సింగ్ హోమ్‌లో చేరిన పార్లమెంటు సభ్యుడు, ఉత్తరప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ ప్రెసిడెంటు శ్రీ అజిత్‌ప్రసాద్ జైన్ నేడు సంతృప్తికరంగా కోలుకుంటున్నట్లు ప్రకటించబడింది.

నేటి మధ్యాహ్నం విమానంలో ఢిల్లీనుండి ఇక్కడకు వచ్చిన శ్రీ అజిత్‌ప్రసాద్ జైన్ కుమారుడు డాక్టర్ కె.పి. జైన్ "నిన్న రాత్రి మా తండ్రిగారు నెత్తురు కక్కుకున్నారు. అందుకని కడుపులో నొప్పిఉన్నది. ఇప్పుడు ఆయన కోలుకుంటున్నారు" అన్నారు. మరికొన్ని రోజులపాటు ఆయన అక్కడ ఉండవలసి ఉంటుందనికూడా ఆయన అన్నారు.

నర్సింగ్ హోమ్ అధినేత డాక్టర్ కె.బి. గాంట్ పి.టి.ఐ. విలేకరితో మాట్లాడుతూ శ్రీ జైన్ "గాస్ట్రిక్ డిస్ పెప్సియా"తో బాధపడుతున్నారని ఇప్పుడు పరిస్థితి సంతృప్తికరంగా ఉన్నదని చెప్పారు. శ్రీ జైన్ నెత్తురు కక్కినప్పటికీ అదురాచెందనవసరం లేదన్నారు.

ప్లానింగ్ కమిషన్ ప్రాజెక్ట్స్ కమిటీ నియోగించిన వ్యవసాయక బృందానికి నాయకత్వం వహించి వ్యవసాయ పనిముట్ల అభివృద్ధికి సంబంధించిన విషయాలు పరిశీలించడానికి శ్రీ జైన్ నిన్న బొంబాయినుండి ఇక్కడకు వచ్చారు. కాని అస్వస్థతవల్ల ఆయన ఆ కార్యక్రమంలో పాల్గొనలేదు.

ఈ బృందంలోని ఇతర సభ్యులు రాష్ట్ర వ్యవసాయ మంత్రి శ్రీ డి.ఎస్. దేశాయ్‌ను కలుసుకుని తదనంతరం [illegible] వ్యవసాయ ఫారాన్ని, పూనాలోని అగ్రికల్చరల్ కాలేజీ వర్కుషాపును సందర్శించారు.

అమెరికానుండి 30 వేల టన్నులధాన్యం హంగరీకి ఎగుమతి

వాషింగ్టన్, అక్టోబర్ 24 (రాయిటర్)

అమెరికా వాణిజ్యశాఖ 1,200,000 బుషెళ్ళ ధాన్యమును హంగరీకి ఎగుమతి చేయటానికి యిక్కడ లైసెన్సులు మంజూరు చేసింది. 30 వేల టన్నుల ధాన్యం 1,929,384 డాలర్ల విలువ యుంటుంది.

రెండు వారాలక్రితం ప్రెసిడెంటు కెన్నెడీ, సోవియెట్ యూనియన్‌కు భారీయెత్తున గోధుమలు విక్రయించటానికి ఆమోదించినపిదప తూర్పు యూరపు దేశాలకు ధాన్యపు ఎగుమతి మంజూరు చేసిన మొదటి ఎగుమతి లైసెన్సు యిదే. హంగరీ [illegible] ఆహారధాన్యమును విదేశ నౌకలలో ఎగుమతి చేస్తారు.

ఎన్.జి.ఓ.ల భవన నిర్మాణానికి మూడు వేలు మంజూరు

మహబూబ్‌నగర్ అక్టోబర్ 24

మహబూబ్‌నగర్‌లో ఎన్.జి.ఓ.ల భవన నిర్మాణానికి [illegible] జిల్లా కలెక్టరు రు. 3000 లు మంజూరు చేశారు.

ఉపాధ్యాయుల సంఘం దినాన్ని పురస్కరించుకొని, క్రిందటి సంవత్సరం శంకుస్థాపన చేసిన "రాధాకృష్ణన్ విజ్ఞాన భవన్" అనే ఉపాధ్యాయుల భవన నిర్మాణానికి ఆర్థిక సహాయం చేయాలని జిల్లా ఉపాధ్యాయుల యూనియన్ అధ్యక్షులు శ్రీ జానకిరామ్ విజ్ఞప్తి చేశారు.

ధనం లభించిన వెంటనే కొంత సహాయం చేస్తానని జిల్లా కలెక్టరు సమాధానం చెప్పారు.

వట్టెంల గ్రామంలో గ్రామ సహాయకుల శిక్షణ శిబిరం

వేములవాడ అక్టోబర్ 24

కరీంనగర్ జిల్లా వేములవాడ పంచాయతీ సమితిలోని వట్టెంల గ్రామంలో గ్రామ సహాయకుల శిక్షణ శిబిరం అక్టోబరు 16వ తేదీన ప్రారంభమైంది. ఈ మూడు దినములలో వ్యవసాయము పశుపోషణ మొదలగు విషయములపై 45 మంది అభ్యర్థులకు శిక్షణ ఇచ్చారు.

ఈ శిబిరమును శ్రీ కె. హనుమంతరావు (సమితి ప్రెసిడెంటు), ప్రారంభించారు.

సైన్సు విద్యార్థులకు నూతన విషయాలపట్ల ఆసక్తి అవసరం

ప్రొఫెసర్ సుబ్బారావు ఉద్బోధ

హైదరాబాద్, అక్టోబర్ 24 ఎ.ఎస్.ఎస్.

సైన్సుశాఖ విద్యార్థులు ప్రయోగాత్మక దృక్పథం అలవరచుకోవాలని, భారతదేశం మొత్తంమీద సైన్సు పట్టభద్రులకు అపారసంఖ్యలో ఉద్యోగావకాశములు లభిస్తాయని, విశ్వవిద్యాలయ సైన్సు కళాశాల ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ ఎన్.వి. సుబ్బారావు యిక్కడ సైఫాబాద్‌లోని సైన్సు కళాశాల విద్యార్థుల యూనియన్‌కు ప్రారంభోత్సవం జరుపుతూ చెప్పారు.

ప్రొఫెసర్ సుబ్బారావు ఉపన్యాసాన్ని కొనసాగిస్తూ యింకా యిలా అన్నారు:

కళాశాలలో పట్టపరీక్షకు ఆయత్తమౌతున్న విద్యార్థులు విద్యాభ్యాసంపట్ల అధికతర శ్రద్ధను వహించాలి. అండర్ గ్రాడ్యుయేటు దశలో విద్యార్థులు విద్య పట్ల చూపే శ్రద్ధాసక్తులవల్లనే, భావికాలంలో సమగ్రస్వరూపం ధరించిన శాస్త్రజ్ఞులు కాగలరు. కిందిస్థాయిలో విద్యార్థులు అలక్ష్యం చూపటంవల్ల, పోను పోను గ్రాడ్యుయేటు తరగతులలో వారు యిబ్బందులకు గురియౌతారు.

ప్రముఖ శాస్త్రజ్ఞులైన సర్ సి.వి. రామన్, శ్రీరామానుజం ప్రభృతుల కార్యాలు సూచిస్తూ, సైన్సు, ఇంజనీరింగు కళాశాలల్లో ప్రవేశం దొరకని విద్యార్థులు నిస్పృహ చెందక తమవిద్యాభ్యాసం కొనసాగించాలని ప్రొఫెసర్ సుబ్బారావు చెప్పారు.

ప్రారంభంలో కాలేజి ప్రిన్సిపాల్ డాక్టర్ మహమ్మద్ అబ్దుల్ సలాం అతిథులకు స్వాగతం చెప్పారు. ఆ వెనుక ఆయన జాతీయ సమైక్యతాశపథాన్ని చదివారు. విద్యార్థులందరు ఏకగ్రీవంగా ఆమోదించారు.

యూనియన్ అధ్యక్షుడు శ్రీ జయరాంసింగ్ నివేదికను చదివారు. కార్యదర్శి శ్రీ కె. సూర్యప్రకాశరావు వందన సమర్పణ చేశారు.

గిరీశం ఏకపాత్రాభినయ పోటీల తుది గడువు అక్టోబర్ 31

హైదరాబాద్, అక్టోబర్ 24 (ఎ.ఎస్.ఎస్)

"గిరీశం" ఏకపాత్రాభినయం పోటీలలో పాల్గొనటానికి దరఖాస్తులు చేరవలసిన తుది గడువు అక్టోబర్ 31.

వచ్చే నవంబర్ నెల రెండవ వారంలో పోటీలు జరుగుతవి. ఆంధ్రప్రదేశ్ గురజాడ శతవార్షికోత్సవ సమితి తరఫున [illegible] ఈ సమయంలో [illegible] ఈ పోటీలలో [illegible] వివరములకోసం "ఆంధ్ర విశ్వసాహితి"కి వ్రాయాలి.

మాస్కోలో నేపాల్ ప్రధానికి ఘనస్వాగతం

మాస్కో, అక్టోబర్ 24 (పి.టి.ఐ.)

విభిన్న సాంఘిక వ్యవస్థలు కల దేశాలు శాంతియుత సహజీవనం గడపగలవనడానికి రష్యా నేపాల్ దేశాల మధ్యఉన్న సత్సంబంధాలే నిదర్శనమని ప్రధాని కృశ్చేవ్ నేడు వక్కాణించారు.

అధికార పర్యటనకై ఇక్కడకువచ్చిన నేపాల్ ప్రధాని డాక్టర్ తులసీగిరికి స్వాగతం చెప్పుతూ ప్రధాని కృశ్చేవ్ ప్రకటన చేశారు. సోవియట్ ప్రధాని ఇతర ప్రభుత్వ [illegible] డాక్టర్ గిరి అయన సతీమణికి నుకోవో విమానాశ్రయం వద్ద స్వాగతం చెప్పారు.

నేపాల్ రష్యాదేశాల పతాకాలతో విమానాశ్రయం అలంకరించారు. ఈ రెండు దేశాల జాతీయగీతాలు ఆలాపిస్తుండగా డాక్టర్ గిరి గౌరవ సైనికవందనం స్వీకరించారు.

ఇతరదేశాలతో నేపాల్ అనుసరిస్తున్న [illegible] విధానాలను శ్రీ కృశ్చేవ్ మెచ్చుకున్నారు. రష్యాకు డాక్టర్ గిరి రాక రష్యా నేపాల్ స్నేహ సహకారాలను పెంపొందించగలదని శ్రీ కృశ్చేవ్ అన్నారు.

స్వాగతమర్యాదలకు కృతజ్ఞత తెలుపుతూ సోవియట్ ప్రజలకు నేపాల్ ప్రజల, రాజు మహేంద్ర తరఫున డాక్టర్ గిరి శుభాకాంక్షలు అందజేశారు.

నేపాల్ రష్యా చేసిన సహాయం చాలా విలువ కలుగచేసి ఇప్పటికే ఫలితాలు సమకూరాయని ఆయన అన్నారు.

ఉస్మానియా సైన్సు కళాశాలలో "ఐక్యరాజ్య సమితి"పై గోష్ఠి

హైదరాబాద్ అక్టోబర్ 24

ఐక్యరాజ్యసమితి దినోత్సవ సందర్భంలో ఈ నెల 24వ తేదీనాడు మధ్యాహ్నం 12-45లకు ఉస్మానియా విశ్వవిద్యాలయంలోని సైన్సు కళాశాలలో "ఐక్యరాజ్యసమితి-దాని దశలు" అనే విషయంపైన గోష్ఠి జరిగింది. బారిస్టర్ సర్దార్ అలీఖాన్, శ్రీ ఎన్.జి. రాజూర్కర్ ఈగోష్ఠిలో పాల్గొన్నారు.

సమితి సభ్యత్వం ఉపసంహరించుకోగలనని పోర్చుగల్ బెదిరింపు

ఐక్యరాజ్యసమితి, న్యూయార్క్, అక్టోబర్ 24

నియమావళి సూత్రాలను సమితి మరింత కచ్చితంగా పాటించని పక్షంలో తన సభ్యత్వాన్ని ఉపసంహరించుకోగలనని పోర్చుగల్ నిన్న బెదిరించింది.

పోర్చుగీస్ విదేశాంగమంత్రి డాక్టర్ ఆల్బర్టో ఫ్రాంకోనోగూరా పత్రికా విలేకరులకు ఒక ప్రకటన చేస్తూ పైవిధంగా బెదిరించారు.

పాకిస్తాన్ ఇండియాపై దాడిజరిపితే ప్రతిఘటన తథ్యం: షమ్సుద్దీన్ హెచ్చరిక

శ్రీనగర్ అక్టోబర్ 24

పాకిస్తాన్ యుద్ధవిరమణ రేఖను అతిక్రమించి ఇండియాపై దాడి జరిపితే యావద్భారతజాతి ఒక్క మనిషిగా నిలిచి, పాక్ దాడిని త్రిప్పి కొట్టగలదని కాశ్మీర్ ప్రధాని షమ్సుద్దీన్ నిన్న ఇక్కడ ఒక బహిరంగసభలో మాట్లాడుతూ హెచ్చరించారు.

నిన్న సాయంత్రం తన స్వస్థలమైన అనంతనాగ్‌లో జరిగిన ఒక బహిరంగ సభలో మాట్లాడుతూ ఆయన పై విధంగా హెచ్చరించారు.

చాక్ నోట్ గ్రామంపై పాకిస్తాన్ [illegible] ఉన్నదనడం కేవలం అసంబద్ధమైన విషయమని ఈ గ్రామం ఇండియా వైపునే ఉన్నదని ఆయన అన్నారు.

చాక్ నోట్ గ్రామ ప్రజలు కాశ్మీర్ పౌరులేనని వీరికి కాశ్మీర్ ప్రభుత్వం రేషన్లు అందచేస్తూ ఉన్నదని ఆయన అన్నారు. కాశ్మీర్ ప్రభుత్వ సహాయంతో వారు తమ జీవితాలను హాయిగా గడుపుతూ ఉన్నారని శ్రీ షమ్సుద్దీన్ అన్నారు.

శాంతిని కాంక్షించే భారతదేశం యుద్ధవిరమణ ఒప్పందాన్ని గౌరవించగలదని. అయితే పాకిస్తాన్ ఇండియాపై దాడి జరిపితే, సరిహద్దుల సంరక్షణకు మాత్రమే కాక దేశప్రజలు సర్వసన్నద్ధంగా ఉన్నారని ఆయన అన్నారు.

సువర్ణకారులకు బంగారం సరఫరాకు ఏర్పాట్లు

న్యూఢిల్లీ, అక్టోబర్ 24 (పిటిఐ)

లైసెన్సుపొందిన బంగారు ఆభరణాల వర్తకుల క్రింద పనిచేస్తూ తమ యింట్లవద్దనే పనిచేసే స్వర్ణకారులకు వస్తువులు తయారు చేయడానికిగాను 14 క్యారెట్లకు మించని ముద్దబంగారాన్ని జారీచేయవచ్చు.

ఈ రకమైన పనివారు ఎప్పుడైనా సరే వంద గ్రాములకు మించకుండా ఏ వర్తకునికి చెందిన ముద్ద బంగారాన్ని అయినా తమవద్ద ఉంచుకోవచ్చు.

ఈ రకమైన పనివారు ఒక వర్తకుని వద్దనే పనిచేయాలని నియమం లేదు ఒకరికంటె ఎక్కువమందివద్దకూడా పనిచేయవచ్చు.

అయితే తమవద్ద 250 గ్రాములకు మించి ముద్దబంగారాన్ని ఉంచుకోరాదు.

ఫార్మోజా, కొరియాలలో అమెరికా సేనల ఉనికి ఇండియాకు ప్రయోజనకరం

సంయుక్త విన్యాసాల ప్రభావం చైనాపై పడగలదని బౌల్స్ అభిప్రాయం

బొంబాయి, అక్టోబరు 24 (పి.టి.ఐ.)

చైనా ఇండియాపై తిరిగి దాడిచేయనూవచ్చు. చేయక పోవనూ వచ్చు. చైనా ఉద్దేశాన్ని గూర్చి ఇదమిత్థంగా చెప్పడానికి వీలు లేదు. కాబట్టి ఇండియా తన రక్షణ బలాలను శక్తివంతం చేసుకోవడం, రక్షణపొందడ పరికర సామగ్రి సంపాదించడం సహేతుకమేనన్న అభిప్రాయాన్ని అమెరికా రాయబారి శ్రీ చెస్టర్ బౌల్స్ నిన్నఇక్కడ ప్రకటించారు.

పత్రికా విలేకరులు నిన్న ఇక్కడ అడిగిన వివిధ ప్రశ్నలకు అమెరికా రాయబారి సమాధానాలు చెబుతూ ఆయుధసామగ్రి, అధికంగా ఆర్థిక సహాయం పొందడానికే ఇండియా ప్రస్తుత పరిస్థితిని ఉపయోగిస్తున్నదన్న అభిప్రాయంతో తాను ఏకీభవించడం లేదన్నారు.

"చైనా చాలపెద్ద సమస్యగా తయారైనది. మీ దేశాన్ని మీరు రక్షించుకోవడానికి సర్వప్రయత్నాలూ చేసుకోవలసిందే" అన్నారాయన.

శ్రీ బౌల్స్ నేడు ఉదయం ఇక్కడికి వచ్చారు. ఇండియా రాయబారిగా గత జూలైలో తిరిగి వచ్చిన తరువాత ఆయన ఇక్కడికి రావడం ఇదే ప్రథమం.

ఉమ్మడి వైమానిక విన్యాసాలు

త్వరలో జరుగనున్న ఉమ్మడి వైమానిక విన్యాసాలు భారత వైమానిక దళాలకు శిక్షణ ప్రభావం చైనాపై పడగలదని తాను భావిస్తున్నానని ఆయన అన్నారు.

వైమానిక విన్యాసాలు ఇంకా జరుగుతాయా అని ప్రశ్నించగా అది మీ ప్రభుత్వంపైన ఆధారపడి ఉందన్నారు.

అమెరికా ఇండియాకు ఇప్పటికే చాలావరకు సైనిక సహాయం చేసింది. ఇంకా సహాయం చేసే విషయం అమెరికా కాంగ్రెస్ అవసర మొత్తాలను మంజూరు చేయడంపైన ఆధారపడి ఉంది అని ఆయన అన్నారు.

ముమ్ముందు మీకు ఏం లభించగలదో తెలిపేందుకు చెప్ప లేను. [illegible] స్పష్టంగాఉందని మాత్రం చెప్పకోవడం లేదు అని కూడా అమెరికా రాయబారి అన్నారు. మరికొంత సైనిక సహాయం విషయంలో ఉభయ ప్రభుత్వాల మధ్య నిరంతరం సమాలోచనలు,సంప్రతింపులు సాగుతూనే ఉన్నాయి అని ఆయన అన్నారు.

చైనాను యథార్థ రూపంలో చూస్తున్న దేశాలు ప్రపంచమంతటిలోకి ఇండియా, అమెరికాలేనని, చైనా తనకు చుట్టూరా ఉన్న అన్ని దేశాలపైనా దురాక్రమణలు జరిపిందని, దక్షిణ కొరియా, ఫార్మోజా, దక్షిణ వియత్నాంలలో చైనా దురాక్రమణను అమెరికా ప్రతిఘటించినదని ఆయన అన్నారు.

ఆ దేశాలలో అమెరికా సేనలు ఉండడంవల్ల ఇండియాకు పరోక్షంగా మేలు కలిగిందని, అమెరికా సేనలే ఆదేశాలలో లేకుండా ఉన్నట్టయితే 10లక్షల చైనా దళాలు దక్షిణకొరియా, ఫార్మోజా రంగాలనుండితరలింపబడి [illegible] కూడా చైనాకై వనమైపోయేవని శ్రీ బౌల్స్ అన్నారు.

ఇండియా-పాకిస్తాన్ వివాదాంశాలకు సంబంధించిన చర్చలలోకి దిగడానికి ఆయన నిరాకరిస్తూ ఉభయదేశాలమధ్య ఘర్షణ రాదని తాను ఆశిస్తున్నానని ఆయన అన్నారు. ఉభయదేశాలమధ్య మర్యాదను సూచించే వాతావరణ మేర్పడి ఉన్నట్టు కన్పించినప్పటికీ రెండు దేశాలలో కూడా పరస్పరం సుహృద్భావం ఉందని ఆయన అన్నారు.

టునిస్‌కు బెన్ బెల్లా దూత పయనం

అల్జీర్స్, అక్టోబర్ 24

అల్జీరియా మొరాకో సరిహద్దు వివాదంపై సమాలోచనలు జరపడానికని, ప్రెసిడెంట్ బెన్ బెల్లా ఒక ప్రత్యేక దూతను టునిస్‌కు పంపారు. బెన్ బెల్లా దూత టునిస్ లో ప్రెసిడెంట్ బోర్గిబాతో సమాలోచనలు జరుపుతారు.

బ్రిటను నౌకా రవాణా సర్వీసు

న్యూఢిల్లీ అక్టోబర్ 24

భారతదేశం నుంచి బ్రిటనుకూ, యూరోపు ఖండానికి ఒక క్రమపద్ధతిపై నెల వారీగా నౌకా సర్వీసును ప్రవేశపెట్టాలని భారత నౌకా యజమానులు నిర్ణయించారు. ఇట్టి సర్వీసు ఏర్పాటును గురించి నిర్ణయం జరగడం యిదే ప్రథమం.

భారత నౌకా యజమానులూ, నౌకా వ్యాపారులూ భారత ప్రభుత్వ రవాణా మంత్రిత్వశాఖ ప్రతినిధులతో 1963 అక్టోబర్ 19వ తేదీన బొంబాయిలో జరిపిన చర్చల ఫలితమే పై నిర్ణయం.

స్వతంత్ర నౌకా రవాణా సర్వీసును ఏర్పరుచుకోవాలన్న భారత నౌకా వ్యాపారుల దృఢసంకల్పానికి యీ నిర్ణయం ఒక నిదర్శనం. ఇండియా బ్రిటన్, యూరోపుల మధ్య నౌకలను నడుపుతున్న నౌకా వ్యాపారాల సభ అప్పుడప్పుడు ఏకపక్షంగా రవాణా చార్జీలను పెంచుతున్నందున, భారత నౌకా వ్యాపారులు స్వతంత్ర నౌకా రవాణా సర్వీసును ఏర్పరుచుకోవాలన్న నిర్ణయానికి వచ్చారు.

ఆర్డినెన్స్ కేబుల్ ఫ్యాక్టరీలో ఉత్పత్తి ప్రారంభం

న్యూఢిల్లీ, అక్టోబరు 24

కేంద్ర రక్షణ మంత్రిత్వ శాఖ [illegible] డైరెక్టరు జనరలు ఆధ్వర్యం క్రింద చండీగర్‌లో నిర్వహిస్తున్న కేబుల్ ఫ్యాక్టరీ అక్టోబర్‌లో ఉత్పత్తిని ప్రారంభించింది. ఈ ఫ్యాక్టరీకి 1962 ఫిబ్రవరి 1వ తేదీన శంకుస్థాపన జరిగింది, క్రిందటి సెప్టెంబరులో ఉత్పత్తి ప్రారంభించింది.

అగ్రస్థావరాలలో సమర్థవంతంగా పనిచేసే కమ్యూనికేషన్సు వ్యవస్థను నెలకొల్పటానికత్యవసరమైన ఫీల్డు కేబుళ్ళను ఈ ఫ్యాక్టరీ ఉత్పత్తి చేస్తుంది ప్రస్తుతం ఈ ఫ్యాక్టరీ నెలకు 6,000 మైళ్ళ నిడివిగల కేబుళ్ళను తయారు చేస్తుంది.

ఈ ఫ్యాక్టరీకి, సిబ్బంది వసతిగృహాలకు స్థలాలను పంజాబు ప్రభుత్వం ఉచితంగా యిచ్చింది. ఈ రంగంలో అంతర్జాతీయ ఖ్యాతి సంపాదించిన జపానుకు చెందిన ఒక సంస్థ సహకారంతో ఈ ఫ్యాక్టరీని నెలకొల్పారు.

పశ్చిమ జర్మనీకి అణ్వస్త్రాలు అప్పగించే ప్రసక్తే లేదు

బ్రిటన్ ప్రధాని హ్యూమ్ స్పష్టీకరణ

లండన్, అక్టోబర్ 24 (రాయిటర్)

తన అణ్వస్త్ర పరిజ్ఞానాన్ని పశ్చిమజర్మనీకి కానీ లేక మరే ఇతర దేశానికి కానీ బ్రిటన్ ఎన్నటికీ వెల్లడించబోదని నూతన ప్రధాని అలెగ్జాండర్ డగ్లస్ హ్యూమ్ నేడిక్కడ పత్రికా గోష్ఠిలో సుస్పష్టంగా ప్రకటించారు.

నాటో ఉమ్మడి అణ్వస్త్రబలగమంటూ ఏర్పాటైనాకూడా, సంయుక్త సిబ్బంది మాత్రమే ఉంటుందికాని అణ్వస్త్రాలపై యాజమాన్యాన్ని బదిలీచేసే ప్రసక్తే లేదని హ్యూమ్ అన్నారు.

అణ్వస్త్రవ్యాప్తిని అరికట్టడం, అణ్వస్త్రాలను తమకైతామే ఉత్పత్తి చేసుకోవడంకాని, ఇతరత్రా సేకరించడానికి కానీ పూనుకోకుండా పశ్చిమజర్మనీని సంతృప్తిపరచటం ఈ ఉమ్మడి బలం ఏర్పాటు ముఖ్యోద్దేశమని బ్రిటిష్ ప్రధాని వివరించారు.

పశ్చిమజర్మనీ అధ్యక్షుడు 27న మద్రాస్ రాక

బొంబాయి, అక్టోబర్ 24 (యు.ఎన్.ఐ.)

పశ్చిమజర్మనీ అధ్యక్షుడు డాక్టర్ లూబ్కే [illegible] వెళుతూ ఈనెల 27 [illegible] మద్రాసులో [illegible] ఇక్కడ తెలియవచ్చింది.

వాణిజ్య భూమి

హైదరాబాద్ మార్కెట్‌లో ఒక్క సింగరేణివాటాలలోనే వ్యాపారం

హైదరాబాద్, అక్టోబర్ 24 (పి టి ఐ) నేడు హైదరాబాద్ స్టాక్ ఎక్స్ఛేంజిలో వ్యాపారం ఒక్క సింగరేణి వాటాలకే పరిమితమైంది. వీటిలో నిన్నటి ముగింపు ధరలమీద 50 నయాపైసలు కోల్పోయింది. నేడుకూడా మార్కెటు మందకొడిగా ముగిసింది.

నేటి ముగింపు ధరలు:—

ఆర్డినరీ:- ఆజమ్‌జాహి 47-25, డి బి ఆర్. 78-00 ఎమ్ ఎస్. కె 1-75, సిర్‌సిల్క్ 9-00, ఉస్మాన్ షాహి 49-00, ఆల్విన్ మెటల్ 11-81 కన్‌స్ట్రక్షన్స్ 81-50, కెమికల్స్ ఫార్మాస్యూటికల్స్ 21-25 కెమికల్ ఫెర్టిలైజర్స్ 10-00 [illegible] కెమికల్ 4-12, నిజామ్ షుగర్ 59-10, సింగరేణి 10-00, వజీర్ సుల్తాన్ 34-12 రోలర్ ఫ్లోర్ 3-31 హైదరాబాద్ పాటరీస్ 11-20, సిర్పూర్ పేపర్ 12-75, తుంగభద్రా ఇండస్ట్రీస్ 9-12 ఆస్‌బెస్టాస్ సిమెంట్ 24-00

ప్రిఫరెన్స్:- ఎమ్ ఎస్. కె. శ్రీ (5 శాతం) 220-00; ఎమ్. ఎస్. కె. శ్రీ (6 శాతం) 224-00; నిజామ్‌షుగర్ (5 శాతం) 24-00; నిజామ్‌షుగర్ 4 శాతం) 19-00; సిర్పూర్ పేపరు (6 శాతం 80-55; సిర్‌సిల్క్ (6 శాతం) 92-00; వజీర్ సుల్తాన్ (7 శాతం) 95-55

గవర్నమెంట్ సెక్యూరిటీలు:- ఎన్. జి పి. నోటు (2 1/2 శాతం) 84-00.

వాయిదావట్టీలో ధరలు - వేరుసెనగ నూనె (డిసెంబరు) వ్యాపారంలేదు ఫిబ్రవరి) ప్రారంభం 17-08 ముగింపు 17-08.

రెడీ ధరలు:-ఆముదాలు 62-00; అనుదం 18-50; వేరుసెనగ 78-00; వేరుసెనగనూనె 18-37; వేరుసెనగ తెలకపిండి 26-00.

మద్రాస్ స్టాక్ ఎక్స్ఛేంజి

వాయిదావట్టీలో నేటి ముగింపు ధరలు - దక్కన్ షుగర్స్ 11-56, బూమౌంట్స్ 2-67, కొచ్చిన్ మలబార్స్ 6-15 కన్నాలి దేవన్ హాఫీ 21-80, [illegible] 4 67, పెరియారమల 3-55 ఎన్ఫీల్డ్ 136-00, మధుర 33-65 సౌత్ ఇండియావిస్‌కోజ్ 134-75 తిరువాన్కూర్ రేయాన్స్ 27-50, అల్యూమినియమ్ ఇండస్ట్రీస్ 18-25, అశోక్ లీల్యాండ్స్ 7-50 దాల్మియా సిమెంట్స్ 13-00, ఇండియా సిమెంట్స్ 5-78, మెట్టూరు కెమికల్స్ 13-00,

నగదు జాబితా:- సెక్యూరిటీలు గవర్నమెంట్ ఆఫ్ ఇండియా రుణాలు 4 1/2 శాతం(1985) 100-00 4 1/2 శాతం(1986) 100-00, గవర్నమెంట్ ఆఫ్ మద్రాస్ రుణాలు 4 1/4 శాతం 1970 98-60. 4 1/4 శాతం(1972) 98-55, 4 1/2 శాతం(1974)98-85

బ్యాంకులు:- ఇండియన్ బ్యాంకు 155-00, ఇండియన్ ఓవర్సీస్ బ్యాంకి 147-75, పంజాబ్ నేషనల్ బ్యాంకు 19-00.

షుగర్స్:— ఆంధ్ర 17-36 కావేరి 110-50, ఇ ఐ డి. 37-60, కె సి పి. 23-90, మైసూరు 46-75.

రబ్బరు:- కైలాస్ 6-25 మలంకర 15-02, రాజగిరి 18-60, వైకుంఠం 3 50.

టీ:- దేవషోలా 24-60, హైలెబూరియా 12-15, హెల్యాండ్ 16-20 నాన్‌సుఖ్ 28-80 పార్క్ సైడ్ 27-00 రెడ్‌మెడ్ 20-90, యునైటెడ్ నీలగిరి 23-87.

టీ. కాఫీ - చెంబాకోక్ 4-50, కోటగిరి 5-40, వాటర్ ఫాల్ 2-53

కాఫీ:- కాఫీల్యాండ్స్ 14-87, రాజేంద్ర 11-30

టెక్స్‌టైల్స్:- బెంగుళూరు వులెన్స్ 226-80 బకింగ్ హామ్ 268-00, కోయంబత్తూర్ కాటన్ 167-00 కోయంబత్తూరు పయొనీర్ 258-50 ధనలక్ష్మి 209-00, మెట్టూరు 282-00 ప్రీమియర్ 281-00, రాజలక్ష్మి 92-00 వసంత 276-00, వెంకటేశ 150-00

సిమెంట్స్:- ఒరిస్సా 15-87.

కెమికల్స్:- ఫ్యాక్ట్ 6-15, తిరువాన్కూరు కెమికల్స్ 16-90.

ట్రాన్స్‌పోర్ట్:- స్టాండర్డ్ మోటార్స్ 11-15 ట్యూబ్ ఇన్వెస్ట్‌మెంట్స్ 213-00.

ఇతరములు:- బిన్నీ 291-40, కార్బొరెండమ్ 183-50, మద్రాస్ రబ్బరు 15-00, ప్యారీస్ ఇన్వెస్ట్‌మెంట్ 8-40, ర్యాలీస్ ఇండియా 129-00, షెక్సన్ టూల్స్ 155-00 యునైటెడ్, బ్రూవరీస్ 38-37 వెస్టర్న్ ఇండియా ప్లైవుడ్స్ 194-50

బొంబాయిస్టాక్ ఎక్స్ఛేంజి

నేటిముగింపు ధరలు:- [illegible] 143-25, ఇండియన్ ఐరన్ 24-53 సెంచరీ స్పిన్నింగ్ 616-00. కోహినూర్ 355-00, స్టాండర్డ్ [illegible] 00 స్వదేశీ 250-00, బొంబాయిడయింగ్ 63-50 [illegible] మిల్స్ 17-50 [illegible] 217-00 [illegible] గ్వాలియర్ రేయాన్ 13-04 [illegible] 0, టాటా ఇంజనీరింగు

285-00, నేషనల్ రేయాన్స్ 381-00 సిడియాస్ 13-96 టాటా కెమికల్ 17-52 ప్రీమియర్ కన్‌స్ట్రక్షన్ 164-50 ప్రీమియర్ ఆటోమొబైల్ 109-50 హిందూ మోటార్స్ 19-09 అసోసియేటెడ్ సిమెంట్ 157-00 బొంబాయి బర్మా 64.50

ప్రత్తి

బొంబాయి ప్రత్తి మార్కెట్‌లో 15 వేల బేళ్ళ వ్యాపారం సాగింది

ఐ సి సి. మోలాయి జరిల్లా-మార్చి ప్రారంభం [illegible]-704-50 ముగింపు 705-50

రెడీ ధరల మార్కెట్ స్థిరంగాఉంది

నూనెగింజలు

బొంబాయి:-నేడు బొంబాయినూనెగింజల మార్కెటు మొత్తంమీద మందకొడిగా ఉంది ప్రారంభంలో వేరుసెనగ కొంచెం ఉత్సాహం చూపినా ధరలు తగ్గుముఖం పట్టాయి చివరకు ధరలు పుంజుకుని నష్టంలో చాలా భాగం పూడుకొంది

ఆముదాలలో వ్యాపారం స్వల్పంగా ఉంది అవిసెలు, ప్రత్తిగింజల ధరలలో మార్పులేదు. ఆముదాలలో వ్యాపారం స్వల్పంగాఉంది. వేరుసెనగలో 20 వేల బ్యాగుల వ్యాపారం జరిగింది

ఆముదాలు- మార్చి- ప్రారంభం 165-75 ముగింపు 165-50 వేరుసెనగ జనవరి ప్రారంభం- 217-50 ముగింపు 217-25.

వేరుసెనగ తెలకపిండి-జనవరి ముగింపు 3 4-50 అవిసెలు - మార్చి- ముగింపు 86.19 ప్రత్తిగింజలు-జనవరి ముగింపు 98-00

ఈవారం తెలంగాణాలో మార్కెట్ల ధరలు

(ఆంధ్రభూమి ప్రతినిధి)

హైదరాబాదు, అక్టోబర్ 24

తెలంగాణా మార్కెట్ నివేదిక ప్రకారం ఈ వారం సన్నబియ్యంధర స్థిరంగా ఉండగా ముతక బియ్యంధర తగ్గుదల చూపింది

జొన్నలు, సజ్జలు ధరలు కొంచెం పెరిగాయి. కందిపప్పు, ఉల్లిపాయలు మిరపకాయల ధరలు కూడా కొంచెం పెరిగాయి.

బెల్లం ధర కూడా హెచ్చుగానే ఉన్నది ఈ వారం బెల్లం ధర క్వింటాలు (100 కిలో గ్రాములు) ఒక్కింటికి 3 రూపాయలు పెరిగింది.

ధరల వివరాలు :-

ధాన్యం :- కిచిడీ సాంబాలు- 100 కిలో గ్రాములు 41-00 (హైదరాబాదు) 43-00 (కరీమ్ నగర్) 45-50 ఖమ్మం మెట్టు పాలసన్నాలు:- ఈరకం ధాన్యం ధర ఖమ్మంలో ఒక రూపాయి తగ్గా హైదరాబాదులో 30-50 (100 కిలో గ్రాములు) వరంగల్లు మార్కెట 39-00 (100 కిలో గ్రాములు).

గొ మైలు :- కరీంనగర్ 31-55 (100 కిలో గ్రాములు) వరంగల్ 34-25 (100 కిలో గ్రాములు)

ఔక్కు సన్నాలు :- హైదరాబాదు 33-25 (100 కిలో గ్రాములు)

అక్కుళ్ళు :- హైదరాబాద 35-00 (100 కిలో గ్రాములు)

బియ్యం ధరలు :- (100 కిలో గ్రాములు) (హైదరాబాదు)

కిచిడీ సాంబాలు :	71-00
పాలసన్నాలు :-	54-00
అక్కుళ్ళు :-	59-00
(అక్కుళ్ళు వరంగల్)	66-50
ఔక్కు సన్నాలు:-	56-50
తెలజొన్నలు :	44-00
పచ్చజొన్నలు:	31-00
చప్పిజొన్నలు:	33-00
గోధుమలు. (హైదరాబాదు) 100 కి. గ్రా	
షెర్బతీలు:	53-50
బన్సీలు;	60-50
ఎర్రగోధుమలు-	43-00
కందిపప్పు; (పెద్దది)	69-00
కందిపప్పు; (చిన్నది)	68-00
మిరపకాయలు;- (100 కి గ్రా)	220-00
ఉల్లిపాయలు: (100 కి. గ్రా)	26-00
చింతపండు-(100 కి. గ్రా)	57-00
బెల్లం; (100 కి గ్రా)	95-00

నగర మార్కెట్

కొత్తూరి సీతయ్యా గుప్త

ఫోన్: 41255

100 కిలో గ్రాముల తూకం

గురువారం 24-10-63

సన్నబియ్యంకొ	74-00	76-00
దొడ్డు బియ్యం	64-00	54-00
గోధుమబియ్యం	—	—
అక్కుళ్ళు	56-00	62-00
ఆర్ నెం బి	56-00	61-00
ఢిల్లీగోగాలు	—	—
తెల్లజొన్నలు	42-00	48-00
చప్పిజొన్నలు	80-00	87-00

రెండు వర్గాల మధ్య కొట్లాటలో ఒకని మృతి మరొకనికి గాయాలు

తెలికి గ్రామంలో సంఘటన

(ఆంధ్రభూమి ప్రతినిధి)

హైదరాబాద్ అక్టోబర్ 24

అనంతపురం జిల్లా, తలికి పోలీస్ స్టేషన్ హద్దులలో జరిగిన ముఠా పోరాటంలో ఒక వ్యక్తి మరణించాడని మరొకనికి గాయాలు తగిలాయని యిక్కడికి అందిన అధికార సమాచారం వల్ల తెలుస్తోంది

కరిబాబయ్య అనే ఆయనని ఐదుగురు వ్యక్తులు కలిసి అపహరించి, ఒక యింట్లో బంధించి. ఆయనని కొడుతున్నారని బాబయ్యను రక్షించాలనే వుద్దేశంతో డ్యూటీలో వున్న ఇద్దరు పోలీసులలో ఒక పోలీసు ఒక తుపాకి గుండు పేల్చి పెద్ద సుబ్బారెడ్డి ఎడమ కాలిపై గాయపరచాడని అధికార సమాచారంలో పేర్కొన్నారు.

ఆ ఐదుగురు వ్యక్తులు పారిపోతూ [illegible] ముఠావారు బాల సుబ్బారెడ్డి అనే వ్యక్తిని చంపారని దానిమీద అదే పోలీసు మరి రెండు గుండ్లు పేల్చి వారిని చెరగొట్టాడని కూడా అధికార సమాచారంలో పేర్కొన్నారు

అనంతపురం పోలీసు సూపరింటెండెంట్, దర్యాప్తు చెయ్యడానికి ఆ ప్రదేశానికి వెళ్ళారు.

భారత సహాయక సంఘ సమావేశం ఫిబ్రవరిలో పారిస్‌లో జరిగే సూచన

ఆర్థిక వ్యవహారాలశాఖ కార్యదర్శి శ్రీ ఝా వెల్లడి

లండన్ అక్టోబర్ 24 (రాయిటర్)

ఈసారి భారత సహాయక సంఘసమావేశం పారిస్‌లో వచ్చే ఫిబ్రవరి మాసంలో జరగగలదని ఆర్థికమంత్రిత్వ శాఖ (ద్రవ్య వ్యవహారాలశాఖ) కార్యదర్శి శ్రీ యల్ కె ఝా నేడిక్కడ విలేకరులతో మాటల సందర్భంలో వెల్లడించారు.

ప్రపంచ బ్యాంక్ అధికారులతో చర్చల సందర్భంగా సహాయక సంస్థ సమావేశం తేదీలు నిర్ణయించడం జరిగిందని ఆయన తెలిపారు. అమెరికాలో జరిగిన ప్రపంచ బ్యాంకు సమావేశంలో పాల్గొని శ్రీ ఝా స్వదేశానికి తిరిగివస్తూ ఇక్కడ ఆగారు

ఆగున ఇక్కడ వాణిజ్యమండలి శాశ్వత కార్యదర్శి సర్ రిచర్డ్ పావెల్ మరియు ఇతర అధికారులను కలుసుకొన్నారు. బ్రిటన్ చేసే సహాయం విషయమై తాము చర్చలు జరిపినట్లు శ్రీ ఝా తెలియజేశారు. బ్రిటన్ సహాయ ఒప్పందం రూపొందించడం జరిగింది కాని ఇంకా సంతకాలు కాలేదు.

శ్రీ ఝా రేపు ఇక్కడి నుండి ఇండియాకు బయలుదేరుతారు.

పచ్చ	80-00	82-00
పసుపు	140-00	162-00
పెద్ద కందులు	65-00	70-00
ఎర్ర కందులు	60-00	68-00
సెనగలు కొ.	44-00	50-00
మినుములు	57-00	62-00
పెసలు	48-00	51-50
ఉలవలు	27-00	28-00
బెల్లం	95-00	118-00
మిర్చి	160-00	270-00
చింతపండు	35-00	75-00
ఉల్లిగడ్డ	25-18	32-00
గోధుమలు	54-00	54-00
నుక్కగోధుమలు	55-00	55-00
కుసుములు	46-00	48-00
నువ్వులు	90-00	105-00
యులాశి పలుకు	60-00	80-00
పెద్ద యులాశి	98-00	115-00
ఆముదాలు	57-00	59-00
ప్రత్తిగింజలు	88-00	86-00
నూ[illegible]	18-20	
పెద్ద బ్రామ్మన్లౌ[illegible]	[illegible]00	92-00
చిన్న[illegible]		87-00
మినప[illegible]		[illegible]3-00
పెసర పప్పు	[illegible]	[illegible]-00
సెనగ పప్పు	[illegible]	[illegible]-00
సరిసెనగ పప్పు	76[illegible]	[illegible]7-00
అంకపప్పు	53-00	[illegible]
ధనియాలు	70-00	80-[illegible]
ఇలాశి కాయ	50-00	60-00

బొంబాయి మార్కెట్

బుధవారం 23-10-63

బులియన్ వెండి	236-50
రాగికుక్కు	560-00
సీసం	215-00
తగరం	250-00
పుదీన	95-00
పాదరసం	2200
కర్పూరం	19-00
లవంగాలు	275-00

నూనెగింజలు రెడి

వేరుసెనగ పెద్దది	44-00
విజాం	45-50
కోరమాండల్ రెడి	46-00

నూనెగింజలు (వాయిదా

అవిసె పెద్దవి	36-00
చిన్నవి	35-50
ఆముదాలు (మద్రాసు)	31-50
" పెద్దవి	30-87
వేరుసెనగ నూనె రెడి	18-20
అవిసెనూనె	15-50
ఆముదం (మొదటిరకం)	16-50
" (రెండవరకం)	18-70
మిర్యాలు	158-00
కొబ్బరినూనె	29-25

కాశ్మీర్‌లో యుద్ధ విరమణ శ్రేణిపై పాకిస్తాన్ ఉల్లంఘన బాహాటంగా సమితిపై ధిక్కారమే

శ్రీ వి. కె. కృష్ణమీనన్ ప్రకటన

బొంబాయి అక్టోబర్ 24 యు. ఎన్ ఐ కాశ్మీర్‌లో యుద్ధవిరమణ శ్రేణిని పాకిస్తాన్ ఉల్లంఘించడం ఐక్యరాజ్యసమితి నిబంధనావళిని బాహాటంగా ధిక్కరించడమే కాగలదని శ్రీ వి. కె కృష్ణమీనన్ నేడిక్కడ ప్రకటించారు.

అంతర్జాతీయ సౌహార్ద్ర సంఘ సమావేశంలో "ఐక్యరాజ్యసమితిద్వారా శాంతి సాధన" అనే అంశంపై ప్రసంగిస్తూ శ్రీ మీనన్ పైవిధంగా అన్నారు యుద్ధాలకు వ్యతిరేకంగా వ్యవస్థ చెందడమే సమితి ప్రథానాశయమని పేర్కొంటూ, శాంతికి భంగం కలిగించడమంటే సమితి పథానాశయాలను ధిక్కరించడమే కాగలదని శ్రీ మీనన్ అన్నారు

కాశ్మీర్‌లో యుద్ధవిరమణ శ్రేణి అంతర్జాతీయ సరిహద్దుకాదని శాంతి సాధన లక్ష్యంతో కాశ్మీర్ వివాదాన్ని ఇండియా సమితికి నివేదించిన ఫలితంగానే అది ఉత్పన్నమైనదని శ్రీ మీనన్ వివరించారు

పాకిస్తాన్ ఈ రేఖను అతిక్రమించ బూనుకోవడం అంటే బాహాటంగా సమితిని ధిక్కరించడమేనని, అటి చర్యవల్ల దురాక్రమణ విధానాలలో చైనా సరసకు చేరడమే కాగలదని శ్రీ మీనన్ అన్నారు.

అట్టి చర్య దురాక్రమణ ప్రతిఘటనకై మాత్రమే ఏర్పడిన నాటో సెంటో వంటి కూటాల నియమాలను సైతం త్యజించడమే కాగలదని కూడా శ్రీ మీనన్ వివరించారు.

"ఎన్నిలోపాలున్నప్పటికి ఐక్యరాజ్యసమితి ఒక్కటే ప్రపంచశాంతి స్థాపనకు ఉత్తమ సాధనమని" దానిలో లోపాలున్నాయంటే ప్రపంచంలోనే లోపాలుండటమే కారణం" అని ఆయన అన్నారు.

వలసతత్వం, వర్ణవివక్ష నిర్మూలనకు సమితి కృషి

ప్రధాని నెహ్రూ ఆశాభావం

న్యూఢిల్లీ, అక్టోబర్ 24 (పి.టి ఐ)

ప్రపంచంలో శాంతిని నెలకొల్పడానికి వలసతత్వం, వర్ణవివక్ష నిర్మూలనకు, వివిధజాతుల మధ్య భయాలు అనుమానాల తొలగింపునకు ఐక్యరాజ్యసమితి కృషి చేయగలదని ప్రధాని నెహ్రూ నేడు ఆశాభావాన్ని వ్యక్తపరచారు.

ప్రపంచంలో భయాలు అనుమానాలు తక్కువగా ఉన్నట్లయితే అందుబాటులో ఉన్న నిధులను దుర్భర రోగబాధ, దారిద్ర్యం మొదలగు వాటి నిర్మూలనకు వినియోగించడం సులభమవుతుందని ఆయన అన్నారు.

అఖిలభారత ఐక్యరాజ్యసమితి దినోత్సవ కమిటీ ప్రపంచ వ్యవహారాల భారతీయ మండలి సంయుక్తాధ్వర్యంలో జరిగిన ఐక్యరాజ్యసమితి దినోత్సవంలో సమితికి జోహారులర్పిస్తూ ప్రధాని పైవిధగా అన్నారు.

ఇద్దరు పంజాబ్ కాంగ్రెస్ శాసన సభ్యులకు సంజాయిషీ నోటీసులు

చండీగఢ్, అక్టోబర్ 24 (పిటిఐ)

పార్టీ క్రమశిక్షణను ఉల్లంఘించిన కారణంగా క్రమశిక్షణ చర్య ఎందుకు తీసుకోకూడదో సంజాయిషీ చెప్పవలసినదని కోరుతూ పంజాబ్ అసెంబ్లీసభ్యులు శ్రీ యుతులు హర్ ద్వార్ లాల్, కన్వర్ లాల్ శర్మ అనే ఇద్దరు తిరుగుబాటు దారులకు పంజాబ్ లెజిస్లేచర్ కాంగ్రెస్ పార్టీ నేడు నోటీసులు జారీచేసింది

ఈ నోటీసులు ముట్టిన పదిహేను రోజులలోగా సంజాయిషీ సమర్పించాలని ఈ ఇద్దరు సభ్యులనూ పార్టీ ఆదేశించింది.

హైకమాండు, ప్రభుత్వానికి కూడా వ్యతిరేకంగా అసెంబ్లీలో ప్రచారం గావించారని ఈ ఇరువురిపై పార్టీ ఆరోపించింది. ముఖ్యమంత్రిని పదవినుండి తొలగించే యత్నంలో [illegible]తో వీరు సంబంధాలు పెట్టుకుంటున్నా -నిరూడా వీరిపై పార్టీ ఆరోపించింది.

అసెంబ్లీలో మరో సభ్యుడు శ్రీ గురుదయాల్‌సింగ్ ధిల్లాన్ ప్రస్తుతం విదేశాలలో ఉన్నారని పార్టీ ప్రతినిధి అన్నారు.

శ్రీ ధిల్లాన్ లోగడ అసెంబ్లీ స్పీకరుగా ఉన్నారు.

ఏలూరు, పవర్‌పేట మధ్య రైలుకట్టకు గండ్లు

మద్రాస్, అక్టోబర్ 24 పి టి ఐ)

దక్షిణ రైల్వేలోని ఏలూరు పవర్ పేట స్టేషన్ల మధ్య గండ్లు పడటంవల్ల ఏలూరు నుంచి విజయవాడవైపు వెళ్ళవలసిన రైళ్ళను, విజయవాడ-నుంచివచ్చే రైళ్ళను విజయవాడ గుడివాడ-భీమవరం-నిడదవోలు స్టేషన్ల మీదుగా మరలిస్తున్నారని యిక్కడ రైల్వే అధికారులు తెలియజేశారు.

ఈసాయంత్రం యిక్కడకు రావలసిన హౌరా—మద్రాసు ఎక్స్‌ప్రెస్ రైలు రేపు ఉదయం యిక్కడకు చేరవలసిన హౌరా-మద్రాసు మెయిలు నిరవధికమైన ఆలస్యంగా నడుస్తున్నాయి.

'ఆంధ్రహెరాల్డ్' కేసు

అన్ని ఆరోపణలకు తగినసాక్ష్యాధారాలు

తనవద్ద ఉన్నట్లు వైద్యుల రమణారావు వాఙ్మూలం

హైదరాబాద్ అక్టోబర్ 22 (ఎ. ఎస్ ఎస్)

అరవ నగర మేజిస్ట్రేటు శ్రీ ఐ రామనారాయణరెడ్డి కోర్టులో పరువు నష్టవు కేసు క్రి.ద 501 ఐ పి సి ని అనుసరించి విచారింప బడుతున్న "ఆంధ్ర హెరాల్డ్" ఆంగ్ల వారపత్రిక సంపాదకుడు, ముద్రాపకుడు ప్రచురణకర్త, శ్రీ వైద్యుల రమణారావు, సెక్షన్ 342 సి ఆర్. పి. సి. క్రింద మొన్న కోర్టులో స్టేట్‌మెంటు దాఖలు చేశారు

1962 వ సంవత్సరం డిసెంబరు నెల 2, 9 తేదీలలో పైన పేర్కొనిన ఆంగ్ల వారపత్రికలో శ్రీ వైద్యుల రమణారావు పరువు నష్టం కలిగించేవ్యాసాలు ప్రకటించారని ఆరోపిస్తూ. నిజాం ఆర్థిక సలహాదారు, నిజాం ధార్మిక ట్రస్టుఫండ కార్యదర్శి ఖాన్ బహదూర్ సి బి తారాపూర్‌వాలా పరువు నష్టపు దావా వేశారు

న్యాయస్థానంలో శ్రీ రమణారావు తాను నిర్దోషినని వాదిస్తూ, మాజీ అటార్నీ జనరల్ శ్రీ ఎం. సెతల్వాడ్‌ను ఆంధ్రప్రదేశ్ అడ్వకేట్ జనరల్ శ్రీ డి. నరసరాజును. హోంశాఖ మాజీ కార్యదర్శి శ్రీ వి రాజేశ్వర్‌ను న్యాయశాఖ కార్యదర్శి శ్రీ డి సూర్యనారాయణస్వామిని, బొంబాయిలోని టాటా ఇండస్ట్రీస్ లిమిటెడ్‌కు చెందిన శ్రీ ఎ.డి. షరాఫ్‌ను, నిజాం ధర్మ ట్రస్టు నిధులకు చెందిన శ్రీ పావన్ ఎ. లాల్‌ను, శ్రీ వి పి మీనన్‌ను పిలిపించి విచారిస్తే తనపైన చేసిన ఆరోపణలు ఫిర్యాదులో చేసినట్టివాటి యాథార్థ్యం వెల్లడౌతుందని చెప్పారు.

540 సి ఆర్. పి సి క్రింద వారికి సమనులుపంపి, కోర్టు సాక్షులుగా విచారించాలని ఆయన న్యాయస్థానానికి విజ్ఞప్తి చేశారు.

పత్రికా రచయితగా తన పాత్రను [illegible] ఓమాండూరు. కుమారస్వామి రాజాల కాంగ్రెసు మంత్రివర్గాలపైన తాను నిరవధికంగా దండయాత్రలు జరిపినట్టు ఆయన, న్యాయస్థానానికి చెప్పారు.

"ఆంధ్ర హెరాల్డ్"పత్రికను 1950వ సంవత్సరంలో హైదరాబాదు నగరానికి మార్చినట్టు అకాలం "సంపాదకత్వ యంత్రాంగం హోస్ప్యాప్పదంగా వుందని ప్రజలకు అప్రమత్తతతో మండ వలసిన అగత్యాన్ని బోధించవలసి వచ్చిందని. రాజ్యాంగ చట్టము ననుసరించి యివ్వబడిన ప్రాథమిక హక్కులు రక్షణ పొందవలసి వుందని"ఆయన అన్నారు.

ఈ సందర్భంలో ముద్దాయి యింకా యిలా చెప్పారు:

"నావద్దఉన్న దృష్టాంతర పూర్వకమైన ఆధారములతో "పాకిస్థాను టపాలావలన" అనే శీర్షిక క్రింద "ఆంధ్ర హెరాల్డ్" పత్రికలో ఫిర్యాదుదారును గురించి నేను వ్రాశాను. నేను ఫిర్యాదుదారు పైకూడా వ్రాసిన లేఖలో, స్వర్గీయ నవాబ్ మైన్‌యార్ జంగ్ బహాదూర్. సర్. వాల్టర్ మాంక్టన్, ప్రధాని మధ్య లండన్‌లోని వెస్ట్‌మినిస్టర్ బ్యాంకులో వున్న డబ్బును తిరిగి తిసుకొనటాన్ని గురించి జరిగిన ఉత్తర ప్రత్యుత్తరాలవిషయం పేర్కొన్నాను. స్వర్గీయ నవాబ్ మైన్ యార్ జంగ్ బహదూర్, ప్రధాని నెహ్రూకు వ్రాసిన సమాధానవు మసాయిదాలో శ్రీ సి. బి తారాపూర్ వాలా జోక్యం కలిగించుకున్నారు "

నవాబ్ మైన్‌యార్ జంగ్ బహద్దూర్ రాజా త్రింబక్ లాల్ ప్రభృతులు ఆగాన పట్ల విశ్వాసం వుంచి. నిజాం ధార్మిక ట్రస్టు ఫండు యొక్క పరిపాలననుగురించి అధికార, అనధికార రికార్డులుచూపించి వాటి నకళ్ళు తీసుకొనటానికి అనుమతించి ఈ విధినిగురించి అధికారికంగా వ్యాఖ్యానించే అవకాశం కలిగించటం, పత్రికా రచయితగా తాను సగర్వంగా చెప్పుకొనతగిన వాస్తవం అని ముద్దాయి న్యాయస్థానానికి చెప్పారు

న్యాయస్థానం సిరవున అడిగిన ప్రశ్నలకు ముద్దాయి నోటితో సమాధానం చెప్తూ. 1957 వ సంవత్సరం జూన్ నెల 30 వ తేదీనాటి పత్రాన్ని అనుసరించి ఖాన్ బహదూర్ తారాపూర్ వాలా కేసు మిస్ చేయబడ్డారని. పదవినుండి వినుకి కలిగించబడలేదని అన్నారు. పదకొండు కోట్ల రూపాయలు పాకిస్తాన్‌కు బదిలీచేయబడిన విషయం, శ్రీ ఎస్. పి. తటర్జీకి శ్రీ హరీంద్రనాథ చట్టోపాధ్యాయ వ్రాసిన లేఖవల్ల ధ్రువీకరించబడిందని ఆయన చెప్పారు అంతేగాక సర్దార్ పటేల్ ఫిర్యాదుదారుని అరెస్టు చేసి జైలులో వుంచారని అందులో వుంది.

శ్రీ రమణారావు ఆంధ్రహెరాల్డ్ పత్రికలో చేసిన ఆరోపణలను ఒప్పుకుని వాటిని యథార్థ విషయాలతోను ఆధారయుతమైన పత్రములతోను ధ్రువీకరించవలసి వచ్చిందని చెప్పారు

ముద్దాయి డిఫెన్సు సాక్షుల పెక్కు పత్రములు దాఖలు చేశారు.

ఫిర్యాదుదారు తరపున శ్రీ సి ఎస్. పురుషోత్తం వాదించారు శ్రీ డి. నారాయణరావు శ్రీ జమీల్ అహమ్మద్ బేగ్ ముద్దాయి తరపు వాదించారు.

ఖాదీబోర్డును మోసగించిన నేరం

గణపతిరావుఅనే వ్యక్తిపై ఛార్జీల నమోదు

(ఆంధ్రభూమి ప్రతినిధి)

హైదరాబాద్, అక్టోబర్ 24

అఖిలభారత ఖాదీ గ్రామోద్యోగ మండలి (బొంబాయి)ని మోసగించి 15 వేల రూపాయలు అపహరించిన నేరం పై జియాగూడ చర్మకారుల సహకారసంఘ కార్యదర్శి గణపతిరావుపై అరవ సిటీ మేజిస్ట్రేట్ అభియోగాలను రూపొందించారు

శ్రీ గణపతిరావు నిర్దోషినని వాదిస్తున్నారు

ఈ సహకార సంఘానికి గణపతిరావు కార్యదర్శిగాను, [illegible] అప్పుడు కీర్తిశేషులు అధ్యక్షులుగాను వ్యవహరిస్తున్నారని ఈ సంఘాన్ని రిజిస్టర్ చేయించలేదని, పోలీసువారు ఆరోపించారు

చర్మకారుల నమూనాగ్రామాన్ని నెలకొల్పడానికని ముద్దాయి అఖిల భారత ఖాదీగ్రామోద్యోగ మండలిని 9 వేల రూపాయలు అప్పుగాను, 6 వేల రూపాయలు గ్రాంటుగాను మంజూరు చేయవలసిందిగా కోరాడని ఖాదీమండలి యీ మొత్తాన్ని మంజూరుచేసి, రెండు వేర్వేరు డ్రాఫ్టులద్వారా శేరస్థునికి పంపిందని కూడా పోలీసువారు ఆరోపించారు.

ఈ మొత్తాన్ని అందుకొని, గణపతిరావు స్థానిక సహకారపరపతి బ్యాంకులో ఖాతా తెరిచాడని, అతరువాత ఆ మొత్తాన్ని సహకార సంఘం పేరిట మార్పుచేయించి, వేర్వేరు వ్యక్తులచేత ఆసొమ్మును తీయించి వాడుకున్నాడని పోలీసు అభియోగం

ఖాదీ మండలి ఎగ్జిక్యూటివ్ ఆఫీసరు, ఆర్జీదాఖలు చెయ్యగా నగర పోలీసులకు చెందిన సెంట్రల్ క్రైమ్ స్టేషన్ దర్యాప్తు చేసింది.

డి ఎమ్ కె. కొత్త సినాదంపట్ల శ్రీ శాస్త్రి అనుమానం

మద్రాస్, అక్టోబర్ 24 (పిటిఐ)

"వాక్ స్వాతంత్ర్యం పౌరహక్కుల పునరుద్ధరణకై పోరాటం జరపాలని డి యం కె ప్రతిపాదన దేశంనుండి విడిపోవాలనే ప్రచారానికి మళ్ళీ దారి తీసుందని కేంద్ర హోమ్ శాఖ మాజీ మంత్రి శ్రీ లాల్ బహదూర్ శాస్త్రి నేడు ఇక్కడ పత్రికా విలేకరులతో అన్నారు.

దేశంనుండి విడిపోవాలనే ప్రచారాన్ని నేరంగా పరిగణిస్తూ రాజ్యాంగంలో ఇటీవల చేసిన సవరణను ఉల్లంఘించాలనే సంకల్పం తమ పార్టీకి లేదనీ అయితే "వాక్ స్వాతంత్ర్యం, పౌరహక్కుల పునరుద్ధరణకు పోరాటాన్ని" కొనసాగిస్తుందని డి యం కె నాయకుడు శ్రీ అన్నాదురై నిన్న చేసిన ప్రకటనపై వ్యాఖ్యానిస్తూ శ్రీ శాస్త్రి పైవిధంగా అన్నారు.

దేశంనుండి విడిపోవాలనే ప్రచారానికి దారితీసే అభిప్రాయాలను డి యం కె పూర్తిగా విడనాడాలని శ్రీ శాస్త్రి అన్నారు.

దేశంనుండి వేరుచేసి ప్రత్యేకరాష్ట్రం ఏర్పాటుచేయాలనే అభ్యర్థనను నిజంగా డి. యం కె విడనాడిఉంటే, హిందీకి వ్యతిరేకంగా ఆందోళన జరపాలనే సంకల్పమే ఉండేదికాదని శ్రీ కామరాజ్ అన్నారు. దేశంనుండి వేరుచేసి ప్రత్యేకరాష్ట్రాన్ని ఏర్పాటుచేయాలనే అభ్యర్థనను విడనాడినట్లు డి. యం. కె నాయకుడు తమప్రకటనలోస్పష్టంగా పేర్కొనలేదని ఆయన అన్నారు.

రాష్ట్రంలో బెల్లం పరిశ్రమకు దెబ్బతగలకుండా చూడాలి

ముఖ్యమంత్రికి చిత్తూరు వర్తకుల సంఘం విజ్ఞప్తి

చిత్తూరు, అక్టోబర్ 24

చిత్తూరు మర్చెంట్స్ అసోసియేషన్ సభ్యులు ముఖ్యమంత్రి శ్రీ నీలం సంజీవరెడ్డి గారికి ఒక మెమొరాండం సమర్పిస్తూ ఈ క్రిందివిధంగా పేర్కొన్నారు

గత సంవత్సరము చక్కెర కొరత వలనను, సకాలంలో వర్షము లేనందు వలనను, ఆంధ్ర రాష్ట్రములోనే గాక యితర రాష్ట్రములలో కూడా చెరకు పంట తగ్గినందున, అనివార్యముగా బెల్లము ధర కొంత పెరుగుటకు కారణమైనది. ఈ పరిస్థితులను దృష్టిలో వుంచుకొని, ప్రభుత్వమువారు బెల్లము, యితర రాష్ట్రములకు రవాణా విషయములలోను, ఉత్పత్తి విషయములలోను నిర్బంధ చర్యలు తీసుకొనటకు ఉద్దేశించుట మాకు చాలా విచారము గా యున్నది.

దేశమునందు బెల్లం పరిశ్రమ కోట్లాది చిన్న పెద్ద రైతులకు గృహపరిశ్రమగాను, జీవనాధారముగాను యుండు పరిశ్రమపై కేవలము చక్కెర ఉత్పత్తి కొరకు, ఫ్యాక్టరీలకు చాలినంత చెరకు దొరుకుటకు పై నిబంధనలను యేర్పరచుట మిక్కిలి విచారకరము. చిత్తూరు జిల్లాలో సుమారు ముప్పైవేల యెకరములకు పైగా చెరకుపంట యున్నది ఇందులో చిత్తూరు. చక్కెర ఫ్యాక్టరీకి సుమారు అయిదు లేక ఆరువేల యెకరముల చెరకు మాత్రమే సమృద్ధిగా సరిపోవును. ఈ పరిస్థితులలో లైసెన్సు పద్ధతిని, ఒక రాష్ట్రమునుండి యింకొక రాష్ట్రమునకు బెల్లం రవాణా కాకూడదనిగాని జోనలుస్కీము అమలుచేయుటగాని, రైతులకై గొడ్డలిపెట్టు కాగలదని యీ సంఘమువారు ప్రభుత్వమువారికి విజ్ఞప్తి చేయుచున్నారు

దేశములో పంచదార కొరతవచ్చునని భ్రమపడి కంట్రోల్లు. రవాణా నిషేధనములు అమలుపరచినచో అనాదిగా యీ ప్రాంతముల నుండి బెల్లము రవాణా కాబడి, మిగుల వ్యయప్రయాసలతోసంపాదించినదేశాంతర [illegible] ఈసరుకు విదుదలకాక వ్యాపారి, చిక్కులకు లోనగుదురని, ఒకసారి చేజారిన మార్కెట్లు మరల సంపాదించుట అసాధ్యమని ప్రభుత్వము వారికి తెలియజేయుచున్నాము.

చిత్తూరు బెల్లం ఉత్పత్తి రవాణాకు హిందూదేశమున మూడవస్థానము అలంకరించియున్నది పంచదార మిలుకు కావలసిన చెరుకు సరఫరా కాగా యిచ్చట సాలీనా సుమారు లక్ష టన్నుల బెల్లం వచ్చుచుండును. రాష్ట్రమునందు వాడుకకు కొంతభాగముపోగా, మిగత హిందూదేశములోని యితర రాష్ట్రములందే గాక సిలోన్, సింగపూర్, మలయా దేశములకు కూడ రవాణాలు జరుగుచుండును ఇంత బెల్లం ఒకసారి రాష్ట్రమునందు నిలుపుదలచేసినచో రైతు వర్తకులు [illegible] పరిశీలించవలసిన అంశముగా ప్రభుత్వ దృష్టికి తెచ్చుచున్నారము.

గాన కోట్లాది ప్రజలు లగ్నమైయుండు బెల్లం పరిశ్రమపై రవాణా నిషేధములు లైసెన్సు పద్ధతులు యేర్పరచిన అటు వ్యాపారి, యిటు రైతు యిబ్బందులకు లోనగుదురనియు కావున ప్రభుత్వమువారు బెల్లము పరిశ్రమపై యేవిధమైన ఆంక్షలు అమలుపెట్టరాదని ప్రార్థించుచున్నారము.

పై విషయములు గౌ॥ ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి పుంగవులగు తాము సావధానముగా పరిశీలించి మా ఆశయసిద్ధికి వలయు పాలనమునంతయు తమరొనగవలయుననియు ప్రార్థించుచున్నారము

ఏలూరు పట్టణంలో పల్లపు ప్రాంతాలు జలమయం

హైదరాబాద్, అక్టోబర్ 24 (పి.టి ఐ)

గత రెండురోజులుగా కురుస్తున్న భారీ వర్షాల కారణంగా ఏలూరు పట్టణంలోని పల్లపుప్రాంతాలు జలమగ్నమై పోయినట్లు నేటిసాయంత్రం ఇక్కడికి అందిన పోలీసు సమాచారాన్నిబట్టి తెలుస్తున్నది

ఆ ప్రాంతంలో నివసిస్తున్న వారి నందరినీ ఇతర ప్రాంతాలకు తరలించడం జరిగింది సహాయక చర్యలు తీసుకొంటున్నట్లు సమాచారం తెలుపుతున్నది.

నగరంలో ఉన్న తమ్మిలేరులో వరదలు వచ్చినట్లు కూడా ఈ సమాచారం ద్వారా తెలియవచ్చింది.

శ్రీ శాస్త్రికి సంజీవరెడ్డి ప్రభృతుల వీడ్కోలు

హైదరాబాద్, అక్టోబర్ 24

శ్రీ లాల్ బహదూర్ శాస్త్రి నేటి ఉదయం ఆక, డినుండి మద్రాస్ వెళ్లారు అక్కడినుండి ఆయన కేరళ వెళతారు.

ముఖ్యమంత్రి శ్రీ సంజీవరెడ్డి ప్రభృతులు ఆయనకు విమానాశ్రయంవద్ద వీడ్కోలు చెప్పారు.

సంజీవయ్య ఢిల్లీ పయనం

హైదరాబాద్. అక్టోబర్ 24 (ఎ ఎస్ ఎస్)

కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీ దామోదరం సంజీవయ్య నేటి సాయంత్రం ఇక్కడినుండి ఢిల్లీ వెళ్ళారు

విమానాశ్రయం వద్ద పెక్కుమంది కాంగ్రెస్ వాదులు ఆయనకు వీడ్కోలు చెప్పారు.

తుఫాను కారణంగా కరైకాల్‌లో వెయ్యి గుడిసెలు ధ్వంసం

కరైకాల్, అక్టోబర్ 24 (పి టి ఐ)

కరైకాల్ ప్రాంతంలో హరిజనులు జాలరులకు చెందిన సుమారు వెయ్యిగుడిసెలు సోమవారం నాడు కోరమండల్ తీరానికి తాకిన తుఫాను దెబ్బలో ధ్వంసమై పోయాయి.

గోడకూలి అరిపాదుగై గ్రామంలో ఒక బాలుడు మరణించాడు.

చౌకధర వైద్యశాలల ఏర్పాటుకు నగర కార్పొరేషన్ నిర్ణయం

నగరంలోని నాలుగు ప్రదేశాలలో చౌకధర వైద్యశాలలు నెలకొల్పాలని కార్పొరేషన్ నిర్ణయించింది

గౌలిగుడా బస్ డిపోవద్ద గాంధి బజార్ లోని దేవిడి మమ్మూజీ మేలావద్ద, కారవాన్‌లోని కులసంపూర్ సమాజ్ మందిరంవద్ద, మేకలబండవద్ద ఈ నాలుగు వైద్యశాలలను నెలకొల్పుతారు.

కాంగ్రెస్ అభ్యర్థులు ఎన్నికైన నియోజక వర్గాలలో ఈ వైద్యశాలలను నెలకొల్పాలని నిర్ణయంగై కొన్నట్టు అధికార పక్షంపై ప్రతిపక్ష సభ్యులు ఆరోపించారు.

ఈ ఆరోపణను నిరాకరిస్తూ ఆయా ప్రదేశాల యోగ్యత ననుసరించే నిర్ణయం గైకొనడం జరిగినదని కాంగ్రెస్ సభ్యులు వాదించారు.

ట్యునీసియా, ఇథియోపియా రాజ్యాధినేతల చర్చలు

రాయబారుల నియామకానికి అంగీకారం

ట్యునీస్, అక్టోబర్ 24 (రాయిటర్)

ఆఫ్రికా సమైక్యతపై చర్చించే నిమిత్తం నేడిక్కడ సమావేశమైన ట్యునీసియా అధ్యక్షుడు బోర్గిబా, ఇథియోపియా చక్రవర్తి హెయిలీ సెలాసీ రాయబారుల స్థాయిలో పరస్పర సంబంధాలు నెలకొల్పుకోవాలని నిర్ణయం గైకొన్నారు.

ఆఫ్రికా భవిష్యత్తు, ప్రత్యేకించి ఆఫ్రికా సమైక్యతా సాధక సంఘం గురించి వారు చర్చించారు,

అద్దెకు

మౌలాలీ రైల్వే స్టేషనుకు రెండు మైళ్ళ దూరంలో సిమెంటు రోడ్డు మీద గోడౌన్లుగా వాడుకోడానికి ఒక పెద్ద బిల్డు అద్దెకుగలదు. ఇందులో ఇదివరకు సెంట్రల్ స్టోరేజి వున్నది. వివరాలకు: 42658 నెంబరుకు ఫోన్ చేయండి.

అమ్మకమునకు

షాలిబండలో మహారాజా బహదూర్ కిషన్ పెర్షాద్ మహల్ లో భాగం అయిన విశాలమైన ఒక బిల్డింగు, ఖాళీ స్థలతో అమ్మకానికి గలదు. ఫోన్ 42658 తో సంప్రదించండి



పెప్స్

లోక ప్రసిద్ధయిన గొంతు మరియు గుండె విళ్లలలో రొమ్ము పడిశెము త్వరితంగా నివారించ బడినది

గొంతు నొప్పి, రొమ్ము పడిశెము దగ్గులు, ఆయాసము, గొంతు మరియు గుండె బిళ్లలైన పెప్స్‌తో త్వరితంగా నివారణ యగును. పెప్స్‌ను చప్పరించి, నొప్పిని నివారింపి క్రమముగ నిర్మూలించే చర్యను జరుపునట్టి... అందరికమునకు అవసరము ఆస్వాదించండి.



పెప్స్

గొంతు మరియు గుండె బిళ్లలు

మందుల వ్యాపారు లందరి వద్దనూ దొరుకును

సి. ఇ. ఫుల్‌ఫోర్డ్ (ఇండియా) ప్రైవేట్

FPY.56 TEL

హోల్ సేల్ ఏజంటు:

దాదా అండ్ కో

96 నైనియప్పనాయక్ వీధి.

మద్రాసు-8

వరంగల్ ఇంజనీరింగ్ కాలేజీకి రు. 5 కోట్లు ఆర్థిక సహాయం

వచ్చే ఐదేండ్లలో భారత ప్రభుత్వ, యునెస్కోల నుండి లభించనున్నట్లు శ్రీ బ్రహ్మానందరెడ్డి వెల్లడి

వరంగల్, అక్టోబర్ 24

వరంగల్ ఇంజనీరింగ్ కళాశాల అభివృద్ధికి వచ్చే ఐదు సంవత్సరాలలో 5 కోట్ల రూపాయల మేరకు భారత ప్రభుత్వం, యునెస్కో, ఆర్థిక సహాయం చేయగలవని, శ్రీ కాసు బ్రహ్మానందరెడ్డి నిన్న ఇక్కడ వెల్లడించారు.

స్థానిక ఇంజనీరింగ్ కళాశాల విద్యార్థుల సంఘం ప్రారంభోత్సవ సభకు అధ్యక్షత వహిస్తూ శ్రీ బ్రహ్మానందరెడ్డి పై విషయాన్ని వెల్లడించారు.

పోస్ట్ గ్రాడ్యుయేట్ శిక్షణకోసం కూడా ఈ సహాయాన్ని వినియోగించడం జరుగుతుందని ఆయన అన్నారు.

ఈ ఇంజనీరింగ్ కళాశాలలో దేశంలోని అన్ని ప్రాంతాల విద్యార్థులకూ ప్రవేశం కల్పించడం, ఈ కళాశాల, వైవిధ్యంలో ఐక్యత అన్న సూత్రానికి ఒక చిహ్నం వంటిదని ఆర్థిక మంత్రి అభిభాషించారు. పార్లమెంటు సభ్యుడు శ్రీ కె.వి. రఘునాథరెడ్డి విద్యార్థి సంఘానికి ప్రారంభోత్సవం చేశారు. దేశ వికాసానికి, అభివృద్ధికి అభ్యుదయానికి శాస్త్ర పరిజ్ఞానం అత్యంత అవసరమని ఆయన అన్నారు.

భారీవర్షాలవల్ల రైళ్ల ఆలస్యం

హౌరా ఎక్స్‌ప్రెస్ రదు

(ఆంధ్రభూమి ప్రతినిధి)

సికిందరాబాదు అక్టోబర్ 24

భారీ వర్షాలు కారణంగా సికిందరాబాదుకు రావలసిన రైళ్లు పెక్కు గంటల ఆలస్యంగా చేరుతున్నాయి. హైదరాబాదు హౌరా ఎక్స్‌ప్రెస్‌ను రదు చేసారు. డోర్నకల్-ఖమ్మం, దాబాదు మధ్య షటిల్ రైళ్లను నడుపుతున్నారు. రైల్వే సిబ్బంది. రైలు మార్గం విడిల పరిస్థితిని అధికారులు గమనిస్తున్నారు.

ఆయన పాడు సెవన్‌వద్ద ఒక గూడ్సు రైలు క్రింద తలదాచుకుంటున్న 7గురి మీదుగా ఆ రైలు పోవటం వల్ల మృతి చెందారన్న వార్త ఇక్కడికి చేరగానే సికిందరాబాదు డివిజనల్ సూపరింటెండెంటు శ్రీ కె. మాధన్ రాయన పాడుకు వెళ్లారు.

ఈ ప్రమాదంలో గాయపడిన 12 మంది ఆస్పత్రిలో చేర్చారని వారు బాగు కోల్కొంటున్నారని ఇక్కడికి అందిన సమాచారంలో తెలుపబడినది.

ఈ సంఘటన గురించి ఒక సీనియర్ అధికారి దర్యాప్తు జరుపుతారని తెలుస్తున్నది.

భారత గ్రంథాలయాల మూసివేత

(1వ పేజీ తరువాయి)

న్నారు.

ఇండియాకు పశ్చిమ దేశాల ఆయుధ సరఫరాపై అగ్రస్థాయిలో పాకిస్థాన్ సాగిస్తున్న ప్రచారోద్యమం మధ్యలో ఈ కొత్త చర్య తీసుకోవడం జరిగినది.

కాశ్మీర్‌లో పాక్ ఆక్రమిత ప్రాంతాన్ని వశపరచుకోడానికి ఇండియా సైనిక సమీకరణ జరుపుతున్నదని ఇటీవల పాకిస్థాన్ పెద్దయెత్తున ప్రచారం సాగిస్తున్నది. చైనా దురాక్రమణ అనంతరం పశ్చిమ రాజ్యాలు ఆయుధ సహాయం ఇవ్వడంలో కాశ్మీర్ సమస్యపై ఇండియా మొండి వైఖరిని అవలంబిస్తున్నదని పశ్చిమ రాజ్యాలకు నచ్చచెప్పడమే ఈ ప్రచారం ఉద్దేశ్యమని పరిశీలకుల భావం.

31 వ............వారం!

రీగల్ లో

2, 6, 9-45

లవకుశ

3వ వారం: రాజరాజేశ్వరి-వరంగల్

4వ వారం : నాగేశ్వర్-కొత్తగూడెం

వ వారం : భారత్-కరీంనగర్

2వ వారం : శ్రీ కృష్ణ-సూర్యాపేట

నేటి నుంచి : నిటి (పునర్నిర్మితమైనది) రాయచూర్

భ్రమరీయా రిలీజ్

వైమానిక విన్యాసాలు

(1వ పేజీ తరువాయి)

నుండి బ్రిటిష్ దళాలకు చెందిన వారు 28వ తేది 18 మంది ఆస్ట్రేలియను కూడా ఈ విన్యాసాలలో పాల్గొంటారు.

కాన్‌బెర్రా విమానాలు భారతీయ సిబ్బంది మనరంజితమే గాక వారు ఆస్ట్రేలియా నుండి రానున్న విమానాల నిర్వహణలో తోడ్పడతారు.

నగరంలో విహరిస్తున్న సమయంలో ఫైటర్ విమానాలకు ఇంధనాన్ని తిరిగి నింపే టాంకర్ విమానాల కూడా బ్రిటిష్ దళ ఉపయోగిస్తుంది.

టాంకర్ విమానాల వాడకం

టాంకర్ విమానాలను కలకత్తాలో కొంది రోజులపాటుంచుతారు. ఫైటర్ విమానాలు శిక్షణ స్థావరాన్ని చేరుకొన్న వెంటనే టాంకర్లు తిరిగి వెళ్ళిపోతాయి. రెండు మూడు రోజులుమాత్రమే ఇక్కడ ఉండే టాంకర్ల సిబ్బంది నిమిత్తం సహాయంగా శిక్షణ విన్యాసాలలో పాల్గొనే అమెరికన్ కామన్వెల్త్ దళాల సిబ్బంది సంఖ్య 750.

భారత వైమానిక దళపు సేనాని ఎయిర్ వైస్ మార్షల్ అరనసింగ్ శిక్షణ విన్యాసాల ప్రధానాధికారిగా ఢిల్లీలో హెడ్‌క్వార్టర్స్‌నుండి నడిపిస్తారు నిర్వహిస్తారు.

రాజమండ్రి పేపర్ మిల్లు

(1వ పేజీ తరువాయి)

తుంగభద్ర ఎరువుల కర్మాగార నిర్మాణానికి ప్రభుత్వానికి డబ్బు తక్కువపడుతున్నది. 8 వేల కాగితపు చక్కెర మిల్లులకు, 6 టెక్స్‌టైల్ ఫ్యాక్టరీలకు మూడు నాలుగు కోట్లు కావాలి అని ఆయన వివరించారు.

పారిశ్రామిక విధాన తీర్మానానికి విరుద్ధంకాదు

ప్రభుత్వరంగంలో నడపాలని నిర్ణయించిన వాటిలో కాగితం పరిశ్రమ లేదు. కాబట్టి ఫ్యాక్టరీని ప్రైవేటు మేనేజిమెంటుకు అప్పగించాలన్న నిర్ణయం పారిశ్రామిక విధాన తీర్మానానికి విరుద్ధమేమీ కాబోదు అని కూడా ప్రభుత్వ ప్రతినిధి అన్నారు.

ఈ మార్పిడివల్ల ఉద్యోగ పరిస్థితులు గాని, ఉత్పత్తిగాని, పన్నుద్వారా వచ్చే ఆదాయంగాని ఏమీ మారబోవు. మిల్లు "ప్రైవేటు సంస్థ"గా ఉన్నప్పటికీ అవన్నీ యథాతథంగా ఉంటాయి, పైగా ప్రభుత్వం ఇతర పథకాలకోసం 6 కోట్ల వరకు వినియోగించ గలుగుతుంది అని ఆయన వివరించారు.

మార్పిడి పద్ధతి పరిశీలించవలసిఉంది

ఫ్యాక్టరీని ప్రైవేటు మేనేజిమెంటుకు అప్పగించడం పూర్తిగా విక్రయించి వేసే పద్ధతిలో జరుగుతుందా లేక ప్రభుత్వానికి మెజారిటీ వాటాలో లేక మైనారిటీ వాటాలో ఉండే జాయింట్ స్టాక్ కంపెనీకి అప్పగించడం జరుగుతుందా అని ప్రశ్నించగా ఈ అంశాలు ఇంకా పరిశీలించవలసి ఉన్నాయని ప్రభుత్వ ప్రతినిధి అన్నారు.

ప్రభుత్వం సాధీన పరచుకొన్న కొద్ది సంవత్సరాలలోనే పాలిటా 2 లక్షలు లాభాలు రాసాగాయని కూడా ఆయన తెలిపారు.

నవంబర్ 9వ తేదీన గవర్నరు శాసన సభలో చేయనున్న ప్రసంగం పాఠం పరిశీలనను మంత్రివర్గం నేటి సమావేశంలో పూర్తి చేసింది.

నాలుగు కాళ్ళ కోడిపిల్ల

మహబూబాబాద్, అక్టోబర్ 24

మహబూబాబాద్ తాలూకా గోవిందాపురం గ్రామ లంబాడి కాలనీలో ఒక కోడికి, నాలుగు కాళ్ళుగల ఒక కోడిపిల్ల పుట్టి, జీవించి వున్నది. ఈ విచిత్ర కోడి పిల్లను చూచుటకు ప్రజలు మారుమూలల నుండి తండోపతండాలుగా వచ్చి చూచుచున్నారు.

నగర కార్పొరేషన్ నిర్ణయం

(1వ పేజీ తరువాయి)

ఆ రోడ్లను నిర్మించవచ్చునని ఆయన సూచించారు.

నగరంలో తారురోడ్లు త్వరలోనే పనికిరాకుండా పోతున్నాయనీ దీనిపై నిపుణుల అభిప్రాయం తెలుపవలసిందని సభ్యులు కోరగా కార్పొరేషన్ సమావేశంలో శ్రీ అజిత్‌సింగ్ పై విధంగా ప్రకటించారు.

తారురోడ్ల నిర్మాణ యంత్రాలను కొనుగోలు చేసేనిమిత్తం 91 వేల రూపాయలు మంజూరుచేయవలసిందిగా స్థాయీసంఘం చేసిన సిఫార్సుపై చర్చ సందర్భంగా సభ్యులు పై ఫిర్యాదు చేసారు.

ఈ చర్చ సందర్భంలోనే కార్పొరేషన్‌కు చెందిన రోడ్డురోలర్‌ను జిల్లాపరిషత్తుకు బాడుగకు ఇచ్చారన్న విషయం వెల్లడైనది.

కార్పొరేషన్ కేవలం వద్ద తగినంత సామాగ్రి లేనప్పుడు ఉన్నవాటిని ఇతరులకు ఉపయోగానికి ఇవ్వడంపట్ల సభ్యులు ఆక్షేపణ తెలిపారు.

జిల్లా పరిషత్తునుండి ఆరోలర్ తిరిగి అందినట్లు కమిషనర్ వివరించారు.

నగరంలో పెక్కు తారు రోడ్ల దుస్థితి గురించి కొందరు సభ్యులు తెలిపారు. గడి అన్నారం రోడ్డు, న్యూమలక్‌పేట రోడ్డు అజంపురాలోని కొన్ని రోడ్లను వారు పేర్కొన్నారు. కమిషనర్ స్వయంగా ఈ విషయాన్ని పరిశీలించాలని వారు కోరారు.

డి. సి. యం. పుట్‌బాల్ ఫైనల్స్‌లో ఇ. యం. ఇ జట్టుకు విజయం

న్యూఢిల్లీ, అక్టోబర్ 24 (పి.టి.ఐ)

ఇక్కడ జరుగుతున్న డి.సి.యం. పుట్‌బాల్ టోర్నమెంటు పైనల్స్‌లో పంజాబ్ పోలీసు జట్టుపై 3-1 గోలులతో సికింద్రాబాద్ ఇ.యం.ఇ. జట్టు విజయం సాధించింది.

నేడు తిరిగి ఆడిన పైనల్స్‌లో ఇ.యం.ఇ. జట్టుతో పంజాబ్ పోలీసు జట్టు సరితూగలేకపోయింది. దాదాపు నేటి ఆట పొడుగునా ఇ.యం.ఇ. జట్టుదే పై చేయిగా ఉన్నది.

పంజాబ్‌జట్టు నేడుకూడా కాయశక్తులా యత్నించినప్పటికీ నిన్న చూపిన ప్రతిభ మాత్రం కనపరచలేకపోయారు. ఆటమీద ఆడిన 25నిముషాలకు పంజాబ్ జట్టు ఒకగోలు చేసింది. అంతకుపూర్వమే ఇ.యం.ఇ. జట్టు రెండుగోలులు సాధించింది.

విరామ సమయానంతరం రామస్వామి మరోగోలు సాధించడంతో ఇ.యం.ఇ. జట్టుకు విజయం సిద్ధించడం ఖాయమని తెలిసింది.

20 లక్షల టన్నుల మేరకు బియ్యం నిల్వచేయాలని ప్లానింగ్ కమిషన్ సంకల్పం

దిగుమతులతోపాటు సేకరణ కార్యక్రమాన్ని తీవ్రతరం చేయాలని సూచన

న్యూఢిల్లీ, అక్టోబర్ 24 (పి.టి.ఐ)

దేశంలో బియ్యం నిల్వలుచేసి పెట్టడానికి గాను భారీఎత్తున సేకరణ కార్యక్రమాన్ని ప్రారంభించాలని ప్లానింగ్ కమిషన్ యోచిస్తున్నది. వివిధ రాష్ట్రాలకు అవసర పరిమాణంలో సరఫరాలను గూర్చికూడ ప్లానింగ్ కమిషన్ యోచిస్తున్నది.

నేరుగా మిల్లర్లనుండి బియ్యం సేకరణ ప్రస్తుతం కొన్ని రాష్ట్రాలలో సాగుతున్నది, ఆ పద్ధతిని కొంత సవరించి అమలు పరచవలసి ఉంటుంది.

సెప్టెంబరు మాసంలో కొత్తపంట వచ్చేవరకు పరిస్థితి ఇబ్బందికరంగానే ఉంటుంది. వినియోగదారుల సహకార సంఘాల ద్వారా అవసరాల మేరకు బియ్యం సరఫరా జరగడం లేదు.

చౌక ధర దుకాణాలు అధిక సంఖ్యలో తెరవవలసిన అవసరంఎంతైనా ఉంది. పి. యల్ 480 కింద ఇతర దేశాలనుంచి జరుగుతున్న దిగుమతుల ద్వారా వచ్చే ఆహార ధాన్యాలవల్ల అవసరాలు తీరే అవకాశం లేదు. కాబట్టి సేకరణ ప్రారంభించాలను కొంటున్నారు.

గత సంవత్సరం జరిగిన దానికంటే ఈ సంవత్సరం జరిగిన సేకరణ తక్కువ. ప్రభుత్వం నిర్ణయించిన సేకరణ ధరలకు మార్కెట్టు ధరలకు వ్యత్యాసం ఉండడం కూడా ఇందుకు ప్రోద్బలం చేకూర్చింది.

ఈ సంవత్సరం మార్చి నెలాఖరు, సెప్టెంబరు మూడవవారం మధ్యకాలంలో బియ్యంధర గతసంవత్సరం ఇదేకాలంలో ఉన్నదాని కంటే 12.7శాతం పెరిగింది.

బియ్యంధరలలో పెరుగుదల గత సంవత్సరం ఒరిస్సా, అస్సాం, పశ్చిమ బెంగాల్ మట్టుకే పరిమితమై ఉండగా తరువాత ఆంధ్రప్రదేశ్, మధ్యప్రదేశ్ వంటి మిగులు రాష్ట్రాలలోకూడా బియ్యంధరలో పెరుగుదల ఏర్పడింది.

20 లక్షల టన్నుల బియ్యం నిల్వలు తయారుచేసి పెట్టాలన్నది దీర్ఘకాలిక పథకం. కొంత దిగుమతుల ద్వారాను కొంత దేశంలోనే సేకరించడంద్వారాను ఈ నిల్వలు తయారు చేస్తారు.

బియ్యం సేకరణ ఇదివరకే జరుగుతున్న ప్రాంతాలలో బియ్యంతోపాటు వడ్ల సేకరణకూడా ప్రారంభించాలని కేంద్రం సంకల్పిస్తున్నది.

లోగడ ప్రకటించిన ధరలతో పరిసమానమైన ధరలకే వడ్లు సేకరించడం జరుగుతుంది. ఉత్పత్తిదారులకు సరసమైన ధరలు గిట్టుబాటు అయ్యేవిధంగా సేకరణ జరపడానికి ప్రభుత్వం సమగ్రమైన కార్యక్రమాన్ని రూపొందిస్తున్నది.

నేటి రాజకీయ ధోరణులు

(2వ పేజీ తరువాయి)

మూలధనం ఉమ్మడి తంత్రవ్యవస్థ అమెరికాలో రుజువయింది. ఇటీవల దశాబ్దాలలో ధరల పెరుగుదలను మించి వేతనాలు పెరుగుతూ వచ్చినవి. ఫలితంగా అమెరికన్ కార్మికుని కొనుగోలు శక్తి పెరుగుతూ వచ్చింది.

1939 నుంచి 1960 వరకు వినిమయదారు చెల్లించే ధరలు 113 శాతం పెరిగినవి. అదే కాలం వ్యవసాయ కార్మికుల వేతనాలు 506 శాతం పెరిగినవి. జవుళి మిల్లు కార్మికుల వేతనాలు 252 శాతం పెరిగినవి చిల్లర వ్యాపార రంగంలో వేతనాలు 30 శాతం, యంత్ర పరికరాల పరిశ్రమలో 247 శాతం, కార్ల పరిశ్రమలో 204 శాతం వేతనాలు పెరిగినవి.

అయినప్పటికీ తమ సమాజం పరిపక్వదశకు వచ్చిందని అమెరికన్లు భావించటం లేదు. నిజానికి అమెరికన్ సమాజం ఒక శాశ్వత విప్లవం వంటిదని నిత్యాధిక సాంఘిక, ఆర్థిక ప్రయోజనాలు దాని లక్ష్యమనీ వారు భావిస్తారు. ఈ సాంఘిక ప్రయోజనాలను అమెరికన్ ప్రజలు అద్భుతంగా స్వీకరిస్తున్నారు అని శ్రీ ఐసెన్‌హోవర్ 1952లో తొలిసారి ప్రెసిడెంటు పదవికి పోటీ చేసేటప్పుడు చెప్పారు.

అమెరికా ఆర్థిక వ్యవస్థ ఎప్పుడు ఏ సిద్ధాంతాలను గ్రుడ్డిగా అనుసరించలేదు. అదొక క్రియావాదంతో కూడిన వర్ధమాన వ్యవస్థగా అభివృద్ధిచెందుతున్నది. సిద్ధాంతాల పేర్లు తగిలించుకోవటానికి అదెప్పుడూ ఇష్టపడలేదు. దానికి కావలసింది ఆదరణ.

"ఆర్థికాభివృద్ధికి ప్రయివేటు సంస్థలు లాభాలు పొందాలనే కోరిక ప్రధాన ప్రేరణ శక్తిగా ఉన్నంతమేరకు అమెరికన్ వ్యవస్థ క్యాపిటలిజమ్ కావచ్చు" అని జెరాల్డ్ వాయ్, థియొడార్ సైగర్ అనే శాస్త్రజ్ఞులిద్దరు "అమెరికా ప్రజల ఆర్థిక వ్యవస్థ" అనే గ్రంథంలో పేర్కొన్నారు.

"అమెరికన్ ఆర్థిక వ్యవస్థ క్యాపిటలిస్టు వ్యవస్థ కాదు. క్యాపిటలిజం అంటే అర్థం వ్యాపారి తన చిత్తం వచ్చినట్లు చేసుకుపోవటం. వినిమయదారులను, కార్మికులను దోపిడీ చేయటం. వ్యాపారి ఒక్కనికే గరిష్ఠలాభం చూచుకోవటం అయితే అమెరికాలో ఉన్నది క్యాపిటలిస్టు వ్యవస్థ కాదు.

వ్యాపారి లాభంకోసం మాత్రం ప్రభుత్వం పనిచేసే వ్యవస్థ క్యాపిటలిజం అయితే అమెరికాలో ఉన్నది అది కాదు. క్యాపిటలిజం అంటే 19వ శతాబ్ది నాటి విశృంఖల వ్యాపారవ్యవస్థ అయితే అమెరికాలో ఉన్నది అది కాదు అని వారిదరూ వ్రాశారు. ఇదొక పరిశీలన గ్రంథం.

కొంతమంది వ్యవసాయ, వ్యాపార, కార్మికవృత్తి రంగాల నాయకులు కలిసి ఈ పరిశీలన చేయించారు. ...కులో సోషలిజంగురించి ...

"దేశంలో ...ని, లేదా ... నిర్వహణలో ... అయితే అమెరికా ...సోషలిజం కాదు. దేశంలో ...త్పత్తి కావాలో ప్రభుత్వ... నిర్ణయించటం సోషలిజం అయితే ...లో ఉన్నది సోషలిజం కాదు. పెట్టవలసిన కొత్త ఫ్యాక్టరీలు ఏమిటో, చెల్లించవలసిన వేతనాలు ఎంతో ప్రభుత్వమే నిర్ణయించటమే సోషలిజం అయితే అమెరికాలో ఉన్నది అది కాదు. ఆర్థిక సాంఘిక జీవితాలలో తుదిమాట ప్రభుత్వానిదే అయి ఉండటమే సోషలిజం అయితే అమెరికాలో ఉన్నది సోషలిజం కాదు.

"ప్రజాస్వామ్య పద్ధతులలో వాంఛనీయ లక్ష్యాల కోసం, వ్యక్తి స్వేచ్ఛ సంక్షేమాల కోసం, ఆర్థిక భద్రతకోసం ప్రభుత్వం కృషి చేయటమే సోషలిజం అయితే అమెరికాలో ఉన్నాదున్నది సోషలిజమే. ప్రయివేటు ఆర్థిక వ్యవస్థ ఈ లక్ష్యాలలో ఎక్కువ భాగం సాధించటంలో దానికి ప్రభుత్వం తోడ్పడాలని అమెరికన్ ప్రజలు కోరుతారు. మిగతా వాటిని సాధించటానికి ప్రభుత్వం పూనుకోవాలని వారు కోరతారు. నిజానికి ఈ విషయంలో అమెరికా కమ్యూనిస్టు దేశాలకంటే కూడా ఎక్కువగా ప్రజాస్వామిక సోషలిస్టు దేశం" అని గ్రంథంలో వారు పేర్కొన్నారు.

Printed by K. R. Pattabhiram. B.A for the Proprietors at the Deccan Chronicle Press. 36. Sarojini Devi Road, Secunderabad. Managing Editor & Publisher: K. R. Nandagopal L.M.E.E. Editor: Gora Sastry.

పూనా ఆస్పత్రిలో డాక్టర్ వార్డ్ రోగిగా ఉన్న ఉదంతం వెల్లడి

పూనా, అక్టోబర్ 24 యుఎన్ఐ

ఇటీవల బ్రిటన్‌ను అల్లకల్లోలం చేసిన కీలర్ ఉదంతం సూత్రధారి డాక్టర్ స్టీఫెన్ వార్డు 18 సంవత్సరాల క్రితం ఇక్కడ ఆస్పత్రిలో రోగిగా చికిత్స పొందుతూ ఉన్నట్టు ఆస్పత్రి రికార్డులను బట్టి వెల్లడైనది.

1945 లో రాయల్ సైనిక వైద్య దళంలో కెప్టెన్‌గా ఉన్న వార్డును "మతిస్థిమితంలేని వ్యక్తిగా" చికిత్సకై ఆస్పత్రిలో చేర్చారు.

ఆస్పత్రిలో చికిత్సపొందుతున్న రోజులలో కూడా వారు కొందరు మహారాజులు భారీ కుటుంబాలతో చాలా స్నేహంగా ఉంటూ కలుపుగోలు సైనికాధికారి అనే పేరు తెచ్చుకున్నాడు.

సెలవులేకుండా దీర్ఘకాలం పాటు గైర్‌హాజర్‌గా ఉన్న కారణంగా సైన్యానికి ఆయనవల్ల ఉపయోగం లేదని భావించి ఆయనకు మతిస్థిమితం లేనందుకు బ్రిటన్‌కు తిరిగి వెళ్ళవలసినదిగా ఆదేశించడం జరిగింది.

నేడు 2-30 గంటలకు మ్యాట్నీతో ఆరంభం

* రాజు - పేద *

(సరికొత్త కాపీ)

దర్శకుడు: బి. ఏ. సుబ్బారావు,

ఎన్.టి. రామారావు, ఎస్.వి. రంగారావు కీ॥శే॥ ఆర్. నాగేశ్వరరావు, లక్ష్మీరాజ్యం, మాస్టర్ సుధాకర్, రేలంగి

కమల్-హైదరాబాద్

2—30, 6—00, 9—30

4వ సంయుక్త వారం!

నేడు అంజలి-సికిందరాబాద్ లో 4 ఆటలు:

10-30, 2-30, 6-15, 9-30

బసంత్-హైదరాబాద్ లో 3 ఆటలు:

2-30, 6-15, 9-30

రాజ్యం పిక్చర్స్...

నర్తనశాల

మహాభారతంలోని విరాటపర్వం

దసరా సందర్భంగా ప్రత్యేక ఉదయం ఆటలు:

అంజలి : నేడు, రేపు, ఆదివారం, సోమవారం

బసంత్ : ఆదివారం, సోమవారం

—నవయుగ—

నేడే మధ్యాహ్నం 12-30 గంటలకు

బ్రహ్మాండమైన విడుదల!

ఆ నలుగురు ఒకరిని మించిన వారొకరు! ఎవరెవరిరంగాలలో వారుసిద్ధహస్తులు!!

అయినా అందరిలోకి ఎవరు తెలివైనవారో, చురుకైనవారో చూడండి!!!

ఫిలిమ్స్ అండ్ టెలివిజన్ (62) వారి

ఉస్తాదోంకె ఉస్తాద్



(ఈ చిత్రంలో క్లైమాక్సును, ఆఖరును ఎవరికి దయచేసి చెప్పకండి)

నటీనటులు: అశోక్‌కుమార్, ప్రదీప్‌కుమార్, షకీలా, జానీవాకర్, హెలెన్, అన్వర్, షకీలాబాను, షేక్ ముక్తార్

దర్శకత్వం: బ్రిజ్ — సంగీతం: రవి — పాటలు: ఆసాద్

ప్యాలెస్ హైదరాబాద్ — అలంకార్ సికిందరాబాద్ — సింధ్ లాతూర్

నేడు, రేపు, ఆదివారం 4 ఆటలు : 12-30, 3-30 6-30, 9-30

—మ్యూజికల్ ఫిలిమ్స్ రిలీజ్—

పారిశుధ్యంపట్ల ఇతోధిక శ్రద్ధ అవసరమని విజయవాడ మున్సిపాలిటీకి మల్కానీసలహా

(ఆంధ్రభూమి ప్రతినిధి)

విజయవాడ, అక్టోబరు 24

పాకీపనివారిని ప్రభుత్వ పోరంబోకు భూముల నుండి ఖాళీ చేయించవద్దని పాకీపనివారి సలహా సంఘం అధ్యక్షులు ప్రొఫెసర్ ఎన్. ఆర్. మల్కానీ మొన్న విజయవాడ మున్సిపాలిటీకి సలహా ఇచ్చారు. ఆరోగ్యకరమైన ప్రాంతాలలో పక్కా ఇండ్లను నిర్మించుకొన శక్తిలేని పాకీ పనివారికి రెండు వందల రూపాయలనుండి మూడు వందల రూపాయల వరకు ఋణరూపంలో ఆర్థికసహాయం చేయాలని ఆయన స్థానిక మున్సిపాలిటీకి సూచించారు. పాకీ పనివారికి పట్టణంలోగృహవసతి కల్పించడానికై ఈ మాత్రపు స్వల్పసహాయం అందచేస్తే బాగుంటుందన్న అభిప్రాయాన్ని వ్యక్తంచేసారు.

శ్రీ మల్కానీ విజయవాడ పట్టణంలో పర్యటన జరిపిన అనంతరం పత్రికా ప్రతినిధులతో మాట్లాడుతూ మంచినీటి సరఫరా సౌకర్యం సమృద్ధిగా లేదని మురుగునీటి పారుదల సౌకర్యాలు ప్రోత్సాహకరంగా లేవనీ వాటిలో చాలవరకు కచ్చాగా ఉన్నాయని చెప్పారు. మురుగు నీటి కాలువలు నిర్మించుకొనడానికి పౌరులకు ఋణ రూపంలో మున్సిపాలిటీ పెట్టుబడి పెట్టాలన్నారాయన. ఈ పట్టణంలో ఉన్న 58 పబ్లిక్ పాయిఖానాలలో 28 పాయిఖానాలకు ఫ్లష్‌ఔట్ సౌకర్యమున్నదన్నారు. దేశవాళీ పద్ధతిలో నిర్మించిన రెండు పాయిఖానాలలో జనరద్దీ ఎక్కువగా ఉన్నదని దాదాపు అన్ని పాయిఖానాల నిర్వహణ బాగా లేదని వీటిని దేశవాళీపాయిఖానాలను నిర్మించేపద్ధతిని తొలగించేందుకు మున్సిపాలిటీ గృహ యజమానుల సహకారంతో కృషిచేయాలని శ్రీ మల్కానీ చెప్పారు.

సెప్టిక్‌టాంక్ పాయిఖానాలు లేకుండా నిర్మించే ఇండ్లకు మున్సిపాలిటీ అనుమతి ఇవ్వరాదని ఇప్పుడు ఇళ్ళలో దేశవాళీ పద్ధతిలో ఉన్న పాయిఖానాలను సెప్టిక్‌టాంక్ పాయిఖానాలుగా మార్పు చేయించేందుకు మున్సిపాలిటీ శ్రద్ధ తీసుకోవాలని శ్రీ మల్కానీ తెలిపారు.

పాయిఖానాలనుండి మలమును తీసుకువెళ్లడానికి ఇప్పుడు ఉపయోగిస్తున్న బక్కెట్ల స్థానే చక్రాల బండ్లమీద తీసుకువెళ్లే డ్రమ్ములను ప్రవేశపెట్టాలన్నారు. మలముతో కంపోస్టు ఎరువులను తయారు చేయడానికి ఇక్కడ అనుసరిస్తున్న పద్ధతులు సంతృప్తికరంగా లేదన్న అభిప్రాయాన్ని శ్రీ మల్కానీ వెల్లడించారు. శ్రీ మల్కానీ ప్రభృతులు తమ పర్యటనలో పట్టణంలోని పెక్కు పాయిఖానా దొడ్లను పాకీ పనివారి కాలనీని రోడ్లను తనిఖీ చేసారు.

పాకీపనివారి సలహాసంఘానికి చెందిన మరో బృందం తెలంగాణాలో పర్యటిస్తున్నది. బందరు మున్సిపల్ కమీషనర్ శ్రీ మల్కానీ ప్రభృతులకు నివేదికను సమర్పించారు. శ్రీ మల్కానీ విజయవాడ పట్టణంలోని వివిధ ప్రాంతాలలో పర్యటన జరిపిన సమయంలో ఆయన వెంటఉన్నవారిలో మున్సిపల్ చైర్మన్ శ్రీ ఎస్.ఎం.ఎ. ఖుద్దూస్ మున్సిపల్ ఆరోగ్య శాఖాధికారి కలరు. మల్కానీ ప్రభృతులు తమ పర్యటనలో తెలిపిన అభిప్రాయాలను పేర్కొంటూ పట్టణ మున్సిపల్ చైర్మన్ శ్రీ ఎస్.ఎం.ఎ. ఖుద్దూస్ సుమారు 15రోజులలో సమగ్ర నివేదికను సమర్పిస్తారు.

దసరాను పురస్కరించుకొని అసాధారణ ప్రకటన

"కనకదుర్గపూజా మహిమ", "మదనకామరాజు కథ", "వరలక్ష్మీవ్రతం"

"ఇంటిదొంగ"వంటిచిత్రాలను నిర్మించినిర్మాతసమర్పించుమరొక కానుక....

విఠల్ ప్రొడక్షన్ వారి

గురువును మించిన శిష్యుడు

అద్భుతమైన సాహసకృత్యాలు, పట్టెమ్ము, గారడీ, సంగీతం, హాస్యంతో, నిండిన చిత్రం—

నిర్మాత, దర్శకుడు: బి. విఠలాచార్య — సంగీతం: కోదండపాణి — కెమెరా: నాగయ్య



అశోక్ - హైదరాబాద్ — రాజేశ్వర్ - సికిందరాబాద్

తదుపరి మార్పు : శ్రీ లక్ష్మి - వరంగల్

—పూర్ణా రిలీజ్—

దేశ విభజన ప్రతిపాదనను విడనాడాలని కెన్యా ప్రతిపక్ష నిర్ణయం

నైరోబీ, అక్టోబర్ 24 (పి. టి. ఐ)

నూతన రాజ్యాంగ సవరణ పట్ల నిరసనగా దేశ విభజనకు పూనుకోవాలన్న సంకల్పాన్ని విడనాడాలని కెన్యా ప్రతిపక్షమైన కెన్యా ఆఫ్రికన్ డెమొక్రటిక్ యూనియన్ పార్లమెంటరీ గ్రూప్ నిర్ణయం తీసుకొన్నది.

కాడూ ప్రెసిడెంట్ రోనాల్డ్ ఎన్‌గాలా నిన్న ఈ విషయాన్ని ప్రకటిస్తూ విభజన పథకంపై కార్యాచరణను వచ్చే జనవరిలో పూర్తిగా ప్రభుత్వాధికారం కెన్యాట్టా ప్రభుత్వానికి బదిలీ అయ్యేవరకు వాయిదా వెయ్యాలని తాము నిర్ణయించినట్టు పేర్కొన్నారు.

లండన్ చర్చల ఫలితాలు తమకు పూర్తిగా అసంతృప్తి కలిగించినప్పటికీ "ప్రాంతీయ ప్రభుత్వాలకు విస్తృతాధికారాలు ఇవ్వడానికి ప్రధాని కెన్యాట్టా ఆయన ప్రభుత్వం అంగీకరించడం హర్షదాయకమే"అని ఎన్‌గాలా అన్నారు.

ప్రాంతీయ ప్రభుత్వాలకు ఇంతగా విస్తృతాధికారాలు ప్రాప్తించడానికి తమ ప్రతినిధివర్గం లండన్ చర్చలలో చేసిన కృషి కారణమని ఆయన అన్నారు.

దేశప్రజల శ్రేయస్సుకై నూతన ప్రభుత్వం నెలకొన గలదని పరస్పర సహకారయుత వాతావరణం నెలకొన గలదని ఆయన ఆశాభావాన్ని ప్రకటించారు.

గ్రీకుకవి సెఫెరిస్‌కు సాహిత్యంలో నోబెల్ బహుమానం

స్టాక్‌హోమ్ అక్టోబర్ 24 రాయిటర్

గ్రీకుకవి, దౌత్యాధికారి అయిన జార్జ్ సెఫెరిస్‌కు సాహిత్యంలో నేడు నోబెల్ బహుమతి ఇవ్వాలని నిర్ణయించారు.

1957 జూన్‌నుండి 1962 ఆగస్టు వరకూ ఆయన లండన్‌లో గ్రీకురాయబారిగా పనిచేసారు. అప్పట్లో ఆయన పేరు జార్జి సెఫెరియేడ్స్.

సెఫెరిస్ అనే పేరుతో ఆయన రచనలు చేసారు. 1960లో ఆయన పద్యరచనకుగాను విలియం ఫాయిల్ బహుమానం లభించింది. ఈ బహుమానం విదేశీయునికి లభించడం ఇదే ప్రథమం.

గ్రీకు చరిత్రపై సంగ్రహంగా ఆయన ఈ రచన చేసారని స్వీడన్ అకాడమీ వర్గాలవారు అన్నారు. సుమారు 18,280 స్టెర్లింగ్ పౌనులు ఈ బహుమానాన్ని స్వీడన్ రాజు గస్టవ్ అడాల్ఫ్ వచ్చే డిసెంబరు 10వ తేదీన స్టాక్‌హోమ్‌లో ఆయనకు ప్రదానం చేస్తారు.

గ్రీకు దేశస్థునికి నోబెల్ బహుమతి లభించడం ఇదే ప్రథమం.

దక్షిణ వియత్నాంలో సమితి బృందం పరిశీలన ప్రారంభం

సైగాన్, అక్టోబర్ 24 (రాయిటర్)

పదుగురు సభ్యులు గల ఐక్యరాజ్య సమితి పరిశీలక బృందం నేడిక్కడ వియత్నామ్ అధ్యక్షుడు అంగొదిన్ డియెమ్‌ను, ఆయన సోదరుడు బౌద్ధ వ్యతిరేక చర్యలకు కారకుడని భావించబడుతున్న అంగొదిన్ నూహును కలుసుకొన్నది.

జనరల్ ఫ్రాన్ టు ఒకాయి కూడా బౌద్ధుల సమస్యపై ఈ బృందానికి ప్రభుత్వ అభిప్రాయాన్ని తెలియపరచారు.

ఆఫ్ఘనిస్తాన్ రాయబారి అబ్దుల్ రహమాన్ పఝ్వాక్ నాయకత్వంలో వచ్చిన ఈ బృందం మొదట విదేశాంగ మంత్రి బ్రువాంగ్ కాంగ్ కును లాంఛనంగా కలుసుకొన్నది.